www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 32 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు జ్యేష్ఠ శుద్ధ సప్తమి
02-08 జూన్ 2025

వెల : ₹20/-



- ఆర్‌ఎస్‌ఎస్ డాక్టర్‌జీ కనుగొన్న ఔషధం
- నిషేధాలు రాజకీయ ప్రేరేపితాలే!
- శాఖలో మార్పులను మేం స్వాగతిస్తాం!
- వనవాసీ నాయకత్వం వారి నుంచే రావాలి!
- 2047 నాటికి సంఘపని విస్తరిస్తుంది
- ఇప్పుడిక ధార్మిక విప్లవం రావాలి

సంఘ శతాబ్ది సందర్భంగా
సర్‌సంఘచాలక్ డా. మోహన్‌జీతో
ముఖాముఖి

# భారత్ శక్తిమంతం కావాలి!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక




# తెలుగు 'కీర్తిచక్ర' రామగోపాల నాయుడు

అక్టోబర్ 26,2023న నలుగురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను తుద ముట్టించి, పలువురు సాటి సైనికుల ప్రాణాలు కాపాడిన మన శ్రీకాకుళం సైనికుడు మేజర్ మల్ల రామగోపాలనాయుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి కీర్తిచక్ర పురస్కారం అందుకున్నారు. కశ్మీర్ సరిహద్దులలోని అధీనరేఖ వద్ద మేజర్ రామగోపాల నాయుడు ఈ అద్భుత సాహసం ప్రదర్శించారు. మే 22న ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. రామగోపాలనాయుడు శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం నగరిపెంట గ్రామస్థుడు. ఆయన తండ్రి అప్పలనాయుడు వ్యవసాయదారుడు. రామగోపాల నాయుడు పుణేలోని నేషనల్ డిఫెన్స్ ఆకాడమి విద్యార్థి. తరువాత డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమిలో శిక్షణ పొందారు. లెఫ్టినెంట్ హోదాలో భారత సైన్యంలో చేరి, తరువాత మేజర్‌గా పదోన్నతి పొందారు. నాయుడితో పాటు మరో ముగ్గురికి కూడా ఇదే పురస్కారం ప్రకటించారు. కానీ మిగిలిన ముగ్గురు వీరమరణం పొందారు. మరణానంతర పురస్కారం వారికి ఇచ్చారు. నాయుడు ఈ పురస్కారం ద్వారా తెలుగు రాష్ట్రాలకు కొత్త గౌరవం తెచ్చారు. భారత సైన్యంలో చేరి, కీర్తిచక్ర పురస్కారం తీసుకున్న మొదటి తెలుగువాడు రామగోపాలనాయుడు. కేంద్రమంత్రి కె. రామమోహననాయుడు 'కీర్తిచక్ర' రామగోపాలనాయుడును మే 23న అభినందించారు.

# జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

## రండి.. జాతీయభావాల వేదిక జాగృతి చందాదారులుగా చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

విడి ప్రతి రూ.20/-

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

**- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి**

ఆపరేషన్ సిందూర్‌పై వార్తా ప్రవాహం సహజమే. కానీ ఇటీవలి కాలంలో పాకిస్తాన్‌కు చేరువ కావాలని ఉబలాటపడుతున్న బాంగ్లాదేశ్ పరిణామాలనూ పరిశీలించడం అవసరం. వాగాడంబరంలో, దంబాలు పలకడంలో పాక్, బాంగ్లా పాలకులు, సైనికాధికారులు పోటీలు పడుతున్నారు. పాక్‌తో యుద్ధం వస్తే, తానేదో బావుకోవచ్చునని బాంగ్లా దింపుడుకళ్లం ఆశతో ఉంది. కానీ భారత ప్రభుత్వం ఏప్రిల్, 2025లో ప్రారంభించిన ‘ఆపరేషన్ పుష్ బ్యాక్’తో ఆ ప్రభుత్వ పరిస్థితి శ్లేష్మంలో పడ్డ ఈగ చందంగా మారింది. ఒక పథకం ప్రకారం కోట్లాది మందిని భారత్‌లోకి నెట్టిన బాంగ్లాకు వాళ్లని తిరిగి దేశంలోకి అనుమతించడానికి మనస్కరించడం లేదు. దీనిని కప్పిపుచ్చుకోవడానికి భారీ సుద్దులు వల్లిస్తోంది. భారత్‌లో తిష్టవేసిన బాంగ్లా దేశీయులను, రొహింగ్యాలను వెళగొట్టడానికి చేపట్టినదే ఆపరేషన్ పుష్ బ్యాక్.

ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్నారన్న పేరుతో ప్రజలను భారత్ గెంటివేయడం ఆమోదయోగ్యం కాదనీ, ఈ విషయంలో అవసరమైతే తమ సైన్యం జోక్యం చేసుకోవడానికి వెనుకాడమనీ బాంగ్లా మిలటరీ ఆపరేషన్స్ డైరక్టరేట్ సంచాలకుడు బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ నజీముద్దౌలా భారత్‌ను హెచ్చరించాడు. ‘ది డైలీ స్టార్’ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు ఈ తాటాకు చప్పుళ్లు చేశాడు. సరిహద్దుల వ్యవహారాలు ప్రస్తుతానికి బాంగ్లాదేశ్ సరిహద్దు రక్షణ దళం, బోర్డర్ గార్డ్ బాంగ్లాదేశ్ చూస్తున్నాయని, అవసరమైతే సైన్యం కూడా దింపేస్తామని మే 26న మాట్లాడాడు. జరుగుతున్నదేమిటి? మిడతల దండుల్లా చొరబడిన బాంగ్లాదేశీయులను మన అధికారులు ఏరివేయడం ప్రారంభించారు. దొరికిన వాళ్లని బాంగ్లా సరిహద్దు రక్షణ దళానికి అప్పగిస్తున్నారు. ఐదులక్షలో ఆరులక్షలో కాదు, 2016లో భారత ప్రభుత్వం వెల్లడించిన లెక్కల ప్రకారం 20 మిలియన్‌లు. అంటే రెండు కోట్లు. చిత్రం ఏమిటంటే, ‘ఎలాంటి పత్రాలు లేకుండా’ ఉన్నవారిని గెంటేయడం ఆమోదయోగ్యం కాదంటూ బాంగ్లా నోరు పారేసుకోవడం. అంతకు మించి సైన్యం దింపుతామన్న బెదిరింపు ఒకటి. మరీ హాస్యాస్పదమైన విషయం- వాళ్లు మాత్రం తమ దేశంలో చట్టవిరుద్ధంగా

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు జ్యేష్ఠ శుద్ధ సప్తమి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**భారత్ శక్తిమంతం కావాలి!**

కథ

**మాతృదేవోభవ**

- సి.ఎన్.చంద్రశేఖర్



20లో

ఆధ్యాత్మికం

**కచ్ఛప రూపా...! కరుణా ‘సాగరా’!!**



39లో

# జాగృతి

## సంపాదకీయం

ఉన్న భారతీయులను సరైన దౌత్యమార్గాలలోనే పద్ధతిగా పంపుతారట. ఇంతకీ బాంగ్లాలో ఎంతమంది హిందువులు మిగిలారని! పైగా బాంగ్లా సరిహద్దుల నిర్వహణలో అంతర్జాతీయ మర్యాదలు ఉట్టి పడుతూ ఉంటాయట. బాంగ్లాదేశ్ ఆంతరంగిక వ్యవహారాల సలహాదారు, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ జహంగీర్ ఆలమ్ చౌధురి మే 18న ఇలాంటి ప్రకటనే చేశాడు. భారత్‌లో చట్ట విరుద్ధంగా నివసిస్తున్న బాంగ్లాదేశీయులు ఉంటే, వాళ్లని అప్పగింత పద్ధతి ద్వారానే పంపాలట. బాంగ్లాలో చట్ట వ్యతిరేకంగా నివసిస్తున్న భారతీయులను తాము అదే విధంగా అప్పగిస్తామని కూడా పెద్దమనిషి అవతారం ఎత్తాడు.

## ఆపరేషన్ పుష్ బ్యాక్

కానీ వాస్తవం–బాంగ్లా సరిహద్దులలో భద్రతా వ్యవస్థలు ఇక్కడ నుంచి వెళుతున్న బాంగ్లాదేశీయులను అనుమతించడానికి ససేమిరా అంటున్నారు. స్వదేశీయుల గత పౌరసత్వాన్ని గుర్తించడానికి నిరాకరిస్తున్నారు.

భారత్‌లో బాంగ్లా దేశీయుల, రొహింగ్యాల ఉనికి, సమస్యలు ఇప్పటివి కావు. వీళ్లని వదిలించుకోవడానికి మొదలైనదే ఆపరేషన్ పుష్ బ్యాక్. ఈ పనిలో సహకరించవలసిందని మే 22న మన విదేశ వ్యవహారాల శాఖ బాంగ్లాకు పిలుపునిచ్చింది. చట్టానికి దొరికి, శిక్షాకాలం పూర్తి చేసుకున్న వారే 2,360 మందిని పంపవలసి ఉంది. కానీ ఇక్కడి కోర్టుల కారణంగా, బాంగ్లాలో యూనస్ ప్రభుత్వ వైఖరితో ఇది నత్తనడక నడుస్తున్నది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ లెక్కల ప్రకారం కొంతకాలం క్రితం వరకు ఏడాదికి దాదాపు 5000 వంతున బాంగ్లాదేశీయులు చొరబడేవారు. పుష్ బ్యాక్‌తో కాస్త తగ్గవచ్చునని ఆయన అభిప్రాయం. పుష్ బ్యాక్ మొదలయ్యాక రాష్ట్రాల నుంచి (ప్రధానంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు) బాంగ్లా సరిహద్దులకు చొరబాటుదారులను పంపేస్తున్నారు. ఒక్క త్రిపుర రాష్ట్రమే 2022 నుంచి 2024 వరకు 1746 మంది చొరబాటుదారులను బాంగ్లాకు పంపింది. ఏమైనా పుష్‌బ్యాక్ మంచి ఫలితాలనే చూపుతున్నది. నిజానికి చాలామంది స్వచ్ఛందంగానే వెళ్లిపోతున్నారు. కానీ రెండుకోట్ల మంది. పంపడం పెద్ద పనే. అయినా జరిగి తీరాలి.

భారత్‌లో తిష్టవేసే హక్కు సహజంగా ఉందని చొరబాటుదారులు భావిస్తున్నట్టే ఉంది. జమ్ముకశ్మీర్‌లో ప్రాథమిక విద్యాశాఖ తమ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 400 మంది రొహింగ్యా కుటుంబాల పిల్లలను నిరుడే తొలగించింది. దీనితో రొహింగ్యా వర్గం పెద్ద దీన్ మహమ్మద్‌కు కోపం వచ్చేసింది. ఇంతకాలం ఊరుకుని, హఠాత్తుగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మా పిల్లల చదువులకు ఆటంకం కాదా అని రుసురుసలాడాడు. పైగా తమకు భారత పౌరులుగా ఆధార్ కార్డులు ఇవ్వరేమిటి అంటున్నాడు. తమ దగ్గర ఐక్యరాజ్యసమితి ఇచ్చిన కార్డులు ఉన్నాయట. వాటిని భారత్‌లో గుర్తించడం లేదని వాపోయాడు.

దురదృష్టం ఏమిటంటే రొహింగ్యాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు అనుమతించాలని గతంలో సుప్రీంకోర్టు చెప్పింది. అదే మాటను గుర్తు అతడు చేస్తున్నాడు. కానీ ఇటీవలనే మళ్లీ అత్యున్నత న్యాయస్థానం అందరినీ పంపేయండి అని శ్రీలంక వాసి కేసులో ఆదేశించింది. రెండు కోట్ల మంది బాంగ్లాదేశీయులను ఈ దేశంలో ఉంచాలని వాదించే మేధావులు, కోర్టులకెక్కే లాయర్లు తక్కువేమీ కాదు. బుజ్జగింపు బురదలో ఉన్న రాజకీయనేతలు వాళ్లకి ప్రభుత్వం వైపు నుంచి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. మరి ఇక్కడి పేదరికం మాటేమిటి! ★

**2 జూన్ 2025, సోమవారం** | **అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్**



40లో

కథ

**ఆఖరి మజిలీ**

**– మల్ల కారుణ్యకుమార్**

ధరహాసం





| | | |
|---|---|---|
| కవిత లేఖాస్త్రంతో గులాబీదళంలో కుదుపు (తెలంగాణ) | - | 14 |
| థియేటర్ల హుకుం... కష్టాల్లో సినిమాలు (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| పగులుతున్న గూఢచర్యం పుట్ట.. (జాతీయం) | - | 18 |
| వికసిత భారత్ 11 అడుగులు (పురోగమనం) | - | 24 |
| జలాలిచ్చి పాక్‌కు జులుం నేర్పిన జవాహర్‌లాల్ (వివాదం) | - | 26 |
| ఎంత పీడనకు అంత దండన (మహిళ) | - | 28 |
| మనకీ ఉంది విజ్ఞాన సర్వస్వం... (గళమెత్తిన గతం) | - | 30 |
| బలగాల అంకితభావమే భారత్ బలం (త్రిశక్తి) | - | 32 |
| నీరజ్ 'కల' నిజమాయెగా...! (క్రీడ) | - | 43 |
| బంద్ బెదిరింపును బొంద పెట్టారు..! (సినిమా) | - | 50 |



# భారత్ శక్తి



# మంత్రం కావాలి!

*** ఆర్‌ఎస్‌ఎస్ డాక్టర్‌జీ కనుగొన్న ఔషధం * నిషేధాలు రాజకీయ ప్రేరేపితాలే! * శాఖలో మార్పులను స్వాగతిస్తాం! * వనవాసీ నాయకత్వం వారి నుంచే రావాలి! *పంచపరివర్తన్‌లో మొదటిది సమరసతే! *స్వయంసేవక్‌ల సోదరీమణులూ సంఘంలో ఉన్నారు * 2047 నాటికి సంఘపని విస్తరిస్తుంది * ఇప్పుడిక ధార్మిక విప్లవం రావాలి**

**- సంఘ శతాబ్ది సందర్భంగా సర్‌సంఘచాలక్‌తో ముఖాముఖీ**

వందేళ్లు ఒక ధ్వజానికే నిత్య వందనం... కోట్లాది గళాల నుంచి వందేళ్లుగా ఏకైక నినాదం.. ఒకే పథంలో వందేళ్లుగా అవిశ్రాంత ప్రస్థానం. ఇది ప్రపంచ చరిత్రలోనే అపూర్వం. ఏ దేశం, ఏ జాతి, ఏ సమాజం చూడని విజయం. ఏ సంస్కరోణద్యమం, ఏ విప్లవోద్యమం, ఏ అక్షరోద్యమం, ఏ ఒక్క రాజకీయోద్యమం ఆవిష్కరించలేకపోయిన ఘట్టం. రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి (ఆర్‌ఎస్‌ఎస్) మాత్రమే ఇది సాధ్యమైంది. 1925లో ఆవిర్భవించిన ఆర్‌ఎస్‌ఎస్, విశ్వం మీద సరికొత్త చరిత్రను ఆవిష్కరిస్తూ, 2025 విజయదశమికి శతాబ్ది సందర్భంలోకి అడుగుపెడుతున్నది. మూడు నిషేధాలు, వేలాది దాడులు, నిర్బంధాలు.. వందేళ్లలో ఎన్నో కడగండ్లు, క్షుద్ర రాజకీయాలతో పెనుగండాలు, బానిస మనస్తత్వాలు పుట్టించిన నీచ అభాండాలు.. అయినా కాషాయధ్వజం రెపరెపలాడుతోంది. విజాతీయ రాజకీయంతోను ఆర్‌ఎస్‌ఎస్ కుంగిపోలేదు, పైగా రాటుదేలింది. విదేశీ సిద్ధాంతాల ఎదురుగాలిలో అస్థిత్వం కోల్పోలేదు. ఎదురొడ్డి, ప్రయాణంలో మెలకువలు గ్రహించగలిగింది. హిందూ ఐక్యతా నినాదానికి మరింత పదును తెచ్చింది. ఐక్యత దిశగా హిందూ సమాజ ప్రయాణం అప్రతిహతంగా సాగేందుకు దారులు పరిచింది. నేడు ఆసేతు శీతాచల పర్యంతం ఆర్‌ఎస్‌ఎస్ జాడ ఉంది. అయినా ఇంతటి మహా ప్రయాణంలో ఇదొక మైలురాయిగానే సంఘం భావిస్తున్నది. నిన్నటి వరకు సంఘం ఏమిటి? ఇవాళ సంఘం ఎక్కడ నిలిచి ఉంది? రేపటి సంఘం ఏమిటో, ఎటో చర్చించడానికీ, ప్రయాణం తిరిగి సాగించడానికీ, అదే ఆలోచించడానికీ శతాబ్ది క్షణం ఒక బిందువునే భావిస్తున్నది. సంఘం గురించి భారతీయులు ఏమనుకుంటున్నారు? శత్రువులు ఏమని తలపోస్తున్నారు? ఇది తెలుసుకోవడం, అందుకు అనుగుణంగా సాగిపోవడం ఎలాగో ఆలోచించడానికే ఆ సందర్భం ప్రయోజనం. అఖిల భారతీయ ప్రతినిధి సభ ఈ సంవత్సరం ఇదే చర్చించింది. ఎదురైన ప్రశ్నలకు ఎలాంటి జవాబులు ఇచ్చామో, ఇప్పటికీ ఎదురవుతున్న సవాళ్లకు ఎలాంటి సమాధానం ఇవ్వాలో అక్కడ చర్చించారు. ఇంత ప్రయాణానికీ, భారత భూమి మీద వచ్చిన ఈ నవ చైతన్యానికీ మూలాధారమైనవి ఏమిటి? ఆత్మ విస్మృతి నుంచి సాధారణ హిందువును మేల్కొలిపినది ఏది? నిత్యశాఖ. ఆ శాఖకు క్రమం తప్పకుండా వచ్చే సాధారణ స్వయంసేవక్. శాఖలోనే సామాన్య స్వయంసేవక్ అసాధారణ విజయాలు సాధించే చరిత్ర నిర్మాతగా మారుతున్నాడు. హిందూ సమాజ చరిత్రలో భవ్యమైన పుటలు చేర్చినవారు సామాన్య స్వయంసేవకులే. ఏకాత్మతా యాత్ర, అయోధ్య, సామాజిక సమరసత అందుకు ఉదాహరణలంటే కాదనలేం కదా! ఇవాళ శాఖ హిందూ సమాజానికి ప్రతిబింబం. హిందూ సమాజం తాలూక అత్యుత్తమ స్వరూపం భారత్‌ను కూడా ఒక అత్యుత్తమమైన దేశంగా తయారు చేస్తున్నది. హిందూ సమాజంలో మంచితనం ఉంది. మంచితనం మాత్రమే కాదు, చరిత్ర సారాన్ని బట్టి జాతి శక్తిమంతం కూడా కావాలంటున్నది ఆర్‌ఎస్‌ఎస్. మనవైపు ఏ ఒక్కరూ కన్నెత్తి చూడనంత బలోపేతం కావాలని ఆశిస్తున్నది ఆర్‌ఎస్‌ఎస్. స్వరాజ్య సమరం ఇచ్చిన విలువలు, సనాతన ధర్మం ప్రసాదించిన మార్గం దేనికీ భంగం లేకుండా భిన్నత్వాన్ని మన్నిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ప్రయాణం అనిర్వచనీయమే. ప్రపంచశక్తిగా, విశ్వగురు స్థానం దిశగా దూసుకుపోతున్న ఒక జాతిలో స్ఫూర్తిని నింపుతూ సంఘ శతాబ్ది సందర్భంగా సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ ఈ అంశాలను వివరించారు. 'ఆర్గనైజర్' సంపాదకుడు ప్రఫుల్ల కేత్కర్, 'పాంచజన్య' (హిందీ వారపత్రిక) సంపాదకుడు హితేశ్ శంకర్, 'వివేక్' (మరాఠీ వారపత్రిక) సంపాదకురాలు అశ్వినీ మయేకర్, మలయాళ దినపత్రిక 'జన్మభూమి' సహ సంపాదకుడు ఎం.బాలకృష్ణన్ నిర్వహించిన ఈ ముఖాముఖిలో కొన్ని అంశాలు:

(ఈ ముఖాముఖి ఆపరేషన్ సిందూర్ కంటే ముందే, మార్చి 21-23, 2025న అఖిల భారతీయ ప్రతినిధి సభల నేపథ్యంలో నాడు జరిగింది.)

**మీరు సంఘ స్వయంసేవక్‌గా, సర్‌సంఘ్ చాలక్‌గా సంఘ 100 సంవత్సరాల ప్రయాణాన్ని ఎలా చూస్తారు?**

డాక్టర్ హెడ్గేవార్‌జీ ఎంతగానో ఆలోచించి, పరిస్థితులను అర్థం చేసుకొని సంఘకార్యాన్ని ఆరంభించారు. దేశం ముందున్న సమస్యల పరిష్కారానికి ప్రయోగాలు చేసి ఒక ఔషధాన్ని కనిపెట్టారు. ఆ ఔషధం అద్భుతంగా పని చేసింది. ప్రణాళికాబద్ధంగా సంఘ పనులు జరిగిపోతుంటాయి. సంఘం తాను వెళుతున్న దారిలో ఎదురైన అడ్డంకులను అధిగమిస్తూ ముందుకు సాగుతుంటుంది. సంఘం ఇలాంటి ఒక స్థితికి చేరుకోవడానికి 1950 దాకా సమయం పట్టింది. ఆ తర్వాత సంఘం దేశమంతటా విస్తరించింది. అప్పటి నుంచే స్వయంసేవకులు సమాజంతో మమేకం కావడం మొదలైంది. ఆ తర్వాత నాలుగు దశాబ్దాల వరకు స్వయంసేవకులు సామాజిక జీవనంలోని వేర్వేరు క్షేత్రాల్లో కర్తృత్వంతో, తమదనే భావంతో, సౌశీల్యంతో పనిచేస్తూ సమాజ విశ్వాసాన్ని చూరగొన్నారు. 1990 తర్వాత ఆ భావజాలం, గుణ సంపద ఆధారంగా దేశాన్ని ముందుకు నడిపించవచ్చని చేసి చూపించారు. ఇప్పుడు ముందున్న పని ఏమిటంటే, ఈ గుణ సంపదను, భావజాలాన్ని స్వీకరించడం ద్వారా మొత్తం సమాజం అన్ని విభేదాలను విస్మరించి నిజాయితీతో, నిస్వార్థంతో సమాజంకోసం పని చేస్తూ గొప్ప దేశంగా మార్చడం.

**1948, 1975లలో ఎదుర్కొన్న నిషేధాల నుంచి సంఘం సంస్థాగతంగా ఏం నేర్చుకుంది?**

ఈ రెండు నిషేధాల వెనుక రాజకీయాలు ఉన్నాయి. ఆ నిషేధాలు విధించినవారికి కూడా సంఘ వల్ల లాభమే తప్ప ఏమాత్రం హాని ఉండదని తెలుసు. ఇంత పెద్ద సమాజంలో సర్వసాధారణంగా భావజాలాల మధ్య పోటీ ఉన్నప్పుడు అధికారంలో ఉన్నవారు తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి సంఘంపై నిషేధం విధించారు. మొదటి నిషేధంలోని ప్రతి మాటా సంఘానికి వ్యతిరేకంగా ఉంది. దాంతో సంఘ కార్యకలాపాలను ఆపాల్సి వచ్చింది. కానీ సంఘం అన్ని ప్రతికూలతల మధ్య నిషేధం నుంచి బయటపడింది. ఆ తర్వాత 15 నుంచి 20 సంవత్సరాలకు పూర్వ స్థితికి చేరుకొని, అంతకంటే మిన్నగా ముందుకు సాగింది. కేవలం శాఖలను మాత్రమే నిర్వహిస్తూ సామాజిక కార్యకలాపాల్లో ముఖ్య భూమికను పోషించని స్వయంసేవకులు సమాజంలోని వేర్వేరు కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రారంభించారు. వాటిల్లో సంఘ భూమికను సుస్థిరపరచసాగారు. 1948నాటి నిషేధం వల్ల సంఘానికి మేలు జరిగింది. మేం మా సామర్థ్యాన్ని తెలుసుకోగలిగాం. సమాజంలోనూ, వ్యవస్థల్లోనూ మార్పులు తీసుకురావడానికి స్వయంసేవకులు ప్రణాళికను రూపొందించుకొని ముందు వరుసలో నిలిచారు. సంఘం ఆలోచనలలో మొదటి నుంచి సంఘ పని కేవలం ఒక గంట శాఖకే పరిమితం కాదని, మిగిలిన 23 గంటల్లో సంఘ విలువలను మన వ్యక్తిగత, కుటుంబ, సమాజ, జీవనోపాధి కార్యకలాపాల్లో కూడా వ్యక్తపరచాలని నిర్ణయించారు. 1975 నాటి నిషేధకాలంలో పెరిగిన సంఘ శక్తి, సామర్థ్యాలు సమాజానికి అనుభవంలోకి వచ్చాయి. మంచివాళ్లందరు నిరాశలో మునిగిపోయినప్పుడు, సామాన్యమైన స్వయంసేవక్‌లో ఈ సంక్షోభం నుంచి మనమందరం సురక్షితంగా బైటపడతామనే నమ్మకం ఉండేది. 1975లో అత్యవసరపరిస్థితి కాలంలో తనపై విధించిన నిషేధాన్ని సంఘం ఒక సమస్యగా మార్చడానికి బదులుగా ప్రజాస్వామ్య పరిరక్షణకు పనిచేసింది. ఆ సమయంలో సంఘాన్ని విమర్శించేవారికి కూడా సాయపడింది. అప్పట్లో సమాజం గురించి ఆలోచించేవారిలో ఒక విశ్వసనీయమైన సైద్ధాంతిక ధృవంగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంఘం ఏర్పరుచుకుంది. గడ్డు కాలం ముగిసిన తర్వాత సంఘం అనేక రెట్లు బలశాలిగా బయటకు వచ్చింది.

**సంఘం భౌగోళికంగా, సంఖ్యాపరంగా వృద్ధి చెందుతూనే ఉన్నప్పటికీ నాణ్యమైన పని చేయడంలో, స్వయంసేవకులకు మంచి ప్రశిక్షణ ఇవ్వడంలో సంఘం విజయవంత మైంది. దీనికి కారణాలు ఏమిటి?**

నాణ్యత, సంఖ్యాపరంగా చూసినప్పుడు మీరు సంఖ్యను కాకుండా నాణ్యతను మాత్రమే పెంచితే లేదా నాణ్యతను కాకుండా సంఖ్యను మాత్రమే పెంచితే, పెరిగిన నాణ్యత లేదా పెరిగిన సంఖ్యను నిలబెట్టుకోవడం సాధ్యం కాదు. దీన్ని అర్థం చేసుకున్న సంఘం మొదట్నుంచీ యావత్ సమాజాన్ని సంఘటితం చేయడంపైన దృష్టి పెట్టింది. కానీ సంఘటితం చేయడానికి కూడా ఒక అర్థం ఉంది. ఒక వ్యక్తిని ఎలా సిద్ధం చేయాలి, ఇలా సిద్ధమైన వ్యక్తులను ఎలా ఉంచాలి, 'మనం' అనే భావన ఎలా ఉండాలి అనే దానిపై ఇప్పటికే కొన్ని ప్రమాణాలు ఏర్పడినాయి.

మనం ఈ ప్రమాణాలను ఉల్లంఘించకుండా, ప్రమాణాల విషయంలో రాజీపడకుండా సంఖ్యను పెంచాలి. దీని అర్థం వ్యక్తులను సంఘానికి దూరంగా ఉంచాలని కాదు. ఒక పెద్ద సంస్థ ప్రారంభమైననాటి ఉదాహరణ ఒకటి చెబుతాను. సోషలిస్టు భావజాలంతో ఉన్న ఒక వ్యక్తి ఆ సంస్థకు కార్యకర్త అయ్యాడు. అతడికి సిగరెట్లు కాల్చే అలవాటు ఉండేది. అతడు మొదటిసారిగా అభ్యాస వర్గకు వచ్చాడు. సిగరెట్ల సంగతి పక్కన పెడితే అక్కడ సుపారి నమిలేవాళ్లు కూడా ఎవరూ లేరు. అతడు రోజంతా కిందామీదా పడ్డాడు. రాత్రి పడుకున్నాడన్న మాటే కానీ నిద్ర పట్టడంలేదు. సరిగ్గా అప్పుడే ఆ సంస్థ మంత్రి వచ్చారు. నిద్ర పట్టకపోతే కాసేపు అలా బయట తిరిగి రండి అని అతడితో అన్నారు. మంత్రి అతడితో కొద్ది దూరం నడిచిన తర్వాత

**ఈ 100 సంవత్సరాల ప్రయాణంలో ముఖ్యమైన మైలురాళ్లు ఏవి?**

ఒకప్పుడు సంఘం దగ్గర ఏమీ లేదు. భావజాలానికి గుర్తింపు లేదు, ప్రచార సాధనాలు లేవు, సమాజంలో నిర్లక్ష్యం, వ్యతిరేకత మాత్రమే ఉన్నాయి. కార్యకర్తలు కూడా లేరు. ఈ సమాచారాన్ని కంప్యూటర్‌లో నమోదు చేస్తే, ఇది పుట్టిన వెంటనే అంతమైపోతుందనే భవిష్యవాణి చెబుతుంది. కానీ దేశ విభజన సమయంలో హిందువులను రక్షించడంలోనూ, సంఘంపై నిషేధం విధించిన సమయంలోనూ ఎదురైన కఠినమైన సవాళ్లను సంఘం విజయవంతంగా తట్టుకొని నిలబడింది. సంఘ పని కొనసాగుతుందని, సంఘం వృద్ధి చెందుతుందని 1950 నాటికే నిరూపితమైంది. ఈ పద్ధతిలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయవచ్చునని అనిపించింది. సంఘం మునుపటికంటే మరింతగా విస్తరించింది. సంఘం శక్తి ప్రాముఖ్యం 1975 నాటి అత్యవసర పరిస్థితి సమయంలో సంఘం పోషించిన పాత్ర వలన సమాజం దృష్టికి వచ్చింది. అలాగే, ఏకాత్మతా రథయాత్ర, కశ్మీర్, శ్రీరామ జన్మభూమి ముక్తి ఉద్యమం, వివేకానంద 150వ జయంతి వంటి కార్యక్రమాలతో పాటుగా సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్న కారణంగా సంఘం పట్ల, సంఘ భావజాలం పట్ల సమాజంలో ప్రబలమైన విశ్వాసం బాగా విస్తరించింది.



**సమాజం మారింది, జీవనశైలి మారింది, నేటి ఈ పరిస్థితిలో సంఘ దైనందిన శాఖ నమూనా ప్రభావం అంతగా ఉందా? లేదా ఇందుకోసమని ఏదైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ఉన్నాయా?**



శాఖ కార్యక్రమాల్లో మార్పులు జరుగుతుంటాయి. వాటిని మేం ఆహ్వానిస్తుంటాం. కానీ శాఖ ప్రాథమిక సూత్రాలైన కలిసికట్టుగా ఉండటం, సద్గుణాలను సామూహికంగా ఉపాసన చేయడం, ప్రతి రోజూ మాతృభూమి పరమవైభవం కోసం పనిచేస్తున్నామనే సంకల్పాన్ని చేయడం. ఒకరితో ఒకరు కలిసిపోవడం, పరస్పరం సహాయం చేసుకోవడం అనేవి శాఖ మూలాధారాలు. వీటికి ఎలాంటి ప్రత్యామ్నాయం ఉండదు. సామాన్యులెప్పుడూ సామాన్యులుగానే ఉంటారు. వారెప్పుడైతే ఇతరులతో కలిసిమెలిసి జీవించడం మొదలుపెడతారో అప్పుడు వారు అసామాన్యులౌతారు. సామాన్య వ్యక్తులు అసామాన్యమైన పనులు చేస్తారు. అసామాన్యమైన త్యాగాలు కూడా చేస్తారు. కానీ, దానికంటూ ఒక వాతావరణం ఉండాలి. అలాంటి ఒక వాతావరణంలో మమేకమైపోవాలి. ఆ తర్వాత వచ్చే పరివర్తనకు కారణం తార్క్యాణం, ఆత్మీయత తప్ప మరొకటి కాదు. మీరు ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లండి. అక్కడ ఏదైనా మార్పు వచ్చి ఉంటే దాని వెనుక ఒక నమూనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా మిమ్మల్ని మీరు మార్చుకోవాల్సి ఉంటుంది. అది చూసి చుట్టూ ఉన్న ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. దూరంగా ఉంటే కుదరదు. ఆప్తుడుగా మారి దగ్గరకు వెళ్లాలి. అప్పుడు అది మనకు చేరువైపోతుంది. మహాపురుషులు చాలా మంది ఉన్నారు. నాకు వారందరూ తెలుసు. వారి పట్ల మనకు గౌరవ, మర్యాదలు ఉన్నాయి. కానీ నేను ఎవరి ప్రభావంలో ఉంటానో అలాగే నడుచుకుంటాను. వారిలాగే వ్యవహరిస్తాను. కానీ నా మిత్రుడు నాకన్నా కాస్త మంచివాడైతే అతడ్నీ అనుసరిస్తాను. ఇదే మార్పునకు సంబంధించిన ఓ నిరూపితమైన పద్ధతి. ఇందులో ఎలాంటి మార్పు లేదు. అప్పటివరకు శాఖకు మరో నమూనా ఉండదు. కార్యక్రమాలు, తదితరాలు మారిపోతాయి. శాఖ సమయం మారిపోతుంటుంది. రూపం మారిపోతుంటుంది. శాఖ కార్యక్రమం పరిపరి విధాలుగా ఉంటుంది. అందుకు ఆది నుంచీ అనుమతి ఉంది. కానీ శాఖకు ప్రత్యామ్నాయం లేదు. శాఖ ఏనాటికీ అప్రస్తుతమైపోదు. నేడు అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు ఇక్కడికి వచ్చి శాఖ నమూనా గురించి అధ్యయనం చేస్తున్నారు. అడిగి మరీ తెలుసుకుంటున్నారు. మేం ప్రతీ పదేళ్లకు ఒకసారి మరో ప్రత్యామ్నయం ఉందా అని చర్చిస్తుంటాం. నేను నేటివరకూ అలాంటి 6 నుంచి 7 చర్చల్లో పాల్గొన్నాను. కానీ మేం ఏదైతే చేసుకుంటూ పోతున్నామో దానికి సంబంధించి ఇప్పటివరకూ మరో ప్రత్యామ్నాయం లభించలేదు.

దగ్గర్లో ఉన్న కూడలిలో సిగరెట్లు దొరుకుతాయని చెప్పారు. మీకు కావలసినన్ని సిగరెట్లు తాగి తిరిగి రండి అని తెలిపారు. వర్గలో సిగరెట్లు దొరకవు. అయినా అతడు వర్గలోనే ఉండిపోయాడు. మంచి కార్యకర్తగా మారి పోయాడు. అదేసమయంలో సిగరెట్ తాగడం మానేశాడు. అతడు ఆ సంస్థను ఆ ప్రాంతంలో ఎంతో ఉన్నతమైన స్థితికి తీసుకొనివెళ్లారు. ఒక వ్యక్తి ఎలా ఉంటారో అలాగే స్వీకరించాలి. పట్టువిడుపు మనలో ఉంది. అదే సమయంలో మనం కోరుకున్న విధంగా ఆ వ్యక్తిని తీర్చిదిద్దుకునే ఆత్మీయత అనే కళ కూడా మా దగ్గర ఉంటుంది. మాకు ఈ విషయంలో ధైర్యము, విశ్వాసము ఉంది. ఈ కారణంగానే సంఖ్య పెరిగినప్పటికీ నాణ్యత అలాగే ఉంటుంది. సంఖ్య కావాలి కానీ అదే సమయంలో గుణాత్మకతకూడా ఉండాలి. కానీ మొత్తం సమాజాన్ని గుణాత్మకంగా మార్చాలనే ఎఱుక మాకు ఉంది.

**సంఘం నేటికీ డాక్టర్ హెడ్గేవార్‌జీ, శ్రీగురూజీల ప్రాథమిక ఆలోచనలకు అనుగుణంగానే ముందుకు సాగుతోంది. ఇందులో ఏదైనా మార్పు చేయాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ఎలాంటి మార్పు జరిగింది?**

డాక్టర్‌జీ, శ్రీ గురూజీ లేదా బాలాసాహెబ్‌జీ ఆలోచనలు సనాతన సంప్రదాయం లేదా సంస్కృతికి భిన్నంగా లేవు. ప్రగాఢమైన చింతన, కార్యకర్తలు ప్రత్యక్షంగా చేసిన ప్రయోగాల అనుభవ సారం సంఘ పద్ధతిని బలోపేతం చేసింది. దాంతో సంఘం పురోగమిస్తోంది. కార్యకర్తల్లో మొదట్నించీ కూడా పుస్తకాల పట్ల, వ్యక్తుల పట్ల విధేయతకు గాని, దేన్నయినా గుడ్డిగా అనుకరించడానికి గాని చోటు లేదు. తత్వమే మాకు ప్రధానం. మహాపురుషుల గుణగుణాలను, వారి మార్గాన్ని అనుసరిస్తాము. కానీ దేశ, కాల, పరిస్థితులను బట్టి మనం స్వయంగా బాట వేసుకొని ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇందుకోసమని నిత్యానిత్య వివేకాన్ని కలిగి ఉండాలి. సంఘంలో నిత్య (శాశ్వతం) అంటే ఏమిటి? బాలాసాహెబ్‌జీ ఒకానొక సందర్భంలో 'హిందుస్థాన్ హిందూదేశం' అని అన్నారు. ఈ ఒక్క మాటను తప్ప సంఘంలో ప్రతీ దాన్ని మార్చవచ్చు. సంపూర్ణ హిందూ సమాజం ఈ దేశం పట్ల ఒక బాధ్యతాయుతమైన సమాజంగా ఉంటుంది. ఈ దేశ స్వభావం, సంస్కృతి హిందువుల సంస్కృతిగా భాసిల్లుతున్నాయి. అందుకనే ఇది హిందూదేశం అయింది. ఈ మాటను స్థిరపరుచుకొని ప్రతీది చేయాలి. అందుకనే స్వయంసేవకుల ప్రతిజ్ఞలో "పవిత్రమైన మన హిందూధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించుకోవడంతోనే హిందూ రాష్ట్ర సర్వాంగీణ ఉన్నతి" అనే మాట వినపడుతుంది. హిందూ పదానికి మన భాష్యం కూడా విస్తృతమైంది. దాని పరిధిలో దారి చేసుకుంటూ దేశ, కాల, పరిస్థితులకు తగ్గట్టుగా దారి మార్చుకుంటూ ముందుకు సాగేందుకు తగినంత వీలు ఉంది, అవకాశం ఉంది. ప్రతిజ్ఞలో "నేను సంఘంలో ఒక భాగస్వామిని" అని కూడా ఉంటుంది. భాగస్వామి అంటే సంఘ రూపకర్త, సంఘ సూక్ష్మరూపం, సంఘ అవిభాజ్య అంగమని అర్థం. అందువల్లనే వేర్వేరు అభిప్రాయాలు ఉన్నప్పటికీ వారికి చర్చలో పూర్తి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది. ఒకసారి ఏకాభిప్రాయంతో ఒక నిర్ణయానికి చేరుకున్న తర్వాత ప్రతీ ఒక్కరూ వారి వారి అభిప్రాయాలను ఆ నిర్ణయంలో విలీనం చేసి ఒకే దిశగా ముందుకు సాగుతారు. తీసుకున్న నిర్ణయం ఏదైనప్పటికీ అందరూ దాన్ని అంగీకరించా ల్సిందే. అందువల్ల ప్రతీ ఒక్కరికీ పనిచేసే స్వేచ్ఛ ఉంటుంది. అందరి దిశా ఒకటే అవుతుంది. మనం శాశ్వతమైన దాన్ని కాపాడుకుంటాము. అశాశ్వతమైన దాన్ని దేశ, కాల, పరిస్థితులకు తగ్గట్టుగా మార్చుకుంటూ ముందుకు సాగుతాం.

**సంఘాన్ని ఎవరైతే బయట నుండి చూస్తారో, సంఘ అనుభూతి ఎవరికైతే కలుగదో వారికి సంఘం రూపురేఖలు మాత్రమే అర్థమవుతాయి. కానీ ఇంత సుదీర్ఘ ప్రయాణంలో సైద్ధాంతిక విమర్శ,**

**ఆత్మచింతన ప్రక్రియ ఎలా ఉంటుంది?**

దానికి ఒక ప్రక్రియ ఉంది. అందులో నిశ్చితమైన ఆశయాలు, ఉద్దేశాలు ఉన్నాయి. వాటిని అందించే పద్ధతి వేర్వేరుగా ఉంది. రూపురేఖలు మారవచ్చు. కాని రూపురేఖల అంతర్భాగంలో ఉన్నది మాత్రం మారదు. పరిస్థితితోబాటు మనఃస్థితి ప్రాముఖ్యత కూడా ఉంటుంది. అందువల్లనే మేము ఇచ్చే ప్రశిక్షణలో దేశ పరిస్థితులు, ఎదురయ్యే సవాళ్లు మొదలైన వాటిని గురించి సంపూర్ణంగా ఆలోచిస్తాం. దానితోబాటుగా అనేక సందర్భాల్లో స్వయంసేవక్ ఎలా ఉండాలి, ఏ గుణాల ఆధారంగా సంఘటన చేయబడుతుంది. అతనిలో ఆయా గుణాల వికాసం కోసం ఏమి చేయాలనే విషయాలను కూడా ఆలోచిస్తాం. ప్రార్థనలోని సామూహిక సంకల్పం, ప్రతిజ్ఞలో అది వ్యక్తిగత సంకల్పంగా ప్రతిదినం స్మరిస్తాం. స్వయంసేవక్ అంటే స్వయంగా ప్రారంభించేవాడని అర్థం. సంఘంలో ఘటకుడు అనే పదానికి అర్థం "నేను ఎలా ఉన్నానో సంఘం అలానే ఉంది, సంఘం ఎలా ఉందో నేను అలానే ఉన్నాను". ఉదాహరణకు సముద్రంలో ప్రతి నీటిబిందువు సముద్రంలాగానే ఉంటుంది. అదేవిధంగా అన్ని బిందువుల కలయికతోనే సముద్రం ఏర్పడుతుంది. ఈ విధంగా ఒకటి–పూర్ణత్వ సంబంధం సంఘంలో ప్రారంభం నుండే వస్తున్నది. స్వయంసేవక్‌లో ఆత్మచింతన నిరంతరం జరుగుతుంది. స్వయంసేవక్ ద్వారా విజయం చేకూరితే ఆ శ్రేయస్సు సంఘానిదే. ఒకవేళ విజయం లభించకపోతే "నా వలన ఎక్కడ లోపం జరిగిందని" ప్రతి స్వయంసేవక్ ఆలోచిస్తాడు. ఇలాంటి ప్రశిక్షణే స్వయంసేవకులకు ఇస్తారు.

**సంఘం వనవాసీ ప్రాంతాలలో ఎలా ముందుకు సాగుతోంది?**

వనవాసీ ప్రాంతాలలో మొదటగా చేయవలసిన పని వనవాసీ బంధువులకు సాధికారత కల్పించడం. వారికి సేవ చేయడం. ఆ తర్వాత వారి ప్రయోజనాలను కాపాడటానికి ప్రయత్నాలు జరగాలనే అంశం చేర్చడమైనది. వనవాసీ సమాజం పట్ల శ్రద్ధ చూపుతూ అది దేశ జన జీవనంలో ఒక భాగంగా అర్థం చేసుకొని దానిని ముందుకు తీసుకొని వెళ్లే నాయకత్వం వనవాసీ సమాజం నుంచే ఉద్భవించాలని మేం కోరుకుంటున్నాము. ఈ ప్రాంతాల్లో పని చేస్తున్న స్వయంసేవకుల సంఖ్య పెరుగుతోంది. వనవాసీ సమాజం అంటే







**సంఘంలో మహిళల భాగస్వామ్యం గురించి తరచుగా ప్రశ్నలు తలెత్తుతుంటాయి. దాని గురించి మీరు ఏమి చెబుతారు?**

సంఘం ప్రారంభించిన కొత్తలో, 1933 సంవత్సరానికి కాస్త అటూ ఇటూగా మహిళల వ్యక్తిత్వ వికాసం, సామాజిక సంఘటన పనిని రాష్ట్ర సేవికా సమితి ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. ఆ వ్యవస్థ కొనసాగుతోంది. మహిళల కోసం ఏదైనా పని చేయాలని రాష్ట్ర సేవికా సమితి సూచించినప్పుడు సంఘం సహకరిస్తుంది. సంఘ శాఖా కార్యక్రమాలు పురుషులకు మాత్రమే ఉద్దేశించి గుర్తుంచుకోవాలి.



ఆ కార్యక్రమాలను చూడటానికి మహిళలు రావొచ్చు. మహిళలు వస్తున్నారు కూడా. సంఘ పని సంఘకార్యకర్తల మీద మాత్రమే ఆధారపడి జరగదు. మన తల్లులు, సోదరీమణులు తలా ఓ చేయి వేసినప్పుడు మాత్రమే సంఘం ముందుకు సాగుతుంది. సంఘ స్వయంసేవక్ ఇంట్లో ఎందరైతే మహిళలున్నారో వారంతా సంఘంలో ఉన్నారు. వేర్వేరు సంస్థలలో కూడా మహిళలు సంఘ స్వయసేవకులతో కలిసి పనిచేస్తుంటారు. సంఘ అఖిల భారత ప్రతినిధి సభ సమావేశాల్లోనూ వారి ప్రాతినిధ్యం, చురుకైన భాగస్వామ్యం ఉంది. ఈ మహిళలు మొదటిసారిగా భారతీయ మహిళా జగత్తుపై ఒక సర్వే నిర్వహించారు. దీనిని ప్రభుత్వం కూడా ఆమోదించింది. దాని ద్వారా గత సంవత్సరం దేశమంతా అతి పెద్ద మహిళా సమ్మేళనాలు జరిగాయి. అందులో లక్షల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ పనులన్నింటికీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నుంచి పూర్తి మద్దతు, సహకారం ఉన్నాయి. మహిళోద్ధరణను పురుషులు చేయలేరని మేము నమ్ముతున్నాము. మహిళలు తమను తాము ఉద్ధరించుకోగలరు. అందులో అందరి ఉద్ధరణ జరుగుతుంది. అందుకనే మేం వారికి ప్రాముఖ్యతనిస్తున్నాము. వారు ఏమి చేయాలనుకుంటున్నారో అది చేయడానికి వారికి అధికారం ఇస్తున్నాము.

ఏమిటి?వారి మూలాలు ఎక్కడ ఉన్నాయి? వనవాసీ సమాజం నుంచి ఉద్భవించిన గొప్ప వ్యక్తులు, స్వరాజ్య సమరానికి దోహదపడిన వనవాసీ వీర నాయకులు.. ఈ విషయాలన్నింటి గురించి వారికి అవగాహన కల్పిస్తూనే, క్రమక్రమంగా జాతీయ స్వరంలో మాట్లాడేవారు, ఇందుకు వారిలో నుంచే సహకరించే కార్యకర్తలు, నేతృత్వం వహించే వారిని గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈశాన్య ప్రాంతాలతో పాటు ఇతర వనవాసీ ప్రాంతాల్లో సంఘ శాఖల సంఖ్య పెరుగుతోంది.

**భారతదేశానికి పొరుగున ఉన్న దేశాల్లో హిందువులు పీడనకు గురవుతున్నారు. వారిపై హింస చోటు చేసుకుంటోంది. ప్రపంచంలో మానవహక్కుల గురించి ఆందోళన చెందుతున్న వారు హిందువుల గురించి కూడా అదే విధంగా ఆందోళన చెందుతారా? ఈ విషయం సంఘ ప్రతినిధి సభలో కూడా ప్రస్తావనకు వచ్చింది. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?**

హిందువులు బలంగా మారినప్పుడే వారిని గురించి ఆలోచన జరుగుతుంది. ఎందుకంటే హిందూ సమాజం, భారతదేశం కలిసిమెలిసి ఉన్నాయి కాబట్టి. హిందూ సమాజం తాలూకు అత్యుత్తమ స్వరూపం భారతదేశాన్ని కూడా ఒక అత్యుత్తమమైన దేశంగా తయారుచేస్తుంది. తమను తాము హిందువులుగా చెప్పుకోని వారిని కూడా భారత్ ముందుకు తీసుకొనివెళ్లగలదు. ఎందుకంటే వారు కూడా హిందువులే. భారతదేశంలోని హిందూ సమాజం బలపడితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు వారంతటవారుగా బలం పుంజు కుంటారు. ఈ పని జరుగుతున్నది కానీ పూర్తి అయితే కాలేదు. క్రమక్రమంగా ఆ పరిస్థితి ఏర్పడుతున్నది. బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన హింసాకాండపై మునుపెన్నడూ లేని విధంగా ఈసారి ఆక్రోశం, కోపం వ్యక్తమైనాయి. ఇంతే కాదు.. అక్కడి హిందువులు తామిక ఏమాత్రం పారిపోయేది లేదని, బదులుగా అక్కడే ఉంటూ తమ హక్కులను పొందుతామని చెప్పారు. ఇప్పుడు హిందూ సమాజం అంతర్గతంగా బలపడుతోంది. ఒకవైపు సంస్థ అభివృద్ధి చెందుతుంటే, మరోవైపు దాని ఫలితాలు వాటంతట అవే వస్తాయి. అప్పటివరకు పోరాడుతూనే ఉండాలి. ప్రపంచంలో ఎక్కడెక్కడైతే హిందువులు ఉన్నారో వారి కోసమని ఒక హిందూ సంస్థ(సంఘటన)గా మన పరిమితుల్లో మనం ఉంటూనే చేయగలిగినదంతా చేస్తాము. అందుకే సంఘం ఉంది. స్వయంసేవక్ చేసే ప్రతిజ్ఞ కూడా "ధర్మం, సంస్కృతి, సమాజాలను పరిరక్షించడం ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధి" కి పాటుపడాలని చెబుతోంది.

**అంతర్జాతీయ వ్యవస్థలో సైనిక శక్తి, దేశ భద్రత, ఆర్థిక శక్తికి సంబంధించి వాటికంటూ ఒక ప్రాముఖ్యం ఉంది. దీని గురించి సంఘం ఏమనుకుంటోంది?**

ఎవరైనా సరే శక్తిమంతంగా ఉండి తీరాలి. సంఘ ప్రార్థనలో – **అజయ్యాంచ విశ్వస్య దేహీశ శక్తిమ్** అని ఒక పంక్తి ఉంది.మనల్ని ఎవరూ జయించలేనంత శక్తి మనకు ఉండాలి. మన సొంత బలమే నిజమైన బలం అవుతుంది. భద్రతకు సంబంధించినంతవరకు మనం ఎవరిపైనా ఆధారపడకూడదు. మన భద్రతను మనమే చూసుకోవాలి. మనల్ని ఎవరూ ఓడించలేరు. యావత్ ప్రపంచం కలిసి వచ్చినా మనల్ని ఓడించలేనంతగా మనం శక్తిమంతులం కావాలి. ఎందుకంటే ప్రపంచంలో కొందరు దుష్టులు ఉన్నారు. వారిది దుందుడుకు స్వభావం. మంచివారు కేవలం మంచితనంతోనే భద్రంగా ఉండలేరు. మంచి తనంతో పాటుగా శక్తి కూడా ఉండాలి. ఒంటరిదైన ఒక దారీ తెన్నూ అంటూ లేని శక్తి హింసకు కారణమవుతుంది. అందుకనే దానికి తోడుగా మంచితనం ఉండాలి. ఈ రెండింటినీ మనం ఆరాధించాలి. భారత్ అజేయమవుతుంది. 'పరిత్రాణాయ సాధూనామ్, వినాశయచ దుష్కృతామ్' ఇలాంటి సామర్థ్యం ఉండాలి. చెడును అంత మొందించేటప్పుడు ఎలాంటి ఉపాయంతో పనిలేదు. కానీ తోడుగా స్వాభావికంగా మంచితనం ఉన్నప్పుడు రావణుడ్ని అంతమొందించి, విభీషణుడ్ని రాజును చేసి తిరిగి వచ్చేస్తారు. యావత్ ప్రపంచ వ్యవహారాలపైన మన ప్రభావం ఉండాలని మనం అనుకోవడంలేదు. ప్రతి ఒక్కరి జీవితం ఆరోగ్య వంతంగా, సమర్థమంతంగా ఉండాలనే మనమిలా చేస్తున్నాం. మనం శక్తిమంతులం కావాలి. ఎందుకంటే మన సరిహద్దుల వద్ద దుర్మార్గుల దుష్టత్వాన్ని మనం అనుభవిస్తున్నాము కాబట్టి.

**భారతదేశ భాష, సాంస్కృతిక, ధార్మిక వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంఘ సమ్మిళితత్వాన్ని ఎలా ప్రోత్సహిస్తుంది?**

సంఘంలోకి వచ్చి చూడండి. అన్ని భాషలు, సంప్రదాయాలకు చెందిన ప్రజలు కలసికట్టుగా ఆనందంతో పనిచేస్తుంటారు. సంఘ పాటలు హిందీలో మాత్రమే కాకుండా అనేక భాషల్లో ఉంటాయి. ప్రతీ భాషలోనూ సంఘ పాటను ఆలపించే గాయకులు, పాటను రచించే కవులు, సంగీతాన్ని అందించేవారు ఉంటారు. అయినప్పటికీ సంఘ శిక్షావర్గల్లో ఇచ్చిన మూడు పాటలను భారతదేశంలో అందరూ ప్రతీ చోటా పాడుతుంటారు. ప్రజలందరూ వారి వారి విశిష్టతలను పదిలపరుచుకుంటూ ఒక్కటైన జాతీయతా గౌరవాన్ని, సంపూర్ణ సమాజం ఐక్యతా భావాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇదీ సంఘం అంటే. ఇంతటి వైవిధ్యంతో నిండిన సమాజాన్ని ఒక్కటిగా ఉంచే సూత్రాన్ని మేము అందిస్తాము.

**సంఘం సామాజిక సమరసత గురించి మాట్లాడుతుంది. దాని కోసమని పని కూడా చేస్తుంది. కానీ కొంతమంది సమానత్వం గురించి మాట్లాడుతుంటారు. ఈ రెండింటి మధ్య తేడాను మీరు ఎలా చూస్తారు?**

సమానత్వమనేది ఆర్థికపరమైనది, రాజకీయ పరమైనది. సామాజిక సమానత్వం రావాలి. లేకపోతే వాటికి అర్థం ఉండదు. బంధుభావనే సామరస్యం అవుతుంది. స్వేచ్ఛ, సమానత్వం రెండింటికీ ఆధారం బంధుభావమే. స్వేచ్ఛ లేని సమానత్వం సంకుచితత్వాన్ని తెస్తుంది. అది స్థిరంగా ఉండాలంటే దానికి సోదరభావం అనే ఆధారం అవసరమవుతుంది. ఈ సోదరభావమే సామరస్యం. అదే సమానత్వానికి ముందస్తు షరతు అవుతుంది. కులతత్వం, అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టాలు చేసినప్పటికీ అసమానత తొలగిపోలేదు. ఎందుకంటే అది మనసులోనే ఉంటుంది కాబట్టి. దానిని మనసులో నుంచి తొలగించాలి. అందరూ మన వారే కాబట్టి మనమందరం సమానమేనని భావించాలి. మనం చూడ్డానికి ఒకేలా కనిపించక పోయినప్పటికీ మనం ఒకరికొకరం చెందినవారం. మనం అనుబంధంతో కట్టుబడి ఉన్నాము. దీనినే సామరస్యం అని అంటారు. ప్రేమభావం, బంధు భావాన్ని కూడా సమరసత అని అంటారు.

**వచ్చే 25 సంవత్సరాలకు ఎలాంటి సంకల్పం చేసుకున్నారు?**

సంపూర్ణ హిందూ సమాజాన్ని సంఘటిత పరచడం, దేశాన్ని సుసంపన్నం చేయడం. అంతకు మించి యావత్ ప్రపంచాన్ని ఈ విధంగా తీర్చిదిద్దాలి అనే ఒక నిగూఢ విషయం ఉంది. డాక్టర్ హెడ్గేవార్ కాలం నుంచీ ఈ దృక్పథం ఉంది. వారు 1920లో



**సంఘ శతాబ్ది సంవత్సరంలో ఐదు పరివర్తనలతో ఒక తీర్మానం వచ్చింది. దీనికి సంబంధించి ఏదైనా కార్యాచరణ ప్రణాళిక తయారైందా? దాని ఆధారంగా ముమ్ముందు చేయాల్సింది ఏముంది?**

ఆచరణాత్మక పరివర్తనకు మానసిక భావన చాలా అవసరమైంది. ఏ పని అయితే మానసిక భావనను, స్వభావాన్ని మారుస్తుందో ఆ పనినే ఇవ్వాలి. దాంతో జీవితం కూడా చక్కబడుతుంది. అందుకనే ఐదు పరివర్తనల ప్రస్తావన వచ్చింది. మొదటగా సామరస్యాన్ని గురించి మాట్లాడుకోవాలి. అది మన సమాజంలో ప్రేమను పెంచాలి. విభిన్నమైన సమాజాలు భిన్నమైన పరిస్థితుల్లో, వేర్వేరు భౌగోళిక ప్రాంతాల్లో సమస్యలతో ఉన్నాయి. ఇంత పెద్ద దేశంలో మీకోసం ఒక నియమం చేసిపెట్టి ఉంది, అది నాకు కూడా మంచిది అనేది సరికాదు. దీని నుంచి ఒక దారి ఏర్పాటు చేసుకోవాలంటే ఎలాంటి ఏర్పాట్లు చేయాలో అవి మన మనసులో ఉన్నట్లయితే సురక్షితంగా ఉంటాము. దానితోపాటు ప్రేమ పెరుగుతుంది. మనం సామాజిక సమరసతను పాటించాలి. అందులో సామాజిక సమరసతను ప్రచారం చేసుకునే ఉద్దేశం లేదు. ప్రత్యక్ష సమాజం వెలుపల రకరకాలవాళ్లు ఉన్నప్పటికీ మేం ఒకదాన్ని ఆమోదిస్తాం. అదేమిటంటే అన్నిరకాల వాళ్లు నాకు మిత్రులు కావాలి. వారు నా కుటుంబానికి స్నేహితులు కావాలి. ఎక్కడైతే మన ప్రభావం ఉంటుందో అక్కడ మందిరం, బావి, శ్మశానం అందరికీ సమానంగా ఉండాలి. ఇది ఆరంభం మాత్రమే. దీనిని మరింతగా విస్తరించాలి. కుటుంబ ప్రబోధనం ఇలాగే ఉంటుంది. ప్రపంచానికి ఉపశమనం కలిగించే మాటలు తరతరాలుగా ఆచరిస్తున్న సంస్కారాల నుంచి వస్తాయి. అవి కుటుంబ సంప్రదాయాల్లో ఉన్నాయి. దేశ ఆచార, వ్యవహారాల్లో ఉన్నాయి. అలాంటి విషయాలపై కూర్చొని చర్చించాలి. ఒక ఏకాభిప్రాయానికి రావాలి. కుటుంబంలో ఆచరించాలి. కుటుంబ ప్రబోధనం అంటే ఇదే. పర్యావరణానికి సంబంధించి ఉద్యమాలతోపాటుగా అనేక విషయాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ మనిషి తన ఇంట్లో నీరు వృధాగా పోతోందని చింతించడు. ముందుగా నీటిని ఆదా చేయండి. మొక్కలను నాటండి. ప్లాస్టిక్‌ను తొలగించండి. ఇలా చేయడంతో అవగాహన పెరుగుతుంది. వ్యక్తిలో ఆలోచన మొదలవుతుంది. ఇది స్వయంగా మీరు చేయండి. మీరు మీ స్వభావాన్ని బట్టి ప్రవర్తించాలి. మనందరం జాతీయత, 'స్వ' భావన ఆధారంగా ముందుకు సాగుదాం. మన ఇంట్లో వేష, భాషలు, ఆహార, విహారాలు, పూజ మనవై ఉండాలి. ఇంటి వెలుపల ఉన్న పరిస్థితికి తగ్గట్టుగా ఆ పని చేయాలి. మన ఇంట్లో మనమే ఉంటాం. అవి ఉంటే వాటి వల్ల సంస్కారానికి కూడా రక్షణ దొరుకుతుంది. మన దేశం స్వావలంబన సాధించాలంటే మనం మన దేశంలో తయారైన వస్తువులనే వాడాలి. దీన్ని ఒక అలవాటుగా చేసుకోవాలి. అలాగని అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిలిపివేయాలని కాదు, సమతుల్యత పాటించాలి. దేశానికి అవసరం అనిపిస్తే అనుకున్న ప్రకారం జరిపించవచ్చు. విదేశాల నుంచి తీసుకురావాల్సి వస్తే తీసుకొని రండి. కానీ మన స్వంత షరతులకు లోబడి ఎవరి ఒత్తిడి లేకుండా అవసరమైన వాటిని విదేశాలనుంచి తీసుకొని రావొచ్చును. ఇవ్వన్నీకూడా స్వీయ ఆచరణతోనే జరుగుతాయి.

చట్టం, రాజ్యాంగం, సామాజిక మర్యాదలకు కట్టుబడి ఉండాలి. స్వయంసేవకులు ఈ ఐదు అంశాలను తీసుకొని ఆ మార్గంలో ముందుకు సాగుతారు. శతాబ్ది సంవత్సరం సంపూర్ణమైన తర్వాత వారు వాటిని శాఖల ద్వారా సమాజంలోకి తీసుకొనివెళతారు. ఇది ఆచరణలోకి వస్తే దాని నుంచి ఒక వాతావరణం ఏర్పడుతుంది. ఒక వాతావరణం అంటూ ఏర్పడిన తర్వాత పరివర్తన వస్తుంది. ముమ్ముందు చాలా విషయాలు వస్తాయి. అవి ఇక్కడి నుంచే క్రమక్రమంగా మొదలవుతాయి. ఇదీ మా ఆలోచన.

"భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం మన ధ్యేయం. స్వతంత్ర భారతదేశం ప్రపంచ దేశాలను పెట్టుబడిదారీ విధానం బారి నుంచి విముక్తి కల్పిస్తుంది" అని భారత జాతీయ కాంగ్రెస్ చెప్పాలని ఆకాంక్షించారు.

**సంఘం ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతాయి. భారత్ విశ్వగురువుగా ఎలా అవతరిస్తుంది? కొంత మంది రకరకాలుగా భేదభావాలను సృష్టించడానికి ప్రయత్నిస్తారు. దీనన్నంతటిని మీరు ఎలా చూస్తారు?**

మేము ఏదైతే ప్రక్రియ చేపట్టామో అందులో ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాము. ప్రస్తుతం మనం ఆత్మవిస్మృతి, స్వార్థం, వివక్ష అనే మూడు విషయాలపై పోరాడుతూ ముందుకు సాగుతున్నాము. నేడు సమాజానికి విశ్వాసపాత్రులమైనాము. ఈ ప్రక్రియ మరింతగా ముందుకు సాగుతుంది. సమాజంలోని ప్రజలందరూ అనుబంధాన్ని ఒక ఆలంబనగా చేసుకొని ఒకేరకమైన మానసిక స్థితికి చేరుకుంటారు. ఒకటి, ఒకటి కలిస్తే రెండు అవ్వడానికి బదులు అది 11 అవుతుంది. భారతదేశాన్ని సంఘటితపరిచి, సుసంపన్నం చేసే పని 2047నాటికి మరింతగా విస్తరించి ముందుకు సాగుతుంది. విశ్వవేదికపై సంపూర్ణమైన అర్హతతో అవతరించిన సామరస్యపూర్వకమైన, శక్తిమంతమైన భారత్‌ను చూసిన ప్రపంచ ప్రజలందరూ దానిని అనుసరించడానికి ముందుకు సాగుతారు. 1992లో మన జ్యేష్ఠ కార్యకర్తల్లో ఒకరు మాట్లాడుతూ "ఈ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను చూసి ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజలు వారి వారి దేశాల్లో తమకంటూ సంఘ్‌ను స్థాపించుకుంటారు. ఇది యావత్ ప్రపంచ జీవనంలో మార్పును తీసుకొని వస్తుంది" అని అన్నారు. ఈ ప్రక్రియ 2047 తర్వాత మొదలవుతుంది. అది పూర్తి కావడానికి వందేళ్ళు పట్టదు. వచ్చే 20 నుంచి 30 సంవత్సరాల్లో అది పూర్తవుతుంది.

**ఈ శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకొని హిందూ శ్రేయోభిలాషులు, సంఘ హితైషులు, దేశ హితైషులకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?**

ఇప్పుడు హిందూ సమాజం మేల్కొనాలి. మనలోని అన్ని విభేదాలను, స్వార్థాన్ని మరిచిపోయి, మన వ్యక్తిగత, కుటుంబ, సామాజిక, వృత్తి జీవితాన్ని శాశ్వతమైన హిందుత్వ ధర్మ విలువలు ప్రాతిపదికగా రూపుదిద్దుకోవాలి. తద్వారా శక్తిమంతమైన, నైతిక సంపన్నమైన, అన్ని విధాలుగా సుసంపన్నమైన భారత్‌ను నిలబెట్టాలి. వ్యవసాయ రంగంలో విప్లవం వచ్చింది. పారిశ్రామిక రంగంలో విప్లవం వచ్చింది. సాంకేతిక రంగంలో విప్లవం చోటు చేసుకుంది. ఇప్పుడిక ధార్మిక విప్లవం రావాల్సిన అవసరం ఉంది. నేను మతం గురించి మాట్లాడటం లేదు. సత్యం, స్వచ్ఛత, కరుణ, తపస్సు ఆధారంగా మానవ జీవితాన్ని పునర్ నిర్మించాల్సిన అవసరం ప్రపంచానికి ఉంది. దానికి భారత్ మార్గదర్శనం అనివార్యం. సంఘ పనికి ఉన్న ప్రాముఖ్యాన్ని మనం అర్థం చేసుకోవాలి. మనమందరం 'నేను నా కుటుంబం' అనే వలయం నుంచి వెలుపలకు రావాలి. మన జీవితాన్ని ఒక ఆదర్శంగా మలచుకోవాలి. తద్వారా చురుకుగా ఉంటూ మనమందరం కలసికట్టుగా ముందుకు సాగడం ఎంతో అవసరం. ★

ఏ విషయంలోనైనా పిడివాదం మంచిది కాదు. 'మా మతమే నిజం, ఇతర మతాలు అబద్ధమని భావించడం మంచిది కాదు' అనే వితండ వాదం వాంఛనీయం కాదు. ఆ అభిప్రాయాన్నే 'నా మతం సరైనది. కానీ ఇతర మతాలు సరైనవో, కాదో! నిజమో, అబద్ధమో నాకు తెలియదు' అన్నట్లు వ్యవహరించడం వివాదరహితంగా ఉంటుంది. అదే రామకృష్ణ పరమహంస భావన. దేవుడు సర్వవ్యాపకుడని, ఆయన సర్వజీవుల్లో నివసిస్తాడని ఆధ్యాత్మిక రామాయణం పేర్కొంటోంది. విశ్వ విధ్వంసం తరువాత బ్రహ్మ స్వరూపమైన విశ్వదేవత పునః సృష్టికోసం ప్రయత్నాలు ప్రారంభిస్తుంది. అలా సృష్టి జరిగిన తరువాత ఆదిమశక్తి సకల జీవుల్లో నివసిస్తుంది. ఆ శక్తి అసాధారణ సృష్టి చేసి దానిని వ్యాపింప చేస్తుంది. వేదాలు–సృష్టిని సాలీడు, అది అల్లే గూడుతో పోల్చాయి. సాలీడు తన నుంచి వలను సృష్టించి అందులోనే ఉంటుంది. అదే తరహాలో... ఈ సృష్టికి మూలాధారమైన భగవంతుడు కూడా అందులోనే

# పిడివాదం వాంఛనీయం కాదు...



నిక్షిప్తమై ఉంటాడు. బ్రహ్మం సనాతన శక్తి కాళి స్వరూపం. ఆ శక్తి క్రియారహితంగా ఉండడాన్ని బ్రహ్మం అని, తిరిగి సృష్టి స్థితి లయ ప్రక్రియలు సాగడాన్ని శక్తి అంటారు. బ్రహ్మం, కాళి వేర్వేరు కాదు. అవి అగ్ని, దహనశక్తి లాంటివి. పేరులోనే తేడా తప్ప వాస్తవం ఒకటే. బ్రహ్మమే ఆత్మ, తిరిగా ఆయనే భగవానుడు. జ్ఞానమార్గాన్ని అనుసరించే వారికి బ్రహ్మ, యోగులకు పరమాత్మ. ఆస్తికులకు భగవానుడు. సృష్టిస్థితి లయాల నిర్వహించడాన్ని సగుణ బ్రహ్మ, ఆదిశక్తి అని వ్యవహరిస్తారు. దీనిని త్రిగుణాలకు అతీతంగా భావించినప్పుడు నిర్గుణ బ్రహ్మం అంటారు. అది సర్వోత్కృష్టమైనది. బ్రహ్మం మనసుకు, మాటలకు అతీతమైనది. పరబ్రహ్మకు మూలమైనది. సూర్యుని వేడికి మంచుకరిగి పోయినట్లు జ్ఞానసముపార్జనతో ఆత్మజ్ఞానం కలుగుతుంది. బ్రహ్మజ్ఞానం పొంది దానిని నిర్వికల్ప సమాధిలో మననం చేసినప్పుడు మాటలకు అందని నిరాకార, నిరామయ బ్రహ్మం సాక్షాత్కరమవుతుంది.



**'Know the Irrefutable Facts And Protect Hindu Dharma' నుంచి**

**పూజ్య స్వామి దయానంద సరస్వతి**

**(సంకలన కర్త)**

రాజకీయ పార్టీల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, సమీక్షలు, సరిదిద్దుకోవడాలు, అంతర్గతంగా విభేదాలు, సయోధ్యలు సర్వ సాధారణం అంశాలే. అయితే, తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షం, తామే ప్రత్యేక రాష్ట్రం తెచ్చామని చెప్పుకుంటున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లో ఒక్క లేఖతో తుపాను చెలరేగింది. ఆ లేఖ అనేక ప్రశ్నలను లేవనెత్తింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూతురు కవిత నేరుగా తండ్రికి సంధించిన లేఖాస్త్రంపై సంచలనంతో పాటు, సందేహాలు చుట్టుముడుతున్నాయి. ఆమె తన తండ్రికి లేఖ రాయడం సహజంగానే జరిగిందా? మరి ఆ లేఖను బట్టబయలు చేసింది ఎవరు? అందుకు కారణమేంటి? పార్టీలో అలజడి సృష్టించే ప్రయత్నమా? లేదంటే.. అప్పుడప్పుడు అలిగే అసంతృప్తులకు హెచ్చరిక జారీ యత్నమా? పార్టీలో అసలేం జరుగుతోంది? ఈ ప్రశ్నలు బీఆర్ఎస్ నేతలు, శ్రేణుల్లోనే..తెలంగాణ రాజకీయాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారాయి.


కవిత

# కవిత లేఖాస్త్రంతో గు

తన తండ్రి చంద్రశేఖరావు దేవుడని, కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయని, వాళ్ల వల్లనే పార్టీకి చాలా నష్టం జరుగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసలు పార్టీలో కుట్రలు చేస్తున్న ఆ దయ్యాలే, తన తండ్రికి తాను రాసిన లేఖను బయటపెట్టాయని, అంతేకాదు.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు కూడా జరుగుతున్నాయని కవిత సంచలన ఆరోపణలు చేశారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు అమెరికా వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత.. విమానాశ్రయంలోనే కవిత చేసిన ఆ వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణులను ఉలిక్కిపడేలా చేశాయి. ఇంతకీ ఆ దయ్యాలు ఎవరని గులాబీ శ్రేణుల్లో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. కవిత లేఖపై రాజకీయంగా కలకలం చెల రేగుతున్న తరుణంలో, కవిత నేరుగా చేసిన వ్యాఖ్యలు, వెల్లడించిన అభిప్రాయాలు వేడిని మరింత పెంచాయి.

కవిత లేఖాస్త్రంతో బీఆర్ఎస్ ప్రకంపనలు కొనసాగుతుండగానే.. ఆమె మరో బాంబు పేల్చారు. తాను అమెరికా నుంచి తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, అది రెండు వారాల క్రితమే రాసిందని స్పష్టం చేశారు. గతంలో కూడా తన అభిప్రాయాలను ఇలా లేఖల ద్వారా చాలాసార్లు తండ్రికి చెప్పానని పేర్కొన్నారు. వరంగల్ సభ తరువాత తన అభిప్రాయాలను లేఖ ద్వారా పార్టీ అధినేతకు వెల్లడించానని స్పష్టం చేశారు. అది అలా ఉంచితే, పదేళ్లలో తాము వందలసార్లు చెప్పిన మాటలనే అలవోకగా మార్చేసి, మాటలు తప్పిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతారని సెటైర్లు వినిపిస్తున్నాయి.

**బీఆర్ఎస్ పత్రికకు కవిత షాక్**

కవిత లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొట్టడంతో మీడియా దృష్టి అటువైపు మళ్లింది. ఇప్పటికే కొన్ని వారాల నుంచి బీఆర్ఎస్‌లో, కేసీఆర్ కుటుంబంలో ఆధిపత్య పోరు నడుస్తోందన్న లీకులు వస్తున్నాయి. వాటిపై మీడియాలో రకరకాల కథనాలు ప్రచురితం, ప్రసారం అవుతున్నాయి. ఈ క్రమంలోనే కవిత రాసినట్లుగా చెబుతున్న లేఖ బయటకు రావడంపై సహజంగానే మీడియా ప్రధానాంశంగా చేసింది. అయితే, కేసీఆర్ సొంత పత్రికలో మాత్రం విరుద్ధ కథనం వచ్చింది.

ఆ లేఖను కవిత రాసినట్లుగా కాంగ్రెస్ పార్టీ నాటకం ఆడుతోందంటూ పెద్ద వార్తా కథనం రాసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో  ఈడీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును చేర్చడంతో మళ్లింపు రాజకీయాల్లో భాగంగానే కాంగ్రెస్ ఈ లేఖ నాటకం ఆడుతోందని, ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొత్త ఎత్తు వేసిందన్నది ఆ వార్తా కథనం సారాంశం. అయితే, మరుసటిరోజే అమెరికా నుంచి తిరిగొచ్చిన కవిత..ఆ లేఖను తానే రాశానని మీడియాకు చెప్పడంతో కేసీఆర్ పత్రికకు ఊహించని షాక్ తగిలింది. మరోవైపు.. ఆమె చెప్పిన పలు అంశాల్లో వైరుధ్యాలపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. లేఖ తానే రాసినట్లు ప్రకటించిన కవిత,దానిని బయటపెట్టిన వారెవరో తేలాల్సిందేనని డిమాండ్ చేశారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని, వారిని తప్పిస్తేనే పార్టీకి మనుగడ ఉంటుందని చేసిన వ్యాఖ్యలు పార్టీలో ప్రకంపనలు పుట్టించాయి.

కవిత చెప్పినట్టు బీఆర్ఎస్ పార్టీలో కోవర్టులు ఉన్నారా? ఒకవేళ ఉంటే వారు ఎవరు? అధినేత కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? అనేది బీఆర్ఎస్‌ను మథనంలో పడేసింది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రారంభమైన పార్టీకి,





కేసీఆర్



కేటీఆర్

# లాబీ దళంలో కుదుపు

2023లో జాతీయ రంగు వేసి భారత రాష్ట్ర సమితిగా అట్టహాసంగా ప్రకటించారు. పాతికేళ్ల పూర్తి చేసుకున్న బీఆర్ఎస్‌లో కోవర్టులు ఉన్నారనే మాటలు తొలిసారి వినిపించాయి. అదీ కవిత నోట రావడం తీవ్రచర్చగా మారింది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత ఫామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. అవసరమైన సందర్భాల్లోనూ అస్సలు స్పందించకపోవడం పార్టీ శ్రేణుల్లో నిస్తేజాన్ని పెంచాయి. పార్టీలో ఎవరో నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. అసంతృప్తితోనో, కోపంలోనో అన్నారని సర్దిచెప్పుకునే అవకాశం ఉంటుంది. కానీ, సాక్షాత్తూ పార్టీ అధినేత కూతురే కోవర్టులు, దయ్యాలు అనడంతో పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని చర్చ జరుగుతోంది.

**బల నిరూపణగా స్వాగత కార్యక్రమం?**

కవిత అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పుడు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆమెకు ఇంతకు ముందెన్నడూ ఈ స్థాయిలో స్వాగత కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవు. ఆమె లేఖ బయటకు వచ్చిన సమయంలో పెద్ద సంఖ్యలో అభిమానులు విమానాశ్రయానికి తరలివచ్చారు. అంటే.. ఇది సరైన సమయమన్నట్లుగా ఆమె ఆమె బల నిరూపణ చేసుకున్నట్లయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా.. అంతమంది అభిమానుల్లో ఒక్కరి చేతిలో కూడా బీఆర్ఎస్ జెండా కానీ, తండ్రీతనయులు కేసీఆర్, కేటీఆర్ ఫొటోలను పట్టుకోలేదు. గులాబీ ఆనవాళ్లు కానీ కనిపించలేదు. కేవలం ఆమె సొంత సంస్థ తెలంగాణ జాగృతి శ్రేణులు, అభిమానులే స్వాగతం పలికారు. ఎన్నడూ లేని విధంగా జనం ఈ స్థాయిలో విమానాశ్రయానికి వచ్చారంటే, కవిత ఆదేశాలు లేకుండా వచ్చినవాళ్లు కాదంటున్నారు. ఇదంతా ఒక ప్లాన్ ప్రకారం జరిగిందని విశ్లేషకులు అంటున్నారు.

దశాబ్దకాలంలో ఉద్యమ కారుల గురించి గానీ, సామాజిక తెలంగాణ అనే నినాదం గురించి గానీ ప్రస్తావించని కవిత.. ఇప్పుడు ఒక్కసారిగా ఆ అంశాలను లేవనెత్తి తాను సామాజిక తెలంగాణ ప్రతినిధినని చెప్పుకున్నారు. అంటే.. బీఆర్ఎస్‌లో సామాజిక తెలంగాణ కొరవడిందన్న భావం వచ్చేలా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి. 'భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నాం. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయాం. భూమి ఉన్న వాళ్లకే పంట పెట్టుబడి సాయం ఇచ్చాం. కానీ ఏమీ లేనివాళ్లకు ఏం చేయలేకపోయాం' అన్న కవిత వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పెద్ద సంఖ్యలో తన పార్టీలోకి చేర్చుకున్నారు. అసలు మరో పార్టీ అనేది ఉండకూడదన్న రీతిలో చేర్పుల పర్వం కొనసాగింది. అలాగే, అధికారంలో ఉన్నంత కాలం ఆయన కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రగతి భవన్‌లోకి ప్రవేశం లేకుండా చూశారు. తాను అనుకున్న వాళ్లకు తప్ప ఇతరులను ఆ భవన్‌లోకి అనుమతించలేదు. కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. అప్పట్లో ఏనాడు ఈ అంశాలను ప్రస్తావించని కవితకు,ఇప్పుడు ఒక్కసారిగా ఉద్యమకారులు, సామాజిక తెలంగాణ గుర్తొచ్చింది.

**సొంత కుంపటికి సిద్ధమా?**

వాస్తవానికి కొద్ది నెలల నుంచి బీఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు నడుస్తోందని లీకులు వస్తున్నాయి. తన రాజకీయవారసుడిగా కుమారుడు తారకరామారావు(కేటీఆర్)వైపు కేసీఆర్ మొగ్గు చూపుతున్నారని, ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించే యోచనలో ఉన్నారని చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో కవితకు పార్టీలో ప్రాధాన్యం గల హోదాలేదు.

దాంతో, తనకు అన్న కేటీఆర్‌తో సమానమైన పోస్టు ఉండాల్సిందేనని ఆమె కొంతకాలంగా పట్టుబడుతున్నారని, ఈ అంశంలోనే కేటీఆర్‌తో కవితకు దూరం పెరిగిందన్న విశ్లేషణలు కూడా సాగుతున్నాయి. పైగా.. వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో వేదికపై కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు మాత్రమే ఉండటంతో పార్టీలో తన స్థానం ఏమిటో కవితకు తెలిసి వచ్చిందని, ఈ పరిణామాల్లో భాగమే లేఖ, విమానాశ్రయం వద్ద వ్యాఖ్యలు అని రాజకీయపరిశీలకులు అంటున్నారు.

**కేటీఆర్ స్పందనలో ఆంతర్యం?**

కవిత లేఖాస్త్రం, వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ మరుసటిరోజే మీడియా ముందుకొచ్చారు. అందరూ ఊహించినట్లు కవిత అంశమే ప్రస్తావనకు రాలేదు. ఆ అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే మీడియ సమావేశమని తేలిపోయింది కొందరు పాత్రికేయులు కవిత లేఖను ప్రస్తావించగా, కేటీఆర్ దాటవేసే ప్రయత్నం చేశారు. అయితే మీడియా ప్రతినిధులు గుచ్చిగుచ్చి ప్రశ్నించడంతో, కవిత లేఖ పెద్ద విషయం కాదని కొట్టిపారేశారు. కేసీఆర్‌కు ఎవరైనా చీటీలు,లేఖలు ఇవ్వొచ్చు అన్నారు. కోవర్టులు ఉంటే ఉండొచ్చని వ్యాఖ్యానించిన ఆయన, పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని చెప్పుకొచ్చారు.

**సైలెన్స్! అంటూ ఆదేశించిన కేసీఆర్ :**

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతుండగా.. ఈ అంశంపై పార్టీ నేతలెవరూ స్పందించవద్దని అధినేత కేసీఆర్ ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సూచించారు. తద్వారా పార్టీ నేతలకు కూడా సందేశం పంపారు. మే 25న కేటీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు పిలిపించుకున్న కేసీఆర్.. దాదాపు మూడు గంటల పాటు ఏకాంతంగా చర్చలు జరిపారు. ప్రధానంగా కవిత వ్యవహారంపైనే చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

పార్టీలో అంతర్గతంగా మాట్లాడుకోవాల్సిన అంశాలను బహిరంగపరచడంతో క్యాడర్‌లో గందరగోళం నెలకొందని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. కవిత లేఖ గురించి ప్రెస్‌మీట్లు, ఇతర సమావేశాల్లో చర్చించవద్దని, సున్నితమైన విషయంపై ఆలోచించి అడుగులు వేయాలని కేసీఆర్ హితబోధ చేసినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.

**సుజాత గోపగోని,**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**




పర్సంటేజీ విధానం అమలుచేస్తేనే తెలుగు రాష్ట్రాల్లో తమ థియేటర్లను ఆడిస్తామని సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యం నిర్మాతలను హెచ్చరించడం, ఈ డిమాండ్‌ను నిర్మాతలు ఒప్పుకోకపోవడం, దీనిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చలన చిత్ర పరిశ్రమకు ఘాటులేఖ విడుదల చేయడం ఇత్యాది అంశాలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. సినిమా థియేటర్లను లీజు పేరుతో గుప్పెట్లో పెట్టుకున్న నలుగురు పెద్ద నిర్మాతలు ఈ తతంగాన్ని నడిపిస్తున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. అయితే వాస్తవ సమస్యను పరిష్కరించక ఇతర మార్గాలు అన్వేషించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదనే విషయాన్ని సినిమా వ్యాపారంలో ఉన్న వారు గుర్తించాలి. సినిమాకు డబ్బురావాలంటే థియేటర్లలో టిక్కెట్లు తెగాలి. అలా ఆదాయం వచ్చి ఈ రంగంలోని వారంతా బాగుంటారు. కాని అవేమీ జరగకుండా వచ్చిన దానినే పంచుకుందామని ఆశపడితే కొత్త సమస్య వస్తుంది. అసలైన సమస్యను పరిష్కరించకపోవడం సినిమా రంగం దీనావస్థకు కారణం.

# థియేటర్ల హుకుం..

తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 2000 సినీ థియేటర్లు ఉన్నాయి. వాటిలో మల్టీప్లెక్సులు వెయ్యి పోగా మరో వెయ్యి మాత్రమే సింగిల్ థియేటర్లు. మల్టీప్లెక్సుల్లో పర్సంటేజీ విధానం అమలవుతుంది. దాని ప్రకారం, సినిమా ప్రదర్శనలో వచ్చే ఆదాయంలో సగం థియేటర్ యాజమాన్యాలకు ఇచ్చేయాలి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో అందుకు భిన్నంగా అద్దె ప్రాతిపదికన చెల్లిస్తారు. ఇప్పుడు సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు, తాము అద్దె ప్రాతిపదికన కాకుండా పర్సంటేజి విధానంలోనే సినిమాను ఆడిస్తామని, లేకుండా థియేటర్లు బంద్ చేస్తామని నిర్మాతలను హెచ్చరించడం తెలిసిందే. అయితే నిర్మాతలు దీనికి ఒప్పుకోలేదు. జూన్ 12న పవన్ కల్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు'తో పాటు అనేక సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. రూ. వందల కోట్ల బడ్జెట్‌తో నిర్మితమైన సినిమాలకు థియేటర్లు ఇవ్వబోమని యాజమాన్యాలు అడ్డు తగలడంతో ఆయా సినిమాల భవిష్యత్ ఆందోళనలో పడింది. ఈ అంశం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పెద్ద చర్చకు దారితీసింది.




## అద్దె, పర్సంటేజీలకు తేడా ఏమిటి?

అద్దె, పర్సంటేజీ విధానాల వల్ల లాభాలతో పాటు నష్టాలూ ఉన్నాయి. పంపిణీదారులు తమ జిల్లాల్లో సినిమాలను ఆడించేందుకు నిర్మాతలతో ఒప్పందం చేసుకుంటారు. ఆయా జిల్లాల్లోని థియేటర్లల్లో సినిమాలు ఆడించేందుకు వారానికి ఇంతని నిర్ణయించిన అద్దె చెల్లిస్తారు. పెద్ద హీరోల సినిమాలకు ఈ విధానం అనువుగా ఉంటుంది. థియేటర్ల అద్దె కన్నా ఎక్కువ మొత్తమే వస్తుంది కాబట్టి వాటితో పంపిణీదారులకు,అటు థియేటర్ల యాజమానులకూ నష్టం ఉండదు. అంటే అద్దె విధానం వల్ల థియేటర్ల యాజమాన్యానికి నికరా దాయం వస్తుంది. సూపర్ హిట్ సినిమాకూ, ఫ్లాప్ సినిమాకూ థియేటర్ల యజమానులకు వచ్చే ఆదాయంలో మార్పేమీ ఉండదు. కానీ పర్సంటేజీ అలా కాదు. ఓ సూపర్ హిట్ సినిమా వస్తే, నిర్మాత రాబడిలో కొంత థియేటర్ యజమానికి పర్సంటేజీ రూపంలో లభిస్తుంది. ఉదాహరణకు అద్దె రూపంలో రూ. 1 లక్ష చెల్లించాల్సిన చోట, పర్సంటేజీ విధానం వల్ల రూ. 2 లక్షలు ఇవ్వాల్సి రావచ్చు. అయితే చిన్న సినిమాల విషయంలో మాత్రం థియేటర్ యాజమాన్యాలు మరోలా మాట్లాడతాయి. చిన్న సినిమాలు హిట్ అయితేనే డబ్బులొస్తాయి. 98 శాతం సినిమాలకు ఒకటి రెండు రోజులు కూడా 30 శాతం ప్రేక్షకులు రారు. అక్కడ మాత్రం తప్పనిసరిగా అద్దె విధానాన్నే అమలు చేస్తారు. అంటే సినిమా హిట్,



# ...కష్టాల్లో సినిమాలు

ఫ్లాప్‌తో నిమిత్తం లేకుండా తమ అద్దె మాత్రం తమకు ఇచ్చేయాలని డిమాండ్ చేస్తారు. పర్సంటేజీ విధానం కేవలం పెద్ద సినిమాలకే అమలు చేయాలని థియేటర్ల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. అంటే హిట్ సినిమా నుంచి దోచుకోవడానికి రెడీ అయిన లీజుదారులు, ఫ్లాప్ సినిమా బాధల్ని పంచుకోవడానికి మాత్రం ముందుకు రారు. ఒకవేళ చిన్న సినిమాను కూడా పర్సంటేజీ విధానంపై ఆడించాలంటే థియేటర్‌కు వాటా ఎక్కువ కావాలని డిమాండ్ చేశారంటున్నారు. కలక్షన్ రూపంలో వంద రూపాయలు వస్తే, అందులో 60 శాతం థియేటర్‌కి ఇచ్చేయాలంటున్నారు. మిగిలినదే పంపిణీదారుడికి వస్తుందన్నమాట. అయితే ఇది... రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 80 శాతం థియేటర్లను లీజుకు తీసుకున్న నలుగురు పెద్ద నిర్మాతలు థియేటర్ల యజమానులుగా చేస్తున్న డిమాండ్‌గా భావిస్తున్నారు.

**వాస్తవ పరిస్థితిని ఎందుకు గుర్తించరు?**

సినిమా థియేటర్లకు వచ్చేవారి సంఖ్య నానాటికి తగ్గిపోవడమే ఈ పరిస్థితికి కారణం. 1990 వరకు సినిమాలు హిట్, ఫ్లాప్ అనే తేడా లేకుండా అడేవి. థియేటర్ల రేట్లు కూడా అందుబాటులో ఉండేవి. ఫ్లాప్ సినిమా అంటే 4 వారాలు, హిట్ అంటే 50 రోజులు. సూపర్ హిట్ అంటే వంద రోజులు ఆడేవి. సెకండ్, థర్డ్ రిలీజ్‌లు కూడా వారం, రెండు వారాలు ఆడేవి. కాని ఓపెనింగ్స్ గురించి వచ్చిన ఆలోచన సినిమాల సామర్థ్యాన్ని తగ్గించి వేసింది. 2000 సంవత్సరం నుంచి సినిమాలపై సాంకేతిక రంగ ప్రభావం పెరిగినట్లు కనిపించినా జనాలకు మాత్రం సంతృప్తినివ్వలేదు. కథలు, సెంటిమెంటు పండించే అంశాలు తీసేసి కేవలం గ్రాఫిక్స్‌ను చొప్పించి జనాలను సంతృప్తిపరిచేందుకు దర్శకులు ప్రయత్నిస్తున్నారు. దానివల్ల ఓపెనింగ్స్ మాత్రమే వస్తున్నాయి. లాంగ్ రన్ ఆడటం లేదు. గ్రాఫిక్స్ కంపెనీలు, సౌండ్ ఇంజనీరింగ్ కంపెనీలకు అత్యధిక మొత్తం ఖర్చవుతుంది. దీనిపై ఆధారపడ్డ ఇతర రంగాలకు మేలు జరగడం లేదు.

**మల్టీప్లెక్సుల్లో దోపిడి**

స్థానిక థియేటర్లను లీజుకు తీసుకుని శాటిలైట్ సిస్టం, ఆధునిక సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేసుకున్న మల్టీప్లెక్స్ సంస్థలు వినియోగదారులను దోచుకోవడం ప్రారంభించాయి. ఈ థియేటర్లలోని క్యాంటీన్‌లలో అమ్మే పదార్థాల ధరలు కూడా అధికంగా ఉంటున్నాయి. సాధారణ క్లాస్ టిక్కెట్ ధర రూ.200ల నుంచి ఉంటుంది. రూ.20 లు విలువైన పాప్‌కార్న్‌కే రూ.150 వసూలు చేస్తున్నారని అంటున్నారు. కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే రూ.2 వేలు ఖర్చవుతుంది. ఈ నేపథ్యంలో సూపర్‌హిట్ అయితేనే వేటికైనా వస్తారు.

**1990 వరకు సినిమాలు హిట్, ఫ్లాప్ అనే తేడా లేకుండా ఆడేవి. థియేటర్ల రేట్లు కూడా అందుబాటులో ఉండేవి. ఫ్లాప్ సినిమా అంటే 4 వారాలు, హిట్ అంటే 50 రోజులు. సూపర్ హిట్ అంటే వంద రోజులు ఆడేవి. సెకండ్, థర్డ్ రిలీజ్‌లు కూడా వారం, రెండు వారాలు ఆడేవి.**

ఇప్పుడు కథాకథనం గల సినిమాలు తగ్గిపోయాయి. కేవలం హీరోల ఇమేజ్‌ను గ్రాఫిక్స్‌ను నమ్ముకుని మాత్రమే సినిమాలు తీస్తున్నారు. దాంతో ఒక ఏడాదిలో విడుదలైన సినిమాల్లో పది శాతం మించి ఆడటం లేదు. కథ, కథాగమనం సరిగా లేకుంటే ఎంతటి పెద్ద హీరో సినిమా అయినా, ఎంతటి గ్రాఫిక్స్ సినిమాఫ్లాఫ్ అవుతున్నాయి. రెండో రోజు నుంచే థియేటర్లు ఖాళీ అయిపోతున్నాయి. దానికితోడు హిట్ సినిమాలకు కూడా జనం వెళ్లడం లేదు. ఆ చిత్రాలు త్వరలో ఓటీటీల్లో వచ్చేయడం ఒక కారణమైతే. కొన్ని వెబ్‌సైట్లలో ఈ చిత్రాలు మరుసటి రోజు నుంచే క్వాలిటీతో దర్శనం ఇవ్వడం మరో కారణం. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా అందుబాటులోకి వస్తున్న సినిమాలను ఎవరు చూడకుండా ఉంటారు?

**ఇరు వర్గాల మధ్య చర్చలు**

థియేటర్ల బంద్ గొడవపై ఎగ్జిబ్యూటర్లు, నిర్మాతల మధ్య హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో చర్చలు జరిగాయి. 90 శాతం సినిమాలు ఫ్లాప్ అవుతున్న దృష్ట్యా థియేటర్ల యాజమాన్యం పర్సంటేజీల జోలికి రావద్దని నిర్మాతలు స్పష్టం చేశారు. అయితే నెలల తరబడి ఖాళీగా ఉంచుకుని తాము ఎలా థియేటర్లు నడపగలమని యాజమాన్యం పేర్కొంది. ఈ రెండు సమస్యల పరిష్కారానికి ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం సరైన మార్గంగా సీనియర్లు పేర్కొన్నారట. టికెట్ రేట్లను అందుబాటులో ఉంచాలని, థియేటర్లలో చిరుతిళ్లు, తినుబండారాల ధరలను తగ్గించాల్సిన అవసరం ఉందని కొందరు నిర్మాతలు గట్టిగా పట్టుబట్టారు. 'టికెట్ రేట్లు పెంచుకోవడానికి ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చారని ఇష్టానుసారం పెంచకూడదు. ఉదయం ఆటకు, సాధారణ రోజులకు టిక్కెట్ రేట్లు తగ్గించాలి. పార్కింగ్ ఫీజు తీసేయాలి. లేదా సగానికి తగ్గించాలి' అని కూడా సూచించారు. 'పైరసీ బెడద తగ్గించడానికి, మూవీరూల్జ్, బప్పం వంటి పైరసీ సైట్ల జోరు అరికట్టడానికి ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలని, 50 రోజుల తర్వాతే ఓటీటీలు విడుదల చేయాలని, చిన్న సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నప్పుడు పెద్ద హీరోల సినిమాల రీ రిలీజులను చేయరాదు. థియేటర్లో సినిమాలు లేనప్పుడు మాత్రమే రీ రిలీజులపై దృష్టి పెట్టాలి. పెద్ద హీరోలు సంవత్సరానికి కనీసం ఒక సినిమా అయినా చేసేలా చూడాలి. ఈ విషయంపై హీరోలందరిని సమావేశపరచి వారిని ఒప్పించాలి. సినిమా ప్రమోషన్ల విషయంలో హీరోలు, హీరోయిన్లు, మిగిలిన సాంకేతిక సిబ్బంది సహకరించాలి. ముఖ్యంగా నిర్మాతలపై భారం తగ్గాలి. హీరోలు పారితోషికాలు తగ్గించుకోవాలి. సినిమా హిట్టయి, మంచి లాభాలొస్తే అప్పుడు అందులో వాటా ఇవ్వొచ్చు' లాంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది సమస్యల పరిష్కారానికి ఓ కమిటీ కూడా వేయబోతున్నారని సమాచారం.



**తురగా నాగభూషణం**
**సీనియర్ జర్నలిస్ట్**



# పగులుతున్న సింహభాగం

మన దేశంలో పాకిస్తాన్ గూఢచారుల పుట్ట పగులుతోంది. ఇందులో ఇప్పటికే అరెస్టయిన వారిని విచారిస్తే పంజాబ్‌లో వేర్వేరు ప్రాంతాలకు చెందిన 50 మంది వెలుగులోకి వచ్చారు. అయితే వారి వివరాలను గోప్యంగా ఉంచిన పోలీసులు అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇదిలా ఉండగా పంజాబ్ పోలీసులు గూఢచర్యానికి పాల్పడుతున్నారనే అభియోగంపై అదియాన్ గ్రామానికి చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, చందు వడాలకు చెందిన కరణ్‌బిర్ సింగ్‌ను గురుదాస్‌పూర్‌లో అరెస్ట్ చేశారు. దీంతో ఒక్క పంజాబ్ రాష్ట్రంలో అరెస్టయిన వారి సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. వారి నుంచి మూడు మొబైల్ ఫోన్లను, .30 బోర్‌కు చెందిన ఎనిమిది తూటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు పాకిస్తాన్‌కు చెందిన ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ) ఆపరేటివ్‌లతో నేరుగా సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక విచారణలో తేలింది. వారిద్దరూ భారత సాయుధ బలగాలకు చెందిన సమాచారాన్ని ఐఎస్ఐకు చేరవేశారు.

ఇక 50 మంది వ్యక్తుల విషయానికి వస్తే నిఘా నీడలో ఉన్నవారిని ప్రశ్నించినట్టు అధికారులు తెలిపారు. అయితే గూఢచర్యం గురించి తమకే పాపం తెలియదని విచారణలో తెలిపారని చెప్పారు. సమగ్రమైన విచారణ జరిపిన తర్వాతనే వారికి క్లీన్ చిట్ ఇస్తామని పోలీసులు చెప్పారు. అరెస్టయిన అనుమానితులతో ఈ వ్యక్తులకు ఉన్న సంబంధంపై ఓ అంచనాకు రావడానికి పోలీసులు సాంకేతిక పరమైన, మానవ మేధస్సుతో కూడిన దర్యాప్తులను మొదలుపెట్టారు. అంతకు మునుపు మే 11న ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఒక అధికారికి సాయం అందించారనే అభియోగంపై 31 ఏళ్ల గుజాలా అనే మహిళను, ఆమె సహచరుడు యమీన్ మొహమ్మద్‌ను పంజాబ్ పోలీసులు మలేర్‌కోట్లలో అరెస్టు చేశారు. వీరిద్దరూ కూడా ఆ ప్రాంతంలో నడుస్తున్న అతి పెద్ద గూఢచర్య నెట్‌వర్క్‌లో భాగస్వాములని పోలీసులు తెలిపారు. వారు చెప్పినదాన్ని బట్టి గుజాలా న్యూఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఎహ్‌సాన్ ఉర్ రహీమ్ అలియాస్ దానిష్‌ను కలుసుకుంది. అతడికి వేగుగా మారిపోయింది. సైన్యానికి సంబంధించిన సమాచారాన్ని చేరవేసేది. బదులుగా డబ్బులు తీసుకునేది. గుజాలాకు డబ్బులు ఇవ్వాలని పాస్‌పోర్టు, వీసా ఏజెంటు యమీన్‌కు దానిష్ చెప్పాడు. ఆమె యమీన్ నుంచి రూ.10 వేలు, దానిష్ నుంచి నేరుగా రూ.20 వేలు అందుకుందని పోలీసులు తెలిపారు.

తప్పుడు పత్రాలతో అనర్హులైన వ్యక్తులకు సిమ్ కార్డులు జారీ చేసిన అభియోగంపై 28 ఏళ్ల సేల్స్ మ్యాన్ నీరజ్ కుమార్‌ను మే 12న అరెస్టు చేశారు. షాపూర్‌కుండీకి చెందిన మోహిత్ కుమార్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదుతో నీరజ్‌కుమార్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అతడు 2020లో నీరజ్ నుంచి ఒక సిమ్ కార్డు కొనుగోలు చేశాడు. అయితే నీరజ్ తన అనుమతి లేకుండానే తనకు చెందిన పత్రాలతో మరో సిమ్ కార్డు జారీ చేసిన సంగతిని మోహిత్ గుర్తించారు. కేసు దర్యాప్తు సందర్భంగా ఆ అనధీకృత సిమ్ కార్డు పాకిస్తాన్‌లో యాక్టివేట్ అయ్యింది. కేసు నమోదు కాగానే అది డీయాక్టివేట్ అయిపోయిందని తేలింది.

గత రెండేళ్లుగా బతిండా కంటోన్మెంట్ లోని ఒక దుకాణంలో టైలర్‌గా పనిచేస్తున్న ఉత్తరాఖండ్‌లో రూర్కీకి చెందిన రఖీబ్ ఖాన్‌ను పొరుగుదేశం తరఫున గూఢచర్యానికి పాల్పడుతున్నాడనే అభియోగంపై మే13న అరెస్టు చేశారు. కంటోన్మెంట్ అధికారులకు అతడి కార్యకలాపాలపై అనుమానం వచ్చింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రఖీబ్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫొరెన్సిక్ పరీక్షలకు పంపించారు. అతడు కంటోన్మెంట్ ప్రాంతంలోని దుకాణంలోనే ఉంటున్నాడు. ఇదే ప్రాంతం నుంచి ఇవే అభియోగాలపై బిహార్‌లో సమస్తిపూర్‌కు చెందిన సునీల్ కుమార్ అనే చర్మకారుని ఏప్రిల్ 29న అరెస్టు చేశారు. కుమార్ 2017 నుంచి బతిండా కంటోన్మెంట్‌లో పనిచేస్తున్నాడు. ధోబియానా బస్తీలో పదేళ్లుగా ఉంటున్నాడు. అతడి సోదరుడు, చిన్నాన్న కూడా అదే ప్రాంతంలో చర్మకారులుగా పనిచేస్తున్నారు. కుమార్ బ్యాంక్ స్టేట్‌మెంట్, ఆస్తి వివరాలను పరిశీలిస్తున్నామని, అతడి మొబైల్ ఫోన్‌ను ఫొరెన్సిక్ పరీక్షకు పంపించామని, దానికి సంబంధించిన నివేదిక రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఆర్మీ కంటోన్మెంట్లను, వైమానిక స్థావరాలను ఫోటోలు తీసి, వాటితో పాటుగా కీలకమైన వివరాలతో గూఢచర్యానికి పాల్పడ్డారనే అభియోగంపై పాలక్ షేర్ మసీ, సురేష్ మసీ అనే వ్యక్తులను మే 3న అమృతసర్‌లో అరెస్టు చేశారు. వారిద్దరికీ అమృతసర్ సెంట్రల్ జైల్‌లో ఖైదీ హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ పిట్టూ అలియాస్ హ్యాపీ ద్వారా ఐఎస్ఐతో కాంటాక్ట్ ఏర్పడింది. అంతేకాకుండా ఇద్దరు నిందితులకు ఐఎస్ఐ ఆపరేటివ్‌లతో నేరుగా సంబంధాలు ఉన్నాయని పోలీసులు విశ్వసిస్తున్నారు. వేర్వేరు

### జవాను సైతం..!

**సీఆర్‌పీఎఫ్ జవాను మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఏ) అధికారులు మే 26న ఢిల్లీలో అరెస్టు చేశారు. మోతీరామ్ 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులకు దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని అందించాడని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. పాకిస్తాన్ ఐఎస్ఐ వర్గాల నుంచి అతడికి వేర్వేరు మార్గాల్లో నిధులు అందేవని చెప్పారు. మోతీరామ్ జాట్ ఉగ్రదాడి జరగడానికి కొద్ది రోజుల ముందు పహెల్గావ్‌లో విధులు నిర్వర్తించాడని సమాచారం. నిందితుడుని పటియాలా హౌస్ కోర్టుల ప్రాంగణంలో ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుపరచగా కోర్టు అతడిని జూన్ 6వ తేదీ వరకు ఎన్ఐఏ కస్టడీకి పంపించింది.**

# గూఢచర్యం పుట్ట.. పంజాబ్‌దే..!






ప్రాంతాల్లో అరెస్టయిన వీరంతా కూడా ఐఎస్ఐతో టచ్‌లో ఉంటూ పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్‌లో సైనిక సాయుధ బలగాల కదలికలు, కీలక మైన వ్యూహాత్మక స్థావరాల సమాచారాన్ని శత్రువుకు చేరవేసేవారని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

**క్షీరసాగర మథనపు హాలాహలం.. గూఢచర్యం**

పాకిస్తాన్‌లో ఉగ్రవాద పీఠాలు తునాతునకలై పోయేలా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ క్షీరసాగర మథనాన్ని తలపించింది. భారత్ ధైర్యసాహసాలకు, త్రివిధ దళాల పాటవానికి యావత్ ప్రపంచం నివ్వెరపోయింది. ఇది పాల సముద్రాన్ని చిలకగా వచ్చిన అమృతమైతే దేశంలో పూటకొక చోటు నుంచి పుట్టుకొస్తున్న పాక్ గూఢచారులను హాలాహలంగా భావించాలి. గూఢచర్యం అభియోగంతో పదుల సంఖ్యలో యువతీ యువకుల అసలు స్వరూపం బైటపడింది. వారిలో యూట్యూబర్ నుంచి సామాన్యుల దాకా ఉన్నారు. వారంతా కూడా 20 నుంచి 40 సంవత్సరాలలోపు వయసున్నవారు కావడం గమనార్హం. వీరంతా సోషల్ మీడియా, నగదు ప్రలోభాలు, తప్పుడు హామీలు, మెస్సేజింగ్ యాప్‌లు, ఆఖరికి పాకిస్తాన్‌కు వ్యక్తిగత పర్యటనలతో ఐఎస్ఐ పన్నిన గూఢచర్యపు సాలెగూటిలో చిక్కుకున్నారు.

**మూడేళ్ల కారాగారవాసం నుంచి మరణ శిక్ష దాకా..**

గూఢచర్యం అంటే ఒక వ్యక్తి, సమూహం లేదా దేశం గురించి సమాచారాన్ని సేకరించడం. సాధారణంగా రాజకీయ లేదా సైనిక ప్రయోజనాల కోసమని గూఢచర్యానికి పాల్పడుతుంటారు. దీనిలో భాగంగా ప్రజా బాహుళ్యంలో లేని కీలకమైన సమాచారాన్ని పరాయి దేశాల్లోని తమ బాస్‌లకు అందిస్తుంటారు. ప్రభుత్వ ప్రణాళికలు, రక్షణ వ్యూహాలు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలు, పురోగతులు లాంటివి కీలకమైన సమాచారం కిందకు వస్తాయి. గూఢచర్యానికి పాల్పడటాన్ని తీవ్రమైన నేరంగా ఎందుకు పరిగణిస్తారంటే అది దేశ అంతర్గత భద్రతకు, సార్వభౌమత్వానికి ముప్పు కాబట్టి. దీనికి సంబంధించిన చట్టాల విషయానికి వస్తే.. 1923నాటి అధికారిక రహస్యాల చట్టం గూఢచర్యానికి వ్యతిరేకం. ఇది వలస రాజ్యాలకాలంనాటి చట్టం. గూఢచర్యాన్ని ఎదుర్కోవడానికి, జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన సమాచారం శత్రువుల చేతుల్లో పడకుండా ఉండటానికి ఈ చట్టాన్ని తీసుకొని వచ్చారు. ఈ చట్టం లక్ష్యం భారతదేశ ప్రయోజనాలకు భంగం కలిగించడానికి విదేశీ శక్తులు లేదా శత్రుదేశాలకు చెందిన ఏజెన్సీల చేతుల్లోకి కీలకమైన సమాచారం చేరకుండా ఉండటం. ఇది భారత పౌరులందరికీ వర్తిస్తుంది. గూఢచర్యం, అత్యంత రహస్యమైన ప్రభుత్వ సమాచారాన్ని అనధికారికంగా పంచుకోవడాన్ని నేరంగా పరిగణిస్తుంది. ఈ చట్టం పరిధిలోకి అధికారిక రహస్యాలు, కోడ్‌లు, పాస్‌వర్డ్‌లు, ప్రణాళికలు, ప్రభుత్వానికి మాత్రమే పరిమితమైన సమాచారాన్ని వక్రీకరిస్తూ ప్రసార మాధ్యమాల్లో ప్రచారం చేయడం వంటివి వస్తాయి. ఇవి భారత శిక్షా స్మృతి సెక్షన్లు 121, 121ఏ, 124 పరిధిలోకి వస్తాయి. ఈ సెక్షన్ల ప్రకారం ఎవరైనా గూఢచర్యానికి పాల్పడినట్టు నిరూపితమైతే అలాంటి వారికి జీవితఖైదు లేదా మరణశిక్ష పడే అవకాశముంది.

**ఇతర కీలకమైన సెక్షన్లు**

**సెక్షన్3:**

దేశానికి హాని కలిగించే ఉద్దేశ్యంతో నిషేధిత ప్రదేశాలు అంటే సైనిక స్థావరాలు, ఆయుధశాలలు వంటి వాటిని సమీపించడంలో, వాటిలోకి ప్రవేశించడం లేదా తనిఖీ చేయడం. శత్రు దేశానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగపడే స్కెచ్‌లు, ప్రణాళికలు లేదా నమూనాలను తయారు చేయడం. శత్రువుకు ప్రయోజనం చేకూర్చే రహస్య అధికారిక కోడ్‌లు, పాస్‌వర్డ్‌లు, పత్రాలు లేదా సమాచారాన్ని పొందడం, సేకరించడం, రికార్డ్ చేయడం, ప్రచురించడం లేదా కమ్యూనికేట్ చేయడం వంటి వాటికి శిక్షలను ఈ సెక్షన్ నిర్వచిస్తుంది. ఈ నేరాల క్రింద మూడేళ్ల జైలు నుంచి 14 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది.

**సెక్షన్ 5:**

అధికారంలో ఉన్నవారు లేదా ప్రభుత్వంతో సంబంధం ఉన్నవారు రహస్య సమాచారాన్ని అనధికార వ్యక్తులకు తెలియజేయడాన్ని ఈ సెక్షన్ వివరిస్తుంది. విదేశీ శక్తుల ప్రయోజనార్థం లేదా దేశ భద్రతకు హాని కలిగించే విధంగా అటువంటి సమాచారాన్ని ఉపయోగించడం, అధికారిక పత్రాలు లేదా సమాచారాన్ని కలిగి ఉండటాన్ని ఈ సెక్షన్ నేరంగా పరిగణిస్తుంది. ఇందుకు మూడు సంవత్సరాల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండవచ్చు.

**బీఎన్ఎస్ సెక్షన్ 152:**

ఈ సెక్షన్ ఉద్దేశ్యపూర్వకంగా పదాలు, సంకేతాలు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, ఆర్థిక మార్గాలు లేదా మరేదైనా పద్ధతి ద్వారా విభజన, సాయుధ తిరుగుబాటు లేదా విధ్వంసకరమైన కార్యకలాపాలకు ప్రేరేపించే లేదా ప్రేరేపించడానికి ప్రయత్నించే వ్యక్తులకు వర్తిస్తుంది. వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం లేదా దేశ సార్వభౌమత్వం, ఐక్యత లేదా సమగ్రతకు ప్రమాదం కలిగించేవారు ఈ సెక్షన్ కింద జరిమానాతో పాటు ఏడేళ్లకు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు అనుభవించాల్సి ఉంటుంది.

– జాగృతి డెస్క్

కథ

**"మీ అమ్మగారిని కొద్దిరోజులు మీ తమ్ముడి దగ్గరికి వెళ్లి ఉండమనండి. చాలారోజులుగా ఆవిడ ఇక్కడే ఉంటున్నారు" అంది కవిత భర్త వినోద్‌తో.**

**"ఇక్కడ ఉంటే మనకూ మంచిదేగా! అమ్మ నీకు ఎన్నో విధాలుగా సహాయం చేస్తుంది!"**

**"కానీ మనకు ఇంట్లో స్వాతంత్ర్యం ఉండాలిగా! హాయిగా బయటకు వెళ్లి తిరిగి రావాలని నాకు మాత్రం ఉండదా? ఇంట్లో కొద్దిరోజులైనా ప్రశాంతంగా ఉండాలని నాకు అనిపించదా?"**

**"అమ్మ ఉండటం వల్ల నీ ప్రశాంతతకు భంగం ఎందుకు కలుగుతుంది? తన పాటికి తన గదిలో చదువుకుంటూ ఉంటుంది. మనం బయటికి వెళ్లి తిరిగి వస్తూనే ఉన్నాము. నానిగాడిని ఇంట్లో వదలి వెళ్తే అమ్మ చూసుకుంటుంది. వాడితో హోంవర్క్ చేయిస్తుంది. ఇంటిని కనిపెట్టుకుని ఉంటుంది. అమ్మ ఉండటం వల్ల మనకు అన్నీ లాభాలే తప్ప కష్టాలేమున్నాయి?"**

"అలా కాదండీ. మనం ముగ్గురం కలసి ఉండాలి. ముగ్గురం మాత్రమే! కనీసం కొద్దిరోజులు. నేనేం ఆవిడని శాశ్వతంగా వెళ్లిపొమ్మనడం లేదు. పైగా ఆవిడని చూసుకోవలసిన బాధ్యత మీ తమ్ముడిమీద కూడా ఉంది కదా!"

"నేను కాదనడం లేదు. అమ్మ ఈ పూర్లో ఎన్నో ఏళ్లుగా ఉంటోంది కనుక ఆమెకు ఇక్కడ ఎంతోమంది స్నేహితులు ఉన్నారు. వాళ్లతో గుళ్లకు వెళ్లి వస్తుంది. అదే చెన్నైలో అమ్మకు ఎవరూ తెలియదు. అపార్ట్‌మెంట్లలో మనుషుల మధ్య స్నేహాలు ఏమాత్రం ఉంటాయో నీకు తెలుసు కదా! పైగా భాష సమస్య. ప్రమోద్, జనని...ఇద్దరూ ఉద్యోగస్తులే. వాళ్లు ఆఫీసు నుంచి తిరిగి వచ్చేవరకూ అమ్మ ఒంటరిగా ఉండాలి. అందుకే అమ్మ ఇక్కడ ఉండటానికే ఇష్టపడుతుంది."

"ఆవిడ ఇష్టానికి ఇచ్చినంత ప్రాధాన్యం నా ఇష్టానికి ఇవ్వరేం? నా ఇంట్లో నా ఇష్టం వచ్చినట్లు నేనుండటానికి నాకు అధికారం లేదా?"

"నీకు ఇష్టం వచ్చినట్లే నువ్వు ఉంటున్నావు కదా? నిన్ను ఇలాగే ప్రవర్తించమని ఎవరూ నిర్బంధించడం లేదు కదా?"



"నా బాధ మీకర్థం కాదు. సరితను చూసినప్పుడు, విద్యను చూసినప్పుడు వాళ్లలాగే నాకూ ఏ బాదరబందీ లేకుండా ఉండాలనిపిస్తుంది"

"సరితకు అత్తామామలు జీవించి లేరు గానీ తల్లితండ్రులున్నారు. వాళ్లను సరిత తమ్ముడు బాగా చూసుకుంటున్నాడు. విద్యకు అత్తామామలిద్దరూ ఇంకా అరవైల్లో ఉన్నారు కాబట్టి వారి ఊళ్లో ప్రశాంతంగా జీవిస్తున్నారు. మరో పదేళ్లు పోయాక వయసు ఉడిగి వాళ్లూ కొడుకు దగ్గరికి వస్తారేమో! కానీ అమ్మ -నాన్న పోయాక ఒంటరిదయ్యింది. మమ్మల్ని ప్రయోజకుల్ని చేయడం కోసం ఎంతో శ్రమించింది. ఇప్పుడు నేను అమ్మను బాగా చూసుకుని రుణం తీర్చుకోవాలి. అయినా తల్లి కొడుకు దగ్గర కాక ఇంకెక్కడుంటుంది?"

"ఆవిడ ప్రయోజకుల్ని చేసింది ఒక్కర్ని కాదు...ఇద్దర్ని!"

భార్య మాటల్లోని భావం అర్థమై "ఏ కొడుకు దగ్గరైనా కావల్సినన్ని రోజులు ఉండే స్వాతంత్ర్యం ఆమెకు మేమిచ్చాం" అన్నాడు వినోద్.

"అయితే మీ అమ్మగారిని మీ తమ్ముడింటికి పంపనంటున్నారు.. అంతేనా?"

"అంత అవసరమేముంది? ఇంకో విషయం. నాకు హాస్పిటల్ అంటేనే భయం. అమ్మకు నర్సుగా ఇరవై ఏళ్ల అనుభవం ఉంది.

నానిగాడికి జ్వరమో, జలుబో వస్తే తనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి మందులు తీసుకుని వస్తూంటుంది. అమ్మ వెళ్లిపోతే ఇలాంటివి నువ్వే చేసుకోవాలి కదా!"

"ఆ మాత్రం తెలివితేటలు నాకూ ఉన్నాయి లెండి. పైగా నేను మీలా హాస్పిటల్ అంటే భయపడను."

"సరే! అమ్మతో ఓ సారి మాట్లాడుతాను" ఇక వాదించే ఓపిక లేనట్టు అన్నాడు.

"మాట్లాడితే పోననే అంటుంది. ట్రైనుకు టికెట్ బుక్ చేసి చేతిలో పెట్టండి. చచ్చినట్లు వెళుతుంది."

**భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**



# వేదోష్మవ

**సి.ఎన్. చంద్రశేఖర్**



భార్య వాడిన భాష నచ్చక ఆమె వైపు కోపంగా చూశాడు వినోద్.

"అదే...తప్పనిసరిగా వెళుతుంది" అంది కవిత తన మాటను సరిదిద్దుకుంటూ.

ఈ వాదన వారిమధ్య మరో రెండు రోజులు కొనసాగింది.

* * *

"అమ్మా...ప్రమోద్ చాలా రోజులుగా నిన్ను తమ దగ్గరికి పంపమని అడుగుతున్నాడు. వెళ్లి వస్తావా?" తల్లిని అడిగాడు వినోద్.

"వెళ్లలేరా...ఎందుకో ఈ మధ్య ప్రయాణం చేసే ఓపిక ఉండటం లేదు" అంది ప్రమీల.

"నెల్లూరు నుంచి చెన్నై ఎంత దూరమమ్మా? నాలుగు గంటల్లో చేరిపోవూ! నీకు శనివారం ట్రైనుకి టికెట్ బుక్ చేశాను. ఓ సారి వెళ్లి వచ్చేయ్ అమ్మా!"

"అదేమిట్రా! నాకు చెప్పకుండా టికెట్ బుక్ చేశావా?" ఆశ్చర్యంగా చూస్తూ అంది ప్రమీల.

"అవునమ్మా...కవిత కూడా కొద్దిరోజులు విశ్రాంతి కావాలంటూంది'' చెప్పలేక చెబుతున్నట్లుంది అతని ముఖం.

దెబ్బతిన్నట్టు చూసింది ప్రమీల. ఆ చూపులు తట్టుకోలేక ముఖం క్రిందికి దించేశాడు వినోద్.

"అలాగే వెళ్తానురా" అంటూ తన గదిలోకి వెళ్లిపోయింది ప్రమీల. తర్వాత తను ట్రైన్ ఎక్కేవరకూ ఎవరితో మాట్లాడలేదు.

రైలు కదులుతున్నప్పుడు ఫ్లాట్‌ఫారంపై ఉన్న వినోద్ కిటికీ దగ్గరికి వచ్చి "నెలరోజులయ్యాక నేను వచ్చి నిన్ను ఇక్కడికి తీసుకొచ్చేస్తాలే అమ్మా!" అన్నాడు తల్లితో.

''అవసరం లేదురా. ఆరోజు మీరిద్దరూ మాట్లాడుకున్నది నేను విన్నాను. నీ భార్య మాట

విని నన్ను ఇంట్లోంచి పంపెయ్యాలని చూశావు చూడు. ఆరోజే నేను మానసికంగా చచ్చిపోయాను. కవిత అన్నట్లు 'చచ్చినట్లు ' వెళ్తున్నాను. ఇక చచ్చినా మీ ఇంటికి రాను. నేను చచ్చిపోయినా నన్ను చూడ్డానికి తనని రావొద్దని చెప్పు" దాదాపు ఏడుస్తూ అంది ప్రమీల.

కళ్లనీళ్లతో స్టేషన్ వెలుపలికి నడిచాడు వినోద్.

* * *

ప్రమీల భర్త కృష్ణయ్య ఓ గ్రెనైట్ ఫ్యాక్టరీలో మేనేజరుగా పనిచేసేవాడు. ఆ ఫ్యాక్టరీలో పనిచేసే ప్రమీలని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయంగా ఇద్దరూ తమ కుటుంబ సభ్యులతో గొడవపడి వారికి దూరమయ్యారు. పెళ్లయ్యాక పనికి వెళ్లడం మానేసింది ప్రమీల. భర్త సంపాదనను పొదుపుగా వాడుకుంటూ, ఇబ్బంది లేకుండా సంసారం సాగించింది. ఇద్దరు మగపిల్లలు పుట్టాక



ఓరోజు వినోద్ తల్లి దగ్గరికి పరుగెత్తుకొచ్చి "అమ్మా! నాన్న మాట్లాడటం లేదు" అన్నాడు. ఆందోళనగా భర్త దగ్గరికి వచ్చి చూసింది ప్రమీల. కృష్ణయ్య కళ్లు తెరచుకునే ఉన్నాడు కానీ మాట్లాడలేక పోతున్నాడు. వెంటనే పిల్లల్ని పక్కింట్లో వదలిపెట్టి అతన్ని హాస్పిటల్‌లో చేర్పించింది. జాండీస్ వచ్చిందని, తీసుకురావడంలో ఆలస్యం చేశారని, తమ వంతు ప్రయత్నం చేస్తామని డాక్టర్లు చెప్పారు.

ఉన్నంతలో గుట్టుగా బతుకుతూ, పిల్లల భవిష్యత్తు కోసం నెలనెలా కొంత డబ్బులు దాచిపెట్టసాగింది.

ఓ రోజు జ్వరమొస్తే ఫ్యాక్టరీకి లీవు పెట్టాడు కృష్ణయ్య. మెడికల్ షాపుకెళ్లి మందులు తెచ్చుకుని వేసుకున్నాడు. రెండు రోజులైనా జ్వరం తగ్గలేదు. ప్రమీల డాక్టర్ దగ్గరికి వెళ్దామంటే అతను వినలేదు.

ఓ రోజు వినోద్ తల్లి దగ్గరికి పరుగెత్తుకొచ్చి "అమ్మా! నాన్న మాట్లాడటం లేదు" అన్నాడు. ఆందోళనగా భర్త దగ్గరికి వచ్చి చూసింది ప్రమీల. కృష్ణయ్య కళ్లు తెరచుకునే ఉన్నాడు కానీ మాట్లాడలేక పోతున్నాడు. వెంటనే పిల్లల్ని పక్కింట్లో వదలిపెట్టి అతన్ని హాస్పిటల్‌లో చేర్పించింది. జాండీస్ వచ్చిందని, తీసుకురావడంలో ఆలస్యం చేశారని, తమ వంతు ప్రయత్నం చేస్తామని డాక్టర్లు చెప్పారు.

వారం రోజులు హాస్పిటల్‌లోనే గడిపింది ప్రమీల. పిల్లల్ని రెడీ చేసి, క్యారియర్లు ఇచ్చి, స్కూల్ దగ్గర దింపి, హాస్పిటల్‌కి వచ్చేసేది. సాయంత్రం పిల్లల్ని తీసుకుని హాస్పిటల్‌కే వచ్చేసి, అక్కడే వాళ్లతో హోంవర్క్ చేయించి, ఏదో ఒక దగ్గరున్న హోటల్ నుంచి టిఫిన్ తెచ్చి, వారికి తినిపించి, వాళ్లను తీసుకెళ్లి పక్కింట్లో వదిలేసి, హాస్పిటల్‌కి వచ్చి అక్కడే కృష్ణయ్య పక్కనే కూర్చుని, అట్లే నిదురపోయేది.

వారం తర్వాత కృష్ణయ్య పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లిపోయాడు. డాక్టర్లు అతని కళ్ల దగ్గర కాటన్, ముఖానికి ఆక్సిజన్ మాస్కులు ఉంచారు. అతని ముఖం రంగు కూడా మారింది. పిల్లలు తండ్రిని అలా చూస్తే జడుసుకుంటారని వారిని హాస్పిటల్‌కి తీసుకురావడం మానేసింది ప్రమీల. అయితే ఓ రోజు స్కూల్ నుంచి నేరుగా హాస్పిటల్‌కి వచ్చిన వినోద్ తండ్రిని చూసి భయపడి ఏడవడం మొదలుపెట్టాడు. తల్లి ఎంత సముదాయించినా అతని భయం తగ్గలేదు. అప్పట్నుంచీ హాస్పిటల్ అంటేనే జడుసుకోవడం మొదలుపెట్టాడు.

మరో రెండురోజుల తర్వాత కృష్ణయ్య మరణించాడు. ప్రమీల తను దాచుకున్న డబ్బులతో పాటు గ్రెనైట్ కంపెనీ వాళ్లు ఇచ్చిన డబ్బులతో హాస్పిటల్ బిల్లు చెల్లించింది. అక్కడి డాక్టర్ ఒకరు పెద్ద మనసుతో ఆమెను అక్కడే ఉద్యోగంలో చేరమని చెప్పడంతో నర్సుగా చేరింది. పిల్లల చదువులకు అక్కడి డాక్టర్లు కొద్దో గొప్పో సహాయం చేసేవారు. అక్కడికొచ్చి ఆరోగ్యం బాగుపడిన పేషంట్లు ఆమె సేవలకు మెచ్చి కొంత మొత్తం ఆమె చేతికిచ్చేవారు. ప్రభుత్వం అందించే సహాయాలు కూడా ఆమెకు ఉపయోగపడ్డాయి.

వినోద్‌కు గవర్నమెంట్ టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. రెండేళ్ల తర్వాత తన స్కూల్లోనే పనిచేస్తున్న కవితను తల్లి అనుమతితో పెళ్లి చేసుకున్నాడు.

ప్రమోద్ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం తెచ్చుకుని చెన్నై వెళ్లిపోయాడు. తల్లి అనుమతితో తన కొలీగ్ జననిని పెళ్లి చేసుకున్నాడు. కొడుకులకు పెళ్లిళ్లు అయిపోవడంతో ప్రమీల తన బాధ్యతలు తీరిపోయినట్లు భావించింది. ఇకపై ప్రశాంతంగా జీవించాలని అనుకుంది.

కవితకు మగబిడ్డ పుడితే మనవడిని చూసి పొంగిపోయింది ప్రమీల. పుట్టింట్లో కానుపు చేసుకుని అత్తారింటికి వచ్చిన కవితను, మనవణ్ణి జాగ్రత్తగా చూసుకుంటూ, తను నర్సుగా చేసింది కనుక తగిన సలహాలిస్తూ ఉండసాగింది. వీళ్లని చూసుకోవడం కోసం ఉద్యోగం కూడా మానేసింది.

* * *

వినోద్, కవితలు అపార్ట్‌మెంట్ కొనడం కోసం బ్యాంకులో లోన్ తీసుకున్నారు. ప్రమీలకు చాలా సంతోషం వేసింది. తన జీవితమంతా అద్దె ఇళ్లలో ...అదీ ఇరుకైన ఇళ్లలో ఇద్దరు పిల్లలతో గడిపింది. ఇప్పుడు వినోద్ స్వంతంగా, విశాలమైన ఇల్లు కట్టుకోవడం ఆమెకు ఆనందాన్నిచ్చింది.

కొత్త ఇంట్లో అల్మైరాలు, ఫర్నిచర్ చేయిస్తున్నప్పుడు ప్రమీల ఏదో సలహా ఇవ్వబోతే " అత్తయ్యా ...ఇది మా ఇల్లు. ఇందులో ఎక్కువ కాలం ఉండేది మేము. మా ఇష్టాల మేరకు మేము చేసుకుంటాం. మీరు ఇందులో దూరకండి" అంది కవిత.

నోట మాటరానట్టు నిలబడిపోయింది ప్రమీల. కళ్లనిండా నీళ్లు తిరిగాయి ఆమెకి. అటుపై ఆ ఇంటి విషయంలో ఆమె జోక్యం చేసుకోలేదు. గృహప్రవేశం రోజు కూడా కాస్త దూరంగానే ఉండిపోయింది.

కొత్త ఇంట్లోకి వచ్చాక వంటింట్లోకి వెళ్లబోతున్న ప్రమీలతో "అత్తయ్యా. ఇకపై టిఫిన్, వంట...అన్నీ నేనే చేస్తాను. మీరు హాయిగా విశ్రాంతి తీసుకోండి" అంది కవిత.

"నీకెందుకమ్మా శ్రమ? నేనున్నంతవరకూ చేస్తాను. తర్వాత నీకెటూ తప్పదు" అంది ప్రమీల నవ్వుతూ.

"వద్దు...వద్దు. నా ఇంట్లో నేను చేసుకోవడానికి నాకేం కష్టం లేదు. మీరు ఇటొచ్చేయండి" అంది.

ఈసారి ప్రమీల బాధపడలేదు. అవమానాలకు మనసును ముందే సిద్ధం చేసుకుంది కాబట్టి మౌనంగా అక్కడనుంచి వెళ్లిపోయింది. 'నానిగాడు చిన్నబిడ్డగా ఉన్నప్పుడు తన అవసరముండేది కాబట్టి తనతో ఒద్దికగా మసలుకుంది. వాడు స్కూలుకు వెళ్లడం మొదలుపెట్టగానే తన అవసరం తీరిపోయింది. తనని కరివేపాకులా వాడుకుని ఇప్పుడు పక్కకు పెట్టేసింది' అనుకుంది.

ఆరోజు నుంచీ కోడలు చేసి ఇస్తేనే ఆమెకు... కాఫీ అయినా, టిఫన్ అయినా, భోజనమైనా!

* * *

ఆ తర్వాత తనను బాధపెట్టే సంఘటనలు కొన్ని జరిగినా వాటిని చిన్నవిగా భావించి వదిలేసింది. కొడుకుతో కూడా చెప్పుకోలేదు. కానీ మొన్న తను ఇంటి నుంచి వెళ్లిపోవాలని కవిత పట్టుబట్టడం, దానికి కొడుకు మద్దతు పలకడం ఆమె జీర్ణించుకోలేక పోతూంది. "తను నెల్లూరుకు తిరిగి వెళ్లకూడదు' అనుకుంది. ఇంతలో ఆమెకు తను స్టేషన్లో కఠినంగా మాట్లాడినప్పుడు చిన్నబోయిన వినోద్ ముఖం గుర్తుకొచ్చింది. 'తను అలా అనవలసింది కాదు. పాపం... వాడెంత బాధపడుతున్నాడో? ఇంటికెళ్లాక

ఫోన్ చేసి వాడితో మాట్లాడాలి' అనుకుంది.

ఏదో పెద్ద స్టేషన్ వచ్చినట్లు కనిపించడంతో ఆలోచనల్లోంచి తేరుకుని, ట్రైను కిటికీలోంచి బయటికి చూసింది. ట్రైను– చెన్నై సెంట్రల్ చేరుకుందని అర్థమై సీట్లోంచి లేచి నిలబడింది.

* * *

కోవిడ్ మహమ్మారి విజృంభణతో దేశంలో లాక్‌డౌన్ విధించారు.

"కోవిడ్ పాజిటివ్" మొబైల్‌లో వచ్చిన టెస్ట్ రిజల్ట్ చూసి పాలిపోయిన ముఖంతో అన్నాడు వినోద్.

ఆ మాట వినగానే చటుక్కున దూరంగా జరిగింది కవిత. తర్వాత అల్మైరాలో ఉన్న మాస్కు తనొకటి ధరించి మరొకటి వినోద్ పక్కన పెట్టింది.

"నాకేం చేయాలో పాలుబోవడం లేదు. నేను అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూనే ఉన్నాను" అన్నాడు బాధగా.

"నా మాట విని మీరు వెంటనే హాస్పిటల్‌లో చేరండి. ఇంట్లో ఉంటే మా ఇద్దరికి కూడా వచ్చే ప్రమాదం ఉంది"

"అమ్మో..హాస్పిటల్ అన్న మాట వింటేనే నా గుండె జారిపోతూంది. నేను ఇక్కడే వేరే గదిలో ఉంటాను."

"వద్దండీ... మీరు ఇంట్లో ఉంటే నానిగాడు మీ దగ్గర రావాలని మారాం చేస్తాడు. వాడిని కట్టడి చేయడం కష్టం. ఓ నాలుగు రోజులు అక్కడ ఉన్నారంటే మళ్లీ ఇంటికి వచ్చేయవచ్చు."

కవిత చాలాసేపు నచ్చచెప్పాక హాస్పిటల్‌లో చేరడానికి అయిష్టంగానే ఒప్పుకున్నాడు వినోద్. తర్వాత "ఎందుకైనా మంచిది. మీరిద్దరూ కూడా పరీక్ష చేసుకోండి" అంటూ మొబైల్ చేతిలోకి తీసుకున్నాడు.

* * *

వారం రోజులు భర్త ఆరోగ్యం గురించి ఆందోళనతో గడిపింది కవిత. కోవిడ్ వ్యాధి కంటే కోవిడ్ వచ్చిందన్న భయంతోనే చాలామంది చనిపోతున్నారన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టుతూ ఉండటంతో ఆమె ఆందోళన మరింత పెరిగింది. హాస్పిటల్ అంటేనే హడలిపోయే భర్త అన్నిరోజులు హాస్పిటల్‌లో ఎలా ఉన్నాడో, అతని ప్రస్తుత పరిస్థితేంటో అర్థంకాక సతమతమవ సాగింది. హాస్పిటల్‌కి ఫోన్ చేస్తే ఎవరూ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు.

ఆ రోజు హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన వినోద్‌ని చూసి ఆనందపడ్డారు కవిత, నాని.

"మిమ్మల్ని తలవని క్షణం లేదు. మీరు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని అన్ని దేవుళ్లకూ మొక్కు కుంటున్నాను. వాళ్లు నా మొర విన్నారు" అంది కన్నీళ్లతో..

అలాగేనన్నటు తలూపి "ఈ సమయంలో అమ్మ

వారం రోజులు భర్త ఆరోగ్యం గురించి ఆందోళనతో గడిపింది కవిత. కోవిడ్ వ్యాధి కంటే కోవిడ్ వచ్చిందన్న భయంతోనే చాలామంది చనిపోతున్నారన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టుతూ ఉండటంతో ఆమె ఆందోళన మరింత పెరిగింది. హాస్పిటల్ అంటేనే హడలిపోయే భర్త అన్నిరోజులు హాస్పిటల్‌లో ఎలా ఉన్నాడో, అతని ప్రస్తుత పరిస్థితేంటో అర్థంకాక సతమతమవ సాగింది. హాస్పిటల్‌కి ఫోన్ చేస్తే ఎవరూ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు.



ఇంట్లో ఉంటే బాగుండేది. మనకు ధైర్యంగా ఉండేది" అన్నాడు వినోద్.

"భలేవారే! అసలే ఆవిడకి ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఎక్కువ. ఆవిడని ముందే చెన్నై పంపించి మనం మంచి పనే చేశాము. మీకు 'కోవిడ్ ' అని తెలియగానే తను చెన్నైకి పరుగెత్తి వెళ్లుండేవారు" అంది కవిత.

"పరుగెత్తి వెళ్లడం కాదు. ప్రమోద్‌కు నీవు విషయం చెప్పగానే అమ్మ నన్ను చూడటానికి పరుగెత్తుకుని వచ్చింది. 'దేవుళ్లు నా మొర విన్నారు' అన్నావు కదా. నీ మొర విన్నది దేవుళ్లు కాదు...మా అమ్మ. హాస్పిటల్ అంటే నాకు భయం కాబట్టి ధైర్యం చెప్పడానికి వచ్చింది. ప్రమోద్‌కు చెబితే ఒప్పుకోదని వాడికి చెప్పకుండా ఇక్కడికి వచ్చి తర్వాత ఫోన్ చేసి చెప్పింది.. పోలీసులకు కనపడకుండా పాలవ్యానులో దాక్కొని వచ్చింది. ఆమెని వార్డు లోపలికి పంపక పోవడంతో తన సర్వీస్ సర్టిఫికేట్స్ చూపించి నర్సుగా హాస్పిటల్‌లో చేరింది. నేనున్న వార్డులోనే డ్యూటీ వేయించుకుని నన్ను అనుక్షణం చూసుకుంది. అమ్మ సేవల వల్ల, పక్కనుండి ధైర్యం చెప్పడం వల్ల నేను ఇంత త్వరగా కోలుకుని ఇంటికి వచ్చాను"

నమ్మలేనట్లు చూసింది కవిత.

"అయితే నాకు నయమవగానే అమ్మకు కోవిడ్ సోకింది. నేనున్న బెడ్‌లోనే తనుంది ఇప్పుడు. నేను అక్కడే ఉండి అమ్మకు సేవలు చేస్తానన్నా హాస్పిటల్ వాళ్లు ఒప్పుకోలేదు" అన్నాడు బాధగా.

కవిత మనసు పశ్చాత్తాపంతో నిండిపోయింది. తనకు మాంగల్య భిక్ష పెట్టిన అత్తగారు ఆరోగ్యంగా తిరిగి రావాలని దేవుళ్లను ప్రార్థించసాగింది.

రెండు రోజుల తర్వాత సెల్ మోగితే కాల్ రిసీవ్ చేసుకుని స్పీకర్ ఆన్ చేశాడు.

"హలో.. వినోద్‌గారా? మీ అమ్మగారు కొద్దిసేపటి క్రితమే మరణించారు. అయితే మీరెవరూ ఇక్కడికి రాకండి. అన్ని కార్యక్రమాలూ హాస్పిటల్ వాళ్లే పూర్తి చేస్తారు."

భోరున ఏడుస్తూ కుప్పకూలిపోయాడు వినోద్. అతన్ని ఓదార్చడం మర్చిపోయి షాక్ తిన్నట్టు నిలబడిపోయింది కవిత. ★

**'కార్టూన్ పోటీ-2025'లో సాధారణ ప్రచురణకు ఎంపికైనది**






# వికసిత భారత్ 11 అడుగులు

మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల వ్యవధిలో సాహసోపేతమైన సంస్కరణలు, తిరుగులేని పాలనతో భారత్ అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించింది. తయారీ రంగం నుంచి జాతీయ భద్రత వరకు, డిజిటల్ రూపాంతీకరణ నుంచి సాంస్కృతిక పునరుద్ధరణ వరకు ఈ మైలురాళ్ల వంటి నిర్ణయాలు స్వావలంబన, సాధికారిత, ఐక్యతల దృక్పథాన్ని ప్రతిబింబించాయి. ఈ ప్రస్థానం భారత్ వృద్ధి చరిత్రపై చెరగని ముద్ర వేసిన 11 కీలకమైన అడుగులతో పరిపూర్ణతను సంతరించుకుంది.

**మేక్ ఇన్ ఇండియా**

మహత్తరమైన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం 2014లో ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమం లక్ష్యం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఉత్పాదక రంగంలో భారత్ అంతర్జాతీయ కేంద్రంగా మార్చడం, దేశంలో ఉత్పాదకతను ప్రోత్సహించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడం. ఇది నియంత్రణలను ఒక దారిలోకి తెచ్చింది. ఆవిష్కరణలకు పెద్ద పీట వేసింది. భారత్‌ను ప్రపంచంలో ఉత్పాదకతకు అత్యంత ఆకర్షణీయమైన రెండవ గమ్యస్థానంగా తీర్చిదిద్దింది. ఎలక్ట్రానిక్స్ లాంటి రంగాల్లో ఉత్పాదకత పెరిగింది. ఎగుమతులు వృద్ధి చెందాయి. కొత్తగా ఉద్యోగాలు పుట్టుకొచ్చాయి. స్వావలంబన, అంతర్జాతీయ పారిశ్రామిక విశ్వసనీయతలో ఎదుగుదలకు నిదర్శనం అన్నట్టుగా మేక్ ఇన్ ఇండియా కాస్త మేడ్ ఇన్ ఇండియాగా మారిపోయింది.

**పీఎం ముద్ర యోజన**

2015లో ప్రారంభమైన ఈ పథకం సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 లక్షల వరకు రుణాలను అవసరార్థులకు అందజేస్తోంది. 2025 తొలినాళ్లలోనే 52 కోట్ల రుణాల ద్వారా రూ.32.4 లక్షల కోట్లకు పైగా మొత్తాన్ని పంపిణీ చేసింది. లబ్ధిదారుల్లో మహిళల వాటా 68 శాతంగా ఉంది. సగానికి పైగా రుణాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలను ఆదుకున్నాయి. సగటు రుణ పరిమాణం పెరుగుదలతో ఈ పథకం ప్రజల్లో చిన్న వ్యాపారాలు చేసుకోవాలనుకునే ఆకాంక్షను ప్రతిబింబించింది. పీఎం ముద్ర యోజన కింద పెద్ద మొత్తంలో రుణాలు పంపిన రాష్ట్రాల జాబితాలో తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక అగ్రస్థానంలో నిలిచాయి.

**నోట్ల రద్దు**

మోదీ ప్రభుత్వం నవంబర్ 8, 2016న రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసింది. నల్లధనాన్ని, దొంగ నోట్లను, ఉగ్రవాదులకు నిధుల అందజేతను అరికట్టడానికి, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి మోదీ సర్కారు నోట్ల రద్దు నిర్ణయం తీసుకుంది. దీనివలన ఆదాయపన్ను రిటర్న్స్‌లో 24.7 శాతం వృద్ధి, అడ్వాన్స్ పన్ను వసూళ్లలో 41.8 శాతం వృద్ధి నమోదైంది. ఆపరేషన్ క్లీన్ మనీ 18 లక్షల అనుమానిత ఖాతాలను గుర్తించింది. పద్దుల్లో చూపని రూ.17,526 కోట్ల నగదును వెలికితీసింది. నోట్ల రద్దుతో డిజిటల్ చెల్లింపులు జోరందుకున్నాయి. బీహెచ్ఐఎం యాప్, యూపీఏ అండగా డెబిట్ కార్డు లావాదేవీలు ఒక్క ఏడాదిలోనే రూ.1.6 లక్షల కోట్ల నుంచి రూ.2.4 లక్షల కోట్లకు ఎగబాకాయి.

**వస్తు, సేవల పన్ను - జీఎస్టీ**

జులై 1, 2017న ప్రవేశపెట్టిన జీఎస్టీ ఏకీకృత వ్యవస్థతో అనేక పరోక్ష పన్నుల స్థానాన్ని భర్తీ చేసింది. ఇది పన్ను అవరోధాలను తొలగిం చింది. 2023-24 సంవత్సరానికి జీఎస్టీ వసూళ్లు 20.18 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

**డిజిటల్ ఇండియా, యూపీఐ**

బీహెచ్ఐఎం, ఆధార్, యూపీఏ భారత చెల్లింపుల వ్యవస్థలో విప్లవానికి దారి తీశాయి. 2024-25 సంవత్సరానికి యూపీఐ 173.6 బిలియన్ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. నెలకు రూ.22 లక్షల కోట్ల విలువైన లావాదేవీలను ప్రాసెస్ చేసింది.

**ఆయుష్మాన్ భారత్**

2018లో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ ప్రతీ కుటుంబానికి రూ.5 లక్షల హెల్త్ కవరేజీని అందిస్తోంది. మార్చి, 2025 నాటికి దేశవ్యాప్తంగా 36.9 కోట్లకుపైగా ఆయుష్మాన్ కార్డులను జారీ చేశారు.

**ఆర్టికల్ 370 రద్దు**

ఆగస్టు 5, 2019న ఆర్టికల్ 370ను రద్దు చేశారు. జమ్ముకశ్మీర్ ప్రత్యేక హోదాకు తెరపడింది. ఇండియన్ యూనియన్‌లో పూర్తిగా విలీనమైపోయింది.

**దేశ భద్రతకు యురి, బాలాకోట్, ఆపరేషన్ సిందూర్, బ్లాక్ ఫారెస్ట్**

పాకిస్తాన్ ప్రోద్బలంతో జరిగిన యురి దాడితో భారత్ 2016లో సర్జికల్ దాడులను, పుల్వామా ఉగ్రదాడి తర్వాత 2019లో బాలాకోట్ వైమానిక దాడులను, పెహల్గావ్ ఉగ్రదాడుల తర్వాత 2025లో ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. చత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా 10 వేల మంది సాయుధ బలగాలతో ఏప్రిల్ 21, 2025న ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ చేపట్టింది.

**ఆత్మనిర్భర్ భారత్**

దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా ఉత్పాదకతను పెంచాలనే లక్ష్యంతో కోవిడ్ తర్వాతి కాలంలో ఆరంభమైన ఆత్మనిర్భర్ భారత్‌తో 2014-2024 మధ్యకాలంలో రక్షణ రంగానికి చెందిన ఎగుమతులు రూ.4,312 కోట్ల నుంచి రూ.88,319 కోట్లకు ఎగబాకాయి.

**అగ్నిపథ్ పథకం**

జూన్, 2022లో ప్రారంభమైన అగ్నిపథ్ పథకం 17.5- 21 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువతను నాలుగేళ్ల కాలానికి అగ్నివీరులుగా నియమించుకుంటుంది.

**సాంస్కృతిక పునరుద్ధరణ**

మోదీ ప్రభుత్వం చేపట్టిన సాంస్కృతిక పునరుద్ధరణలో భాగంగా 2024లో అయోధ్యలో రామమందిరంలో మూలవిరాట్టుకు ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. కాశీ విశ్వనాథ్ ధామ్ వారణాసి దేవస్థానం రూపురేఖలను మార్చివేసింది. మహాకాల్ లోక్ కారిడార్ ఉజ్జయినీలో మహాకాలేశ్వర్ మందిరాన్ని పునరుద్ధరించింది. ఇంతే కాకుండా కాలగర్భంలో కలిసిపోయిన వాటిని వెలికితీసే పనిలో ఉంది.

– 'ఆర్గనైజర్' సౌజన్యంతో

# భారత్ లక్ష్యంగా పాక్ భుజం మీద చైనా తుపాకీ



పాకిస్తాన్ మతోన్మాదానికి, భారత్‌పై ఉగ్రదాడులకు చైనా ఆజ్యం పోస్తోంది. భారీ విధ్వంసానికి ఊతమిచ్చే ఆయుధాల తయారీకి సరుకులు సమకూరుస్తోంది. డ్రాగన్ తన అమ్ముల పొదిలో అణ్వాయుధాల సంఖ్యను, వాటి సామర్థ్యాన్ని పెంచుకుంటూనే ముష్కర దేశానికి అదే విషయంలో అన్నీ తానై వ్యవహరిస్తోంది. ప్రపంచ వేదికపై తనతో అన్ని విధాలుగా పోటీపడుతున్న భారత్ జోరుకు పగ్గాలు వేయడానికి తహతహలాడుతోంది. దక్షిణాసియా వ్యూహాత్మక చిత్రపటంపై క్లిష్టమైన త్రైపాక్షిక క్రియాశీలతకు తనకు నచ్చే రంగులను అద్దుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారత్ లక్ష్యంగా పాకిస్తాన్ భుజం మీద చైనా తుపాకీ పెట్టింది. ఇదెవరో దారినపోయే దానయ్య కాలక్షేపానికి చెప్పిన కబుర్లు కాదు. అమెరికా రక్షణ నిఘా ఏజెన్సీ – డీఐఏ తాజాగా విడుదల చేసిన ప్రపంచ ముప్పు వచ్చే అంశాలపై నివేదికలో వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం పాకిస్తాన్ భారత్‌ను అత్యంత ప్రమాదకారిగా భావిస్తోంది. కానీ భారత్ మాత్రం చైనాను తన ప్రథమ శత్రువుగా భావిస్తోంది. భారత్‌కు పాకిస్తాన్ విషయానికి వచ్చేసరికి అది భద్రతా సమస్య కన్నా ఎక్కువ. ఇరు దేశాల మధ్య గత మే నెల మధ్యకాలంలో సీమాంతర దాడులు జరిగినప్పటికీ చైనాను ప్రథమ శత్రువుగా చూస్తున్న భారత్ పాకిస్తాన్‌ను ఎలాగోలా దారికి తెచ్చుకోవచ్చునే ఆలోచనలో ఉంది. ఈ నివేదిక భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ భద్రతకు ఇచ్చే ప్రాధాన్యతలను వెల్లడించింది. అవి ప్రధానంగా అంతర్జాతీయ వేదికపై భారత్ నాయకత్వాన్ని ప్రదర్శించడంపైన, అన్ని విషయాల్లోనూ చైనాతో దీటుగా వ్యవహరించుకోవడం పైన, మిలిటరీ శక్తి, సామర్థ్యాలను పెంచుకోవడం పైనా దృష్టి పెడతాయి. ఏప్రిల్ చివర్లో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. అందుకు ప్రతిగా భారత్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై క్షిపణులతో దాడి చేసింది. దీంతో మే 7 నుంచి 10వ తేదీ వరకు ఉభయదేశాల సైనిక బలగాలు క్షిపణులు, డ్రోన్‌లు, శతఘ్నులతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. మే 10న ఇరుదేశాల సైనిక బలగాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి అని అమెరికా నివేదిక పేర్కొంది. చైనా కన్నా మిన్నగా అంతర్జాతీయ వేదికపై తన నాయకత్వ పాత్రను పెద్దది చేసుకోవడానికి, హిందూ సముద్రం ప్రాంతంలో ద్వైపాక్షిక రక్షణ భాగస్వామ్యులను కుదుర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడించింది. ఇండో–చైనా సరిహద్దు వివాదాన్ని కూడా అది ప్రస్తావించింది. ఇరుదేశాల సైనిక బలగాల మధ్య 2020లో ఘర్షణ జరిగినప్పటి నుంచి సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం అలాగే ఉన్నప్పటికీ కొంత మేరకు ఉద్రిక్తత తగ్గిందని పేర్కొంది.



రక్షణ రంగానికి వచ్చేసరికి భారత్ ఈ ఏడాది కూడా మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని కచ్చితంగా ప్రోత్సహిస్తుంది. దీనికి సంబంధించిన సరఫరా గొలుసులను మరింత విస్తరిస్తుంది. అణుశక్తి సామర్థ్యాన్ని సంతరించుకున్న అగ్ని–1 ప్రైమ్ మధ్య శ్రేణి బాలిస్టిక్ క్షిపణి, అగ్ని–5 బహుముఖ స్వతంత్ర లక్షిత పునఃప్రవేశ వాహనాన్ని పరీక్షించనుంది. భారత్ త్రివిధ దళాల్లో అణుశక్తిని బలోపేతం చేసుకోవడానికి, శత్రుదేశాల నుంచి ముంచుకొచ్చే ముప్పులను తిప్పికొట్టే సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అణుశక్తి ఆధారిత రెండవ జలాంతర్గామిని కూడా సాగర ప్రవేశం చేయిస్తుందని అమెరికా నివేదిక వెల్లడించింది.

పాకిస్తాన్ విషయానికి వస్తే.. పొరుగుదేశాలతో సీమాంతర ఘర్షణలు, తెహ్రీకే తాలిబన్ పాకిస్తాన్, బలోచ్ నేషనల్ మిలిటెంట్ల నుంచి పెరిగిపోతున్న దాడులు, అణ్వాయుధాల ఆధునీకరణకు అధిక ప్రాధాన్యతను ఇస్తోంది. పాకిస్తాన్ 2024లో ఏడాది పొడుగునా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా రోజువారి ఆపరేషన్లు చేపట్టినప్పటికీ అదే ఏడాది ఉగ్రవాదులు 2,500 మందికిపైగా ప్రజలను బలిగొన్నారని నివేదిక పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ దృష్ట్యా భారత్‌ను అత్యంత ప్రమాదకారిగా భావిస్తున్న పాకిస్తాన్ దానికి తగ్గట్టుగా తన సైన్యాన్ని ఆధునీకరించుకుంటూనే ఉంటుంది. పాకిస్తాన్ భారత్‌కు త్రివిధ దళాల పాటవం పరంగా ఉన్న అనుకూలతలను దృష్టిలో పెట్టుకొని యుద్ధానికి పనికివచ్చే అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోంది. ఆ దేశం ఇప్పటికే అభివృద్ధి చేసుకున్న అణ్వాయుధాలకు మరింత పదునుపెట్టే పనిలో ఉంది. తన దగ్గర ఉన్న అణుసామగ్రికి, న్యూక్లియర్ కమాండ్ అండ్ కంట్రోల్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి భారీ విధ్వంసానికి దారి తీసే ఆయుధాలకు(డబ్ల్యూఎండీ) అవసరమైన సామాగ్రిని తప్పనిసరిగా సంపాదించుకుంటుందని నివేదిక పేర్కొంది. పాకిస్తాన్ చైనా నుంచి ఆర్థికపరమైన, సైనికపరమైన సాయాన్ని పొందుతోంది. చైనాతో కలిసి అనేకసార్లు సైనిక విన్యాసాలు చేపట్టింది. పాక్ చేపట్టిన డబ్ల్యూఎండీ కార్యక్రమానికి అవసరమైన సామాగ్రిని, టెక్నాలజీని చైనా సరఫరాదారులు అందిస్తున్నారు. ఆ సరఫరాదారులు కొన్నిసార్లు వాటిని హాంగ్‌కాంగ్, సింగపూర్, టర్కీ, యూఏఈ గుండా సముద్ర మార్గంలో పాకిస్తాన్‌కు చేరవేస్తుంటారని అమెరికా నివేదిక వెల్లడించింది.

– జాగృతి డెస్క్



# జలాలిచ్చి పాక్‌కు జులు

***జలం జీవనం, జలం సర్వప్రాణినాం ఉద్భవితే,***
***జలం సర్వస్య మూలం, జలం సర్వమయం చ॥***

నీటి ప్రాముఖ్యం తెలియచేస్తుందీ శ్లోకం. మానవాళి మొత్తం నదీతీరాల వెంటే సాగుతోంది. నాగరికత, నగరాలూ వెలసి ఒక నూతన ప్రపంచానికి పునాది వేసినవి నదులే. భారతదేశానికి పేరు ఇచ్చింది కూడా సింధు ( ఇండస్ ) నది మాత్రమే. ఇండియాకు గుర్తింపు కూడా ఇండస్ నదులతోనే అని అర్థం అవుతుంది. మన జాతీయగీతంలో 'పంజాబ్, సింధు, గుజరాత, మరాఠా, వింధ్య, హిమాచల, యమునా, గంగా' అని మనం స్పష్టంగా పాడతాం. ఒక విధంగా మన జాతీయగీతం మన కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంది.

***సిన్ధుః జీవనదా శుభా, వహతి శక్తిమయం జలం।***
***పావనీ పుణ్యదా నిత్యం, రక్షతు భారతం సదా॥***

అంటే సింధు శక్తి సంపన్నం. సదా భారత్‌ను రక్షిస్తుంది అని అర్థం. పూర్వ కాలంలో సింధు నది పరాయి ఆక్రమణ దారులకు ఒక జల రక్షణ కవచంలాగా ఉండేది. సింధు నది, దాని ప్రభావం, భారత్ పాక్ మధ్య సంధికి లేదా పాకిస్తాన్ భారత్‌లో విలీనానికి ఎలా ఉపయోగపడుతుందో పరిశీలిద్దాం.

సింధు నదికి ప్రధానంగా ఆరు ఉపనదులు (ఇండస్, చీనాబ్, జీలమ్, రవి, బియాస్, సట్లెజ్). భారత భూభాగం హిమాలయాలలో మొదలయి భారత్‌లోని లద్దాక్, జమ్మూ, కశ్మీర్, హిమాచల్, పంజాబ్ మీదుగా, పాక్ ఆక్రమిత కశ్మీర్, గిల్గిట్, పాకిస్తాన్ లోని పంజాబ్, తర్వాత సింధు ప్రాంతంలో ప్రవహించి, అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రాంతమే ఇండస్ వాలీ నాగరికతకు, భారతదేశ పునాదికి మూలం.

**సింధు (ఇండస్) నదీజలాల సామర్థ్యం**

రుగ్వేదంలోని 10వ మండలంలో సింధునది గురించిన స్తోత్రం:

***త్వం సిన్ధో సరస్వతీ కుబేర ఇవ వాజినీ ।***
***అస్మే ధేహి శ్రవో బృహత్ ॥*** (సింధు సరస్వతీ లాంటి , కుబేరుని వంటి ధనవంతురాలివి.మాకు గొప్ప ఖ్యాతి, శౌర్యం ప్రసాదించు.)

ప్రతి ఏడాది హిమాలయాల నుండి సింధు నది ద్వారా దాదాపు 6700 -7700 (టీఎంసీ) జలాలు ప్రవహిస్తాయి.

అందులో దాదాపు 75% - 80% భారత్, పాక్ ఆక్రమిత కశ్మీర్ నుండి ఉత్పత్తి అవుతుంటే, పాకిస్తాన్‌లో కేవలం 20-25%, అది కూడా కేవలం రుతుపవనాల ఆధారిత వర్షాధారిత నీరు మాత్రమే ఉంది. ఉదాహరణకు మొత్తం గోదావరి, కృష్ణ నదుల నీటి ప్రవాహం కేవలం 6000 టీఎంసీ నీళ్లు. పెహల్గావ్ ఉదంతం తరువాత సింధు నదీ జలాల విషయంలో భారత్ పాక్ మధ్య ఉన్న ఒప్పందం వార్తలలోకి వచ్చింది.

**సింధు జలాల ఒప్పందం**

1) 1960 ప్రపంచ బ్యాంక్ మధ్య వర్తిత్వంతో భారత ప్రథమ ప్రధాని నెహ్రూ పాకిస్తాన్ అధ్యక్షుడు 'ఫెయిల్డ్' మార్షల్ ఆయూబ్ ఖాన్ కరాచీలో ఈ ఒప్పందం చేసుకున్నారు.
2) దీని ప్రకారం భారతదేశానికి 15%, పాకిస్తాన్‌కు 85% నీరు కేటాయించారు.
3) తూర్పు నదులు రవి, బియాస్, సట్లెజ్ భారత్‌కు, పడమర ఉన్న ఇండస్, చీనాబ్, జీలమ్ పాకిస్తాన్ దేశానికి దక్కాయి.
4) భారత పడమర నదులను కేవలం విద్యుదుత్పాదనకే ఉపయోగించాలి.
5) భారతదేశం తూర్పు నదులను వాడుకోకుండా 10 సంవత్సరాలు పాకిస్తాన్‌కు ఆటంకం లేకుండా నీళ్లు ఇవ్వాలి.
6) పాకిస్తాన్‌లో ఇండస్ నది మీద ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వలు కట్టుకోవడానికి భారతదేశం 62 మిలియన్ పౌండ్స్ విరాళంగా ఇవ్వాలి.
7) రెండు దేశాల మీద ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ ఒప్పందం కొనసాగాలి.
8) పాకిస్తాన్ అనుమతి లేకుండా ఇండియా ఇండస్ మీద ఎలాంటి ప్రాజెక్టు కట్టగూడదు.

**విస్మయం కల్గించే విషయం**

1) 1948 లో పాకిస్తాన్, పాకిస్తాన్ ప్రేరేపిత ట్రైబల్ ఆర్మీ కొంత జమ్ము, కశ్మీరు, గిల్గిట్ బాల్తిస్తాన్ ఆక్రమించుకున్నాయి
2) సమస్యను ఐక్యరాజ్యసమితికి తీసుకువెళ్లడంతో ఇంకా జటిలమైంది.
3) ఇండియా ఇండస్ పరివాహక ప్రాంతంలోని పై భాగానే ఉన్నాం కనుక, పాకిస్తాన్ భారత్ మీద ఆధారపడి ఉంది. అవసరం పాక్‌ది, ఇండియాది కాదు.
4) ముందుచూపు లేకుండా 75% పరివాహక ప్రాంతం భారత్‌లో ఉన్నప్పటికీ, నీటి మీద 85% హక్కు పాకిస్తాన్‌కు కల్పించడం హాస్యాస్పదం
5) అప్పుడు భారతదేశమే చిప్ప పట్టుకొని అనేక దేశాల దగ్గర "భవతి భిక్షాం దేహి" అని అడుక్కునే రోజులలో 62 మిలియన్ పౌండులు పాకిస్తాన్‌కు ఇండస్ నది మీద ( పాకిస్తాన్‌లో) ప్రాజెక్టులు కట్టుకోవడానికి విరాళంగా ఇచ్చిన ఘనత మన జవాహర్‌లాల్ నెహ్రూది. ఉదాహరణకు 62 మిలియన్ పౌండులకు 1960లో 154.42 మెట్రిక్ టన్నుల బంగారం వచ్చేది (అప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న మొత్తం బంగారం నిల్వ కేవలం 200-300 మెట్రిక్ టన్నులు). ఇప్పుడు ఉన్న ధర గ్రాము. రూ. 9606. ఆ ప్రకారం చూస్తే రూ. 1,46,899.75 కోట్లు(1.46 లక్షల కోట్లు) నెహ్రూ పాకిస్తాన్‌కు విరాళం ఇచ్చారు. ఇది మొత్తం 10 విడతలలో వెళ్లింది.

**పాకిస్తాన్ మీద సింధునది ప్రభావం**

90% వ్యవసాయం, 5.2 కోట్ల ఎకరాలకు సాగు నీరు, (గోధుమ, వరి, పత్తి, చెరుకు), టెక్స్‌టైల్ పరిశ్రమ (60% ఎగుమతుల వాటా), సిమెంట్, ఎరువుల తయారీ, 7000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, జీడీపీలో 30% వాటా, మత్స్య సంపద, 15 కోట్ల మందికి తాగునీరు సరఫరా, భూగర్భ జలాల పెంపు ఇవన్నీ సింధునది ద్వారానే జరగాలి. ఒక విధంగా చెప్పాలంటే మాయలఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్లు, పాకిస్తాన్ ఆయువుపట్టు సింధు జలాలలో ఉంది.

**భారత్-సింధు:** 1) 2.3 కోట్ల ఎకరాలకు (పంజాబ్, హిమాచల్, జమ్ము కశ్మీర్, రాజస్థాన్)కు నీటి సరఫరా. 4300 మెగావాట్ల హైడ్రో పవర్ ఉత్పత్తి. ఇండస్ జలాలలో కేవలం 15-20% మాత్రమే భారత్ వాడుకుంటుంది.

**సింధు జలాలు సంధికి దోహదపడవచ్చా?**

సింధు జలాలు చాల శక్తిమంతమైనవి. అందులో



# ం నేర్పిన జవాహర్‌లాల్



**సింధు సంధి ఎలా ఉండాలి? పాక్ ఆక్రమిక కశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్తాన్ భారత్‌లో విలీనానికి అంగీకరించడం, ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం. పాకిస్తాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణు సంస్థకు అప్పగించడం లేదా పాకిస్తాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తి స్థాయిలో అమలు చేయడం.**

దాదాపు 50,000 మెగావాట్ల విద్యుత్ దాగి ఉంది. అందుకే సింధు నది గురించి రుగ్వేదంలో

***నదీనాం శ్రేష్ఠా సింధురే గర్జతే ఇంద్రవత్ శుభా***
***సరస్వతీమపి త్యజ్య సింధుం వందే మహాజలమ్–***

అన్నారు. అంటే సింధు నది అత్యంత శ్రేష్ఠమైనది, ఇంద్రుడిలా యుద్ధంలో గర్జిస్తోంది, సరస్వతి కంటే తేజోవంతమైనది, ఈ మహత్తరమైన నదికి నేను నమస్కరిస్తున్నాను.

అందుకే సింధు నది సంధి విషయంలో శ్రీకృష్ణ రాయబారానికి మించిన ఆయుధం కాగలదు.

**భారత్ సింధు అభియాన్ మొదలు పెట్టాలి**

1) భారత్ సింధుజలాల పూర్తిగా వినియోగానికి యుద్ధ ప్రాతిపదికన సన్నాహాలు మొదలుపెట్టాలి. వియన్నా కన్వెన్షన్ ఆన్ ట్రీటీస్ (ఆర్టికల్ 60) ప్రకారం ఇండస్ ఒప్పందం రద్దు లేదా పునఃపరిశీలన అధికారం భారత్‌కు ఉంది. చీనాబ్, ఇండస్, జీలమ్ నదులపై భుర్సార్ డ్యామ్, ఉజ్ మల్టీ పర్పస్ డాం, సవాల్కోట్, జిస్పా, పాకాల కోట్, రాట్లే, కిరు డ్యాములు నిర్మాణం కూడా వెంటనే ప్రారంభించాలి. ఇండస్ మీద శయోక్, నుబ్రా గ్లాసియల్ కంట్రోల్ డ్యామ్ నిర్మాణం చేసి, నూతనంగా జమ్ము, కశ్మీర్, పంజాబ్, హరియాణా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో 2.5 కోట్ల ఎకరాల సాగు నీటి సరఫరాకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా ఇంటర్ బేసిన్ లింక్ క్యానల్స్, టన్నెల్స్ అవసరం.

2) జల విద్యుత్ కేంద్రాల నిర్మాణం అత్యల్ప ఖర్చుతో, సింధుజలాల నుండి దాదాపు 20,000 అదనపు మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. దానికి రాట్లే, పాకుల్ , కిరు, కీర్తయి, బూర్సుర్, క్వార్, సవాల్ కోట్, దుంకర్, తమాషా ప్రాజెక్టులను పూర్తి చేయాలి.

3) ఖర్చు ఎంత? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయటానికి దాదాపు రూ. 2.5 – 3.5 లక్షల కోట్లు అవుతుంది. భారత్ పాకిస్తాన్‌తో ఒక నెల యుద్ధం చేస్తే ప్రత్యక్ష, పరోక్ష ఖర్చు దాదాపు రూ. 5–8 లక్షల కోట్లు అయ్యేది.

**భారత్ సంపూర్ణ వినియోగం, పాక్ సమస్యలు**

1) 90% పాకిస్తాన్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తాగునీరు ఇండస్ నది మీద ఆధారపడి ఉంది. కాబట్టి సింధు జలం లేకుంటే తీవ్రమైన సాగు, తాగునీటి సమస్య ఉత్పన్నం కావడం తథ్యం.
2) పాకిస్తాన్‌లోని పంజాబ్, సింధు ప్రాంతం నీటి ఎద్దడితో ప్రాంతాల మధ్య పోరాటాలు మొదలు అవుతాయి.
3) 90% పాకిస్తాన్ సైన్యం పంజాబ్ ప్రాంతం వారు కాబట్టి, సైన్యం మీద పూర్తి వ్యతిరేకత మొదలవుతుంది.
4) పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్ప కూలిపోతుంది
5) అనివార్యంగా పాకిస్తాన్ భారతదేశాన్ని సంధికి ప్రాధేయ పడవలసిన అవసరం వస్తుంది.
6) పాకిస్తాన్‌లో పంజాబ్, సింధ్, బెలూచిస్తాన్, నార్త్ వెస్ట్ ఫ్రంట్‌ల మధ్య విభేధాలు, పాకిస్తాన్ నాలుగు ముక్కలుగా విడిపోయే అవకాశం.

**సంధి ఎలా ఉండాలి?**

1) పాక్ ఆక్రమిక కశ్మీరును భారత్‌లో శాంతి యుతంగా కలపటం. లేదా పాకిస్తాన్ భారత్‌లో విలీనానికి అంగీకరించడం.
2) ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం.
3) పాకిస్తాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణు సంస్థకు అప్పగించడం లేదా పాకిస్తాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తి స్థాయిలో అమలు చేయడం.

ఇందులో కచ్చితంగా సింధు నది జలాలు సంధికి లేదా పాకిస్తాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది. అది అమృతోత్సవం 2047, భారతదేశానికి స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలకు లేదా అంతకు ముందే జరిగే అవకాశం ఉంది. దానికి భారత్ ఆర్థికంగా ఇంకా బలపడాలి. అందుకు 140 కోట్ల భారతీయులు 'అఖండ భారత్' స్థాపనకు సింధు 'జలశక్తిని' సద్వినియోగం చేసుకోవాలి.




**డా. బూర నరసయ్య గౌడ్**
మాజీ ఎంపీ – భువనగిరి

తెలుగునాట ఒక ఊళ్లో ఏడాది కిందట
ఎనిమిదేళ్ల బాలికను బలాత్కరించాడు ఓ దుర్మార్గుడు!
ఫిర్యాదు చేసేందుకు ఆ బాధిత కుటుంబం పోలీసు ఠాణాకు వెళ్తే
'ఎలా తెలుసు? కళ్లు లేవు కదా!' అన్నారు అక్కడి అధికారులు!!
ఇందులో – పీడిత ఆ అమ్మాయి అయితే
పీడకుడు ఆ ఒక్కడు కాదు; ఆ అన్నవాళ్లతో కలిపి అంతా పీడకులే!

న్యాయం చేసేదెవరు? ధర్మం ఎటు పోయింది? చట్టం ఇంకెక్కడుంది? బాలలు అంటే బాలురు, బాలికలు.

జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా వారి కోసం ఉత్సవాలు. దిన, వార, పక్ష, మాస, వార్షికం పేరిట ఎన్నెన్నో నిర్వహణలు.

జూన్ నాలుగున : పీడిత బాలలను స్వేచ్ఛాఛత్రంలోకి తెచ్చే దినోత్సవం. అలా తెచ్చేదెవరు? ముక్కుపచ్చలారని పిల్లల జీవితాల్ని కర్కశంగా కబళించే హింసోన్మాదుల తాటతీసి ఊరి గుమ్మానికి కట్టే గండర గండ వ్యవస్థ ఎక్కడుంది?



# ఎంత పీడనకు

అదిలింపులు, బెదిరింపులు, నానా రకాల వేధింపులు, దాడులు, అత్యాచారాలు, ఆపై క్రూర హత్యలు!

కర్ణాటకలో ఈ మధ్య ఒక బాలిక మీద ముగ్గురు బాలురు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ నిందితుల్లో ఒకడు పోలీసు అధికారి కుమారుడు.

మరో ప్రాంతంలోని బస్టాండు ఆవరణలో ఓ దుండగుడు మానసిక అస్వస్థురాలిపైన లైంగిక దాడికి దిగాడు.

ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల సమీపంలో ఒక అమ్మాయిపై అత్యాచారం, గొంతు నులిమి చంపి, ఆ మృతదేహాన్ని నది దగ్గరికి తరలించి, తాడుతో రాయికి కట్టి, నీళ్లలోకి విసిరేశారు కరడు గట్టిన నేరగాళ్లు.

తెలంగాణలోని మహానగరంలో చదువుకునేందుకు నడిచి వెళ్తున్న బాలికను కొంతమంది పోకిరీలు అడ్డగించి దౌర్జన్యం చేశారు. బ్లేడ్‌లతో విరుచుకుపడిన వాళ్ల నుంచి ఏదోవిధంగా తప్పించుకున్న ఆమె పోలీసులకు సమాచారం అందించింది. ప్రాణాల్ని కాపాడుకుంది.

ఈ కొన్ని సంఘటనలు మనకు ఏం చెప్తున్నాయి?

సమాజంలో పీడన ఎన్నో విధాలు. ఇంటా బయటా ఆడపిల్లలకు రక్షణ కరవు. పీడించేవాళ్లలో పెద్ద వయస్కులు, కొందరు సాటి బాలురూ ఉంటు న్నారు. శారీరక, మానసిక వైకల్యమున్న బాలికల పరిస్థితి నానాటికీ దయనీయం. పీడన ఎక్కడ ఏ రూపంలో ఎదురవుతుందో కనీసం ఊహించలేక పోతున్నాం.

పోలీసుల్లో కొందరి తీరు పీడనను విస్తరింప చేస్తోంది. వాళ్ల ఉదాసీనం, లెక్కలేనితనం, స్పందన రాహిత్యం పీడితుల్ని మరింత హింసిస్తోంది.

నేరానికి తగిన శిక్షలు పడటమనేది ఎప్పుడో కానీ జరగని వైనం.

పగలూ, రాత్రీ అని లేకుండా, లోపలా వెలుపలా అని కాకుండా, నడి రోడ్డు మీదనే దురాగతాలకు దిగజారుతున్నారంటే – వాళ్లు మనిషి రూపమృగాలు. పరమ కఠోరంగా దండిస్తే తప్ప ఆ మదం అణగదు.

చట్టాలు తగినన్ని లేవా అంటే– ఉన్నాయి. ఉన్నవాటిని కఠినంగా అమలు చేసినా, పీడకుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది.

లైంగిక హింస నుంచి పిల్లలను కాపాడే చట్టం ఉంది. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ (పోక్సో). మన దేశంలో ఈ చట్టం చేసి ఇప్పటికి పుష్కరకాలం దాటింది.

బాల్య వివాహాలు తెచ్చే అనర్థాలు అనేకం. బాలికలకు పలు సందర్భాల్లో ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిలువరించడానికే దరిదాపు ఇరవైఏళ్ల కిందటి–బాల్య వివాహాల నిరోధక చట్టముంది.

పలు రూపాలు సంతరించుకున్న శిక్షాస్మృతి ఎలాగూ ఉంది మన దేశంలో. కొన్ని సెక్షన్లు ఇంకెంతో బలోపేతమయ్యాయి.

పని ప్రదేశాల్లో యువతులకు లైంగిక వేధింపులు ఎదురైనపుడు పరిరక్షణ కలిగించే చట్టం సరేసరి.

వీటితోడు ప్రత్యేక చట్టాలూ, నిబంధనలూ. ఫలానా నెంబరుకు ఫోన్‌చేస్తే తక్షణ స్పందన లభిస్తుందంటూ హెల్ప్‌లైన్లు.

ఇన్ని కట్టుదిట్టాలు ఉంటున్నప్పటికీ –

జాతీయస్థాయిన ఉన్న బ్యూరో (నేర గణాంకాల నమోదు సంస్థ) ప్రకారం ఒక్క ఏడాదిలోనే 1,62,449 కేసులు నమోదయ్యాయి.

అంతర్జాతీయంగా చూస్తే – ఐక్యరాజ్యసమితికి చెందిన సంస్థ లెక్కలు అనుసరించి దిగ్భ్రాంతికర వాస్తవాలు ఈ మధ్యనే బయటపడ్డాయి.

భారత్‌లో 10–14 నడుమ వయస్కుల్లో 10శాతం, 15–19 ఏళ్లలోపువారిలో 30శాతం ఆడపిల్లలు లైంగిక హింసకు గురవుతున్నారు.



సమాజంలో పీడన ఎన్నో విధాలు. ఇంటా బయటా ఆడపిల్లలకు రక్షణ కరవు. పీడించేవాళ్లలో పెద్ద వయస్కులు, కొందరు సాటి బాలురూ ఉంటు న్నారు. శారీరక, మానసిక వైకల్యమున్న బాలికల పరిస్థితి నానాటికీ దయనీయం. పీడన ఎక్కడ ఏ రూపంలో ఎదురవుతుందో కనీసం ఊహించలేక పోతున్నాం. పోలీసుల్లో కొందరి తీరు పీడనను విస్తరింప చేస్తోంది. వాళ్ల ఉదాసీనం, లెక్కలేనితనం, స్పందన రాహిత్యం పీడితుల్ని మరింత హింసిస్తోంది. నేరానికి తగిన శిక్షలు పడటమనేది ఎప్పుడో కానీ జరగని వైనం.



# అంత దండన

మొత్తం ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే – బాల్యంలో అత్యాచారం/ లైంగిక వేధింపుల బారిన పడిన అమ్మాయిల సంఖ్య లక్షల్లో. ఈ దారుణాలన్నీ మానవీయత అనే పదానికే పెను కళంకం తెస్తున్నాయని యునిసెఫ్ (ఆరంభంలో ఇది యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్. ఇప్పుడు స్థూలంగా 'బాలల అత్యవసర నిధి') నిరుడు తీవ్ర ఆందోళన ప్రకటించింది. పిల్లల సంరక్షణే తక్షణ లక్ష్యం కావాలని పిలుపునిచ్చింది అన్ని దేశాలకీ. చట్ట సంబంధ రక్షణ గురించి విశదీకరిస్తూ భారత చట్టాలను సవివరంగా ఉదాహరించింది.

స్వాతంత్ర్య అనంతరం నుంచి – 1956, 1961, 1971, 1984, 1986,1987,1997, 2005, 2013, 2018, 2022. ఈ సంవత్సరాల్లోని చట్టాలతోపాటు ప్రత్యేకించి మహిళా కమిషన్ ఏర్పాట్లు.

చట్ట నిబంధనలకు తోడు– ముందు జాగ్రత్త చర్యలతో పీడనను ఏ విధంగా నిరోధించవచ్చో యూరోపియన్ కమిషన్ విపులీకరించింది. పని ప్రదేశాల్లో హింస ఏ రూపంలో ఉన్నా అరికట్టేలా స్థానిక ఫిర్యాదు స్వీకరణ కమిటీలు కీలకపాత్ర వహిస్తాయంది.

భావోద్వేగపరంగానూ బాలికలను వేధించడం కొన్ని దేశాల్లో పరిపాటిగా మారింది. వారు అనుభవిస్తున్న వేదన, పడుతున్న పీడన నిజంగా అనూహ్యంగా ఉంటోంది!

యుద్ధ సమయాల్లో, అనంతర కాలంలో కూడా అధిక సంఖ్యలో బలవుతోంది పిల్లలే! యుద్ధ పీడిత ప్రదేశాల్లో ఎన్నెన్నో కారణాలతో కుటుంబాల నుంచి విడిపోవాల్సి వస్తోంది బాలికలు. సంఘర్షణలు, ప్రతీకార దాడులు, ఊహాతీత పరిణామాల మూలంగా ప్రధానంగా అమ్మాయిలు భవిష్యత్తును కోల్పోతున్నారని ఐరాస నివేదిక జూన్ నాలుగోతేదీన వెల్లడిచేసింది. అప్పటి నుంచీ సంవత్సరాల తరబడి ఏటా నిర్వర్తిస్తున్నారు ఈ విముక్త దినోత్సవాన్ని.

ఇదే తరుణంలో నాలుగు దశాబ్దాల నాటి లెబనాన్ యుద్ధాన్ని గుర్తుకు తెచ్చుకుందాం. అప్పట్లో పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్, ఇజ్రాయెల్ రక్షణ దళాలు భీకరంగా తలపడ్డాయి. అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిందీ, పీడనకు లోనైందీ అన్నెం పున్నెం తెలియని బాలలే! ఇది పెనువిషాదమంటూ జూన్ నాలుగునే తీర్మాన ప్రకటన చేసింది 'సమితి' సర్వప్రతినిధి సభ.

బాలలు, అందునా బాలికలకు సురక్షిత వాతావరణంలేని దేశాలు: పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నాం, చైనా, నైజీరియాలతోపాటు మరికొన్ని.

రెండో ప్రపంచ యుద్ధం అనంతర పరిణామాలనూ గమనిద్దాం. అది ముగిసి ఇప్పటికి దశాబ్దాలు దాటింది. అప్పట్లో వనితలు, ముఖ్యంగా బాలికలపైన ఎన్నెన్ని అఘాయిత్యాలు! కొన్ని దేశాల ఆక్రమిత ప్రాంతాల్లో పరమ ఘోరాలు జరిగిపోయాయి. మొత్తం సమాజ వ్యవస్థే ఛిన్నాభిన్నంగా తయారైంది ఆనాడు. 'సంక్షుభిత వాతావరణంలోని ఏ పిల్లలైనా భయంకర క్షోభతో తల్లడిల్లిపోతారు' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు నాడు యూనిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరీన్.

ఆసియా, ఆఫ్రికా, ఐరోపా, ఉత్తర అమెరికా, మరికొన్ని దేశాల్లో పరిస్థితులు హృదయవిదారకంగా తయారయ్యాయి. వాటి దీర్ఘకాలిక ప్రభావాలు ఇప్పటికీ మనసునంతటినీ పీల్చి పిప్పి చేస్తూనే ఉన్నాయి.

దశాబ్దాలు దాటినా, సంవత్సరాలు గడుస్తున్నా, రోజులు పరుగులు తీస్తున్నా పీడకుల లక్షణాలు అవే! నిరసన తీవ్రతలు మటుకు ఎప్పటికప్పుడు పెల్లుబుకుతున్నాయి.

దేశీయంగా ఉదాహరణ మరొకటి : అది రాజస్థాన్. ఆ సంవత్సరం 1992. పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే వందమంది అమ్మాయిలు సామూహిక అత్యాచారాలకు గురయ్యారన్న సమాచారం పెను సంచలనం రేపింది. అవి – వివిధ సందర్భాలు. ప్రతిస్పందించిన ప్రభుత్వ యంత్రాంగంలోని శాఖలన్నీ రంగంలోకి దిగాయి. ఆ కుటిల నేరగాళ్లను పట్టుకునేందుకు అంతటా గాలించాయి. న్యాయవ్యవస్థా తన పాత్రను పరిపోషించింది.



మొత్తాన్నే జల్లెడపట్టారు. దుండగులను కటకటాల వెనక్కి నెట్టారు. తొమ్మిదిమందికి అత్యంత కఠిన శిక్ష విధించారు. నేరగాళ్లలో ఒకడు ఆత్మహత్య చేసుకున్నాడు. మిగిలినవాళ్లమీద విచారణ సాగుతూ వస్తోంది. దండన ఎలా ఉండాలి? వెన్నులో అణువణువునూ వణికించాలి. న్యాయం ఎంత త్వరగా జరిగితే, పీడిత కుటుంబాలకు అంతటి ఊరట. పౌర సమాజం వేగంగా స్పందించి, సంబంధిత ప్రభుత్వ విభాగాలన్నీ జాలు విదిల్చి కదం తొక్కితే – ఎంతటి ఘోర నేరమైనా తుత్తునియలవు తుంది. ఆడపిల్లను ఏడిపించాలన్న ఊహ రావా లంటేనే వాడి గుండె దడదడలాడిపోతుంది. అటువంటి న్యాయం, ధర్మం, చట్టం కావాలి ఎప్పుడూ.

వెంటనే ఫిర్యాదు చేయగలిగిన మానసిక స్థైర్యం, సార్వత్రిక సహకారం ఎప్పటికీ అత్యవసరమే. సంఘటనకు స్పందన, న్యాయవిచారణ, శిక్షల విధింపు, సామాజిక బహిష్కరణలు ఎంత వేగం పుంజుకుంటే అంతగా ఊరట పొందగలుగుతుంది పీడిత హృదయం. కోరాల్సిందీ, వెంటనే ఆశించాల్సిందీ కేవల సానుభూతిని కాదు. కార్యాచరణ వ్యవస్థ బలవత్తరమైతేనే, ఎంతటి ఎటువంటి హింస అయినా అంతమవుతుంది. భద్రత ఉండాల్సింది చేతల్లో!

**ఉడికే నొసళ్లు**
**ఉరికే పిడికిళ్లు**
**తూగే ఆకాళ్లలో**
**మండుతుండే ఆ కళ్లలో**
**ఎన్నో తుపానులు!**

పీడిత ఆగ్రహిస్తే నేలనేలంతా కదిలిపోతుంది. పసితనం నిరసిస్తే దురాలోచన కుప్పకూలుతుంది. చివరికి మానవత్వమే గెలిచి తీరుతుంది.

బాల్యాన్ని కాపాడిల్సింది సమాజమే!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్




# మనకీ ఉంది విజ్ఞాన

**ఆం**ధ్ర వాఙ్మయంలో కథాకావ్యాలకు విశిష్ట స్థానం ఉంది. అవి నేటికాలంలో వచ్చిన విజ్ఞాన సర్వస్వాల వంటివి. మనో వికాసానికి, నిత్య జీవితానికవసరమైన వివిధ శాస్త్ర విషయాలను ఒక్కచోట కూర్చి విజ్ఞాన ప్రసారాన్ని చేయడానికి ఎంతో ఉపకరించిన గ్రంథాలు ఈ కథాకావ్యాలు. అలా వెలువడిన కావ్యాల్లో తలమానికం అయ్యలరాజు నారాయణామాత్యుల 'హంస వింశతి'. చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ మాటల్లో, హంస వింశతి 'శాస్త్రాన్ని శాస్త్రంగా చదువుకోదలచిన వారికోసం రాసినది.'

హంస వింశతి అక్షయ ప్రజా సాహిత్య నిక్షేపం. దీని కర్త అయ్యలరాజు నారాయణామాత్యుని గూర్చి ఆచార్య కె.వి.ఆర్.నరసింహం రామాభ్యుదయ పీఠికలో ప్రస్తావించారు. నారాయణామాత్యుని పూర్వులు నేటి కడప మండలంలోని ఒంటిమిట్టలో క్రీ॥శ॥ 1660 ప్రాంతంలో నివసించారని తెలియ చేశారు. అదే విషయాన్ని చరిత్రకారుడు నేలటూరి వెంకటరమణయ్య కూడా ధ్రువీకరించారు. బ్రౌన్ 1820లో హంస వింశతిలోని పలుకుబడులకు కొన్నిటికి 'అర్థము తెలియలేదు' అని రాశాడు.

హంస వింశతి తెలుగులో ఒక స్వతంత్ర కథా ప్రబంధం. ఈ జాతికి చెందిన కథాప్రబంధాలలో 'శుక సప్తతి' మొదటిది. 'హంస వింశతి' చివరిది. హంస వింశతి కథా ప్రయోజనం ఏమిటి? మొదట వీటిని పరమేశ్వరుడు సంతోషంగా పార్వతీదేవికి వినిపించాడట. వాటిలో చిత్ర విచిత్రమైన భామల చిత్తవృత్తి రహస్యం ఉంది. ఆ రహస్యం విప్పినప్పుడు పురోహితుడు విన్నాడు. కొలువుదీరిన పాలకుడు నలమహారాజు. ఈ కథలు హంస పక్షి చెప్పినవి.

హేమవతి ఉజ్జయినీ పట్టణంలోనే అందగత్తె. ఆమె వివాహిత. అయినా చిత్రభోగ మహారాజు కోరుకున్నాడు. భర్త విష్ణుదాసుడు దూర దేశం వెళ్లాడు. అదే అదనుగా ఆమె రాజు దగ్గరికి ప్రయాణం కట్టింది. కానీ పెంపుడు హంస పోనీయలేదు. పట్టి నిలిపి కథలు చెప్పింది. హేమవతి బయలుదేరడం, హంస కథ మొదలు పెట్టడం. తెల్లవారడం. ఇంతే. ఇదే ప్రవృత్తితో ఇరవై రాత్రులు గడిచాయి. అంటే హంస ఇరవై కథలు చెప్పింది. ఇరవై ఒకటో రోజు మగడింటికి వచ్చాడు. కథ కంచికి వెళ్లింది. భార్యాభర్తలు కలసి జీవించడమే ఫలశ్రుతి.

ఇన్ని కథలు విన్న హేమవతి చివరిగా 'పరపురుష సంగమంబిహపర సుఖదూరంబు' అన్నది. రాజుకు కూడా బుద్ధి వచ్చింది. అసలు ఈ భూమ్మీద అన్యకాంతలను కోరుకోకూడదు, కోరుకుంటే అది పాతకం అన్నాడు. కొందరు ప్రబుద్ధులు అసభ్య సాహిత్యమని ఆంగ్ల ప్రభువులకు జెప్పి 'హంస వింశతి'ని నిషేధింపజేశారు. మళ్లీ 1947లో రాహు పీడ తొలగి స్వతంత్ర వికాసం కలిగింది.

హంస వింశతి సమకాలీన జీవన విధానానికి అద్దం పట్టిన గ్రంథం. సామాజిక చిత్రణం, శాస్త్ర విషయాలేగాక దీనిలో సామాన్యమైన గడ్డిపేర్లు మొదలు జంతువులు, పక్షులు, పర్వతాలు, నదులు, కొండలు, పల్లెలు పట్టణాలు, క్రీడలు, వేదవేదాంగాల వరకూ గల వివిధ విషయాల పేర్లను పట్టికలుగా ఇచ్చి విజ్ఞానాన్ని రాశీభూతంగా ఈ కావ్యంలో కవి పోగుచేయడంతో ఇది విజ్ఞాన సర్వస్వ లక్షణాలు గల గ్రంథంగా కీర్తిగాంచింది.

హంస వింశతిలో నామమాత్రంగా ఉన్న శాస్త్రీయపదాలను ఒక క్రమపద్ధతిలో లక్ష్య లక్షణ సమన్వితంగా వివరించారు. ఉదాహరణకు నాట్యకళ అన్నదానిలో వివిధ నాట్య విధానాలు, శాస్త్రీయ, దేశీయ నాట్య పద్ధతులు వివరించారు. అలాగే గానకళలో సప్తస్వరాలు రాగతాళ భేదాలేకాక, ప్రాచ్య పాశ్చాత్య రీతులను సమన్వయం చేసి చూపారు. విద్యావర్గంలో అష్టభాషలు, అష్టాదశ పురాణాలు, అష్టాదశ సంహితలు, చతుష్షష్ఠి విద్యలు, ఛందస్సు, అలంకారాలు, యతులు, ప్రాసలు, వేదాలు, వేదాంగాలు, షట్చాస్త్రాలు, సూర్య సోమాది సిద్ధాంతాల వంటి అనేక విషయాలను చక్కగా వివరించారు. అంతేగాక వాద్యాలు, వాటి పేర్లు, తీరులు వంటి విషయాలను వివరించారు.

స్థావర జంగమాత్మకమైన ఈ విశ్వమంతా వికీర్ణమైయున్న విజ్ఞానాన్నంతటిని ఒక్క చోటకు చేర్చి ప్రజలకు పరిచయం చేయడమే విజ్ఞాన సర్వస్వాల ఆశయం. ఫ్రెంచ్ విజ్ఞాన సర్వస్వాల సంపాదకుల్లో ముఖ్యుడు డెన్నిస్ డిడిరో ఈ విధంగా వివరించాడు. "ప్రపంచ వీధుల్లో వికీర్ణమై పడియున్న విజ్ఞానాన్ని రాశి చేసి సమకాలికులకు పరిచయం చేయడమే కాక భావితరాల వారికి జ్ఞాన భాండాగారాన్ని అందించడము కూడా దీని (విజ్ఞాన సర్వస్వం) లక్ష్యమే" అన్నారు. 'విజ్ఞాన సర్వస్వం ప్రయోజనాత్మక సాహిత్యం. జీవితానికి ఆనందాన్ని కల్గించేందుకు ఇది ఆధార భూతమైంది' అని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం అభిప్రాయపడ్డారు.

గ్రీకు మహాతత్వవేత్త ప్లాటో శిష్యుడైన అరిస్టాటిల్, స్ప్యూ సెవస్ అనువారు మొదటి విజ్ఞాన సర్వస్వం తయారు చేసినట్లు తెలుస్తుంది. పాశ్చాత్య దేశాల్లో విజ్ఞాన సర్వస్వం అనదగిన మరో గ్రంథాన్ని ప్రాచీన గ్రీకుల్లో జూలియస్ సీజర్ సమకాలికునిగా చెప్పే మార్కస్ నిర్మించినది. ప్లినీ అనే మేధావి కృషి ఫలితంగా నేచురల్ హిస్టరీ అనే 37 సంపుటాల గ్రంథం వెలుగులోనికి వచ్చింది.

ఐరోపా ఖండంలో విజ్ఞాన సర్వస్వాల నిర్మాణా నికి కృషి జరుగుతున్న సమయంలోనే ఫ్రాన్స్‌లో ఫాదరీ బూవే నగరానికి చెందిన విన్సెంట్ క్రీ॥శ॥ 1190-1264 మధ్యకాలంలో



# సర్వస్వం–హంస వింశతి

"స్పెక్యులమ్ మాజెస్" అనే గ్రంథాన్ని సమకూర్చాడు. జర్మనీలో 1630లో ఆల్ స్టేట్ లాటిన్ భాషలో "ఎన్‌సైక్లోపీడియా" అనే పేరుతో వెలువరించిన గ్రంథం ఆధునిక విజ్ఞాన సర్వస్వాలకు మూలం.

ఇంగ్లీషులో అకారాది వర్ణక్రమంలో విజ్ఞాన సర్వస్వాలను నిర్మించడం 17వ శతాబ్దిలోనే ప్రారంభమైంది. జాన్ హారిస్ అనే ఆంగ్ల పండితుడు 1667–1719 ప్రాంతంలో 'కళలు ప్రకృతి శాస్త్రాల ఆంగ్ల విశ్వకోశం' అనే గ్రంథాన్ని ప్రకటించాడు. హారిస్‌కు సమకాలీన పండితుల రచనలు ఈ గ్రంథంలో ఉన్నాయి. ప్రముఖ శాస్త్రవేత్త న్యూటన్ 'ఆమ్లములు' అనే అంశంపై వ్యాసం రచించి దీనిలోనే ప్రకటించాడు. ఆ తరువాత ఇదే నమూనాలో ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా, ఎన్‌సైక్లో పీడియా అమెరికానా, ఫ్రెంచ్ విజ్ఞాన సర్వస్వం తయారైనాయి.

విజ్ఞాన సర్వస్వం లక్షణాలు గల హంస వింశతిలో నిఘంటు లక్షణాలు కూడా ఉన్నాయి. నిఘంటువులు శబ్దజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు దోహదం చేసే గ్రంథాలు. శబ్దజ్ఞానం కూడా విజ్ఞాన సర్వస్వ లక్షణాలలో ఒకటి.

హంస వింశతిలోని పదజాలాన్ని గురించి కందుకూరి బాలప్రసాద్ భూపాలుడు అభిప్రాయం, 'అయ్యలరాజు నారాయణ కవికి పద సంపద మెండు, సాధారణంగా వ్యాపారములకును, కృషులకును సంబంధించిన వ్యవహార పదములను ఈతని వలె చేర్చి పట్టికలుగా నొనర్చిన కవి మరియొకడు లేడు అన్య దేశ్య పదములను కూడా ఇతడు పుష్కలంగా వాడియున్నాడు" అన్నారు.

15వ రాత్రి కథ రెడ్లు, వారి వ్యవసాయం, వారు పండించే రకరకాల పంటలు, వడ్ల పేర్లు దాదాపు 200 రకాలు ఇచ్చారు. చిరుధాన్యాలు – 127 రకాలు, కూరగాయలు 129 రకాలు, దుంపకూరలు, 131 రకాలు, ఆకుకూరలు 132 రకాలు, పశుగ్రాసాలు దాదాపు 200 రకాల వరకూ చెప్పాడు. వినోదాలు – వేడుకల్లో కోడి పందాలు – వాటి రకాలు, కోడిపుంజుల పేర్లు – 214, విజయ సమయాలు గురించి వివరించాడు.

16వ రాత్రి కథ బెస్తల గురించి. దానిలో 187 రకాల చేపల పేర్లు, 186 రకాల జలచరాలు, చేపలు పట్టే వలలు రకాలు, చేపల వేటకు అనువుగా ఉండే సమయం వివరించాడు.

హంస వింశతి ప్రధానంగా కథా ప్రబంధం. కాబట్టి అన్ని వస్తువుల్ని, పదార్థాలని లేదా ప్రదేశాల్ని కావ్యంలో వర్ణించేందుకు వీలుండదు. ప్రతీ విషయాన్ని వర్ణిస్తూ పోతే కావ్య లక్షణానికి భంగం కలిగే ప్రమాదమూ లేకపోలేదు. అందుకనే కవి ఆనాటి జన జీవన విధానానికి మూల భూతాలైన సాంఘికాది విషయాలను అవకాశమున్నంత వరకు ఇచ్చి మిగిలిన శాస్త్రాలన్నింటిని పట్టికలుగా తయారుచేసి ఇచ్చాడు.

హంస వింశతి అంటే బ్రౌన్‌కు చాలా ఇష్టమని అంటారు. అందుకే బ్రౌన్ 1845లో హంస వింసతిని ఒక శుద్ధ వ్రాతప్రతిని తయారు చేశాడు (Vol.I. I.D. No.912). హంస వింశతిలోని పదాలన్నీ ఏర్చి, కూర్చి హంస వింశతి సూచకలను తయారు చేశాడు. ఈ గ్రంథాలన్నీ మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో ఉన్నాయి. పరిష్కర్తలెవ్వరూ అంతగా పట్టించుకోలేదేమో అనిపిస్తుంది. దీనికి కారణం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం 'హంసవింశతి', 'తారాశశాంకం' వంటి రచనలను శృంగార ప్రబంధాల పేరుతో 1911లో నిషేధించింది. 36 సంవత్సరాల తరువాత 1947లో టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక వీటిపై నిషేధాజ్ఞలు ఉపసంహరించిన తరువాత హంస వింశతి వెలుగులోనికి వచ్చింది. హంస వింశతి కథా ప్రబంధంగా పేరు పడిపోయింది కనుక, దీనిని ప్రచురించిన పరిష్కర్తలు కూడా కథ అనే దృష్టితోనే చూశారు. కానీ దీనిలో రాశీభూతంగా ఉండే విజ్ఞాన విషయాలకు సంబంధించిన పదాల జోలికంతగా పోలేదు.

ఉదాహరణకు కోడి పందాల గురించి రాస్తూ 5 జాతుల కోడిపుంజులు– డేగ, నెమలి, పింగళి, కోడిడేగ, కాకి. ఈ జాతులకు ఆయా సమయాల్లో ప్రాప్తించే భోగాలు 1. రాజ్యం 2. భోజనం 3, గమనం 4. నిద్ర 5. మరణం గురించి వివరించాడు కవి.

***తే॥ డేగ, నెమలి, పింగళి, కోడిడేగ, కాకి***
***వన్నెలైదింటి కిరులందు వన్నెలందు***
***రాజ్య భోజన గమన నిద్రా మరణము***
***లను విచారించి యువజాతులను వచించి***

(హంస వింశతి, 3వ సంపుటి–213వ పద్యం)

కోడిపందాలు చీకటి పందాలని, వెన్నెల పందాలని రెండు రకాలు (కృష్ణ పక్షం– శుక్ల పక్షం). ఏ రంగు కోడి ఎప్పుడు విజయం సాధిస్తుందో చెప్పాడు. అయితే పల్లెటూళ్లల్లో జానపదుల ఆచార వ్యవహారాలు వారి జీవన విధానంతో పరిచయముంటే తప్ప ఈ ప్రబంధాన్ని అంత సులువుగా పరిష్కరింప జాలరు. ఈ విజ్ఞాన ప్రబంధాన్ని పరిష్కరించి చక్కని ప్రతిని తయారు చేస్తే అది ఆంధ్రులకు మహోపకారమే అవుతుంది.

**మూలం:**


1. హంస వింశతి : అయ్యలరాజు నారాయణా మాత్య ప్రణీతము : పరిష్కర్త – సి.వి.సుబ్బన్న అవధాని పీఠిక పేజీ – IV TO XVI

2. హంస వింశతి : విజ్ఞాన సర్వస్వం ప్రథమ సంపుటం – డా॥ జి. వెంకటరత్నం పరిశోధనా గ్రంథం, పేజి. 35, 64, 67టు 80.



Telugu Classics Popular Edition Series

హంస వింశతి

అయ్యలరాజు నారాయణామాత్య ప్రణీతము

పరిష్కర్త :
సి. వి. సుబ్బన్న శతావధాని

ప్రచురణ :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు-500 004.




**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు




**అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పదునైన ఆయుధాలు, మన త్రివిధ దళాల అత్యాధునిక శిక్షణ, అంకితభావం అన్నీ కలసి నేడు భరతమాతను నాలుగవ అత్యంత శక్తిమంతమైన దేశంగా సగర్వంగా నిలిపాయి. పటిష్టమైన త్రివిధ సాయుధాల దళాలు మన స్వంతం. భారత మిలటరీలో 1.45 మిలియన్ల ఆక్టివ్ సైనికులు, 1.15 మిలియన్ల రిజర్వ్ రక్షణ బలగాలు, 2,229 ఏయిర్ క్రాఫ్టులు, 4,201 యుద్ధ ట్యాంకులు, స్వదేశీ తేజస్/అర్జున్ లాంటి 'మేక్ ఇన్ ఇండియా' ట్యాంకులతో కూడిన ఆయుధ సంపత్తి, నిరంతరం దేశ రక్షణలో సిద్ధంగా ఉన్నాయి, భారతావనిని అభేద్యమైన దేశంగా నిలుపుతున్నాయి. అయినా కొన్ని పరిస్థితులను అనువుగా చేసుకుని పాకిస్తాన్ ఇస్లామిక్ ఉగ్రవాదంతో భారత్‌ను నాలుగున్నర దశాబ్దాలుగా ఇరకాటంలోకి నెడుతున్నది.**

“గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్-2025” ప్రకారం, 145 దేశాల మిలటరీ పవర్ ఆధార జాబితాలో భారత్‌ది 4వ స్థానంగా నిర్ణయించారు. రక్షణశాఖలో సుశిక్షితులైన త్రివిధ బలగాల సంఖ్య, అణ్వాయుధ సామర్థ్యం, స్వదేశీ ఆయుధ పరిజ్ఞానం, అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, దేశ ఆర్థిక పరిస్థితి, సహజ భౌగోళిక స్థానం, రక్షణశాఖ బడ్జెట్, లాజిస్టిక్స్ అండ్ ఇండస్ట్రియల్ సామర్థ్యం, అందుబాటులో ఉన్న విలువైన సహజ వనరులు లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్-2025ను రూపొందించారు. నేడు అమెరికా, రష్యా, చైనా తర్వాత 4వ అత్యంత బలమైన భద్రతా వ్యవస్థగా మన భారత్ నిలువగా సౌత్ కొరియా, యూకె, ఫ్రాన్స్, జపాన్, టర్కీ, ఇటలీ దేశాలు తొలి 10 స్థానాలను ఆక్రమించాయి. ఈ జాబితాలో పాకిస్తాన్ 12వ స్థానంలో ఉన్నది.

అతి తక్కువ మిలటరీ సగటు వయసు కలిగిన దేశంగా భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత బలమైన ఆర్మీ, దేశ అధిక జనాభా, సాయుధ వాహనాలు, రహదారులు, బొగ్గు ఉత్పత్తి, లేబర్ ఫోర్స్ లాంటి వనరులు అత్యధికంగా కలిగిన 2వ దేశంగా భారత్ నిలబడింది. అత్యంత శక్తిమంతమైన రక్షణ వ్యవస్థ కలిగిన 4వ దేశంగా భారత్ ధైర్యంగా నిలబడింది. మొబైల్ ఆర్టిలరీ ఫీల్డ్ గన్స్, నావల్ ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఫ్లీట్ బలం, పర్చేజ్ పవర్ పారిటీల్లో 3వ స్థానంలో భారత్ నిలుస్తున్నది. మొత్తం మిలటరీ ఏయిర్ క్రాఫ్టులు, ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, ట్రాన్స్‌పోర్ట్ ఏయిర్ క్రాఫ్టులు, హెలీకాప్టర్లు, నావల్ వార్‌షిప్ డిస్ట్రాయర్లు, టోటల్ రైల్వే కవరేజ్, డిఫెన్స్ బడ్జెట్ రంగాల్లో ప్రపంచ దేశాల్లో 4వ స్థానంలో ఉన్నది మన భారత్.

భారత ఆర్మీలో 21 లక్షల సైనికులు/సిబ్బంది, ఏయిర్ ఫోర్స్‌లో 2 లక్షలు, నావికా దళంలో 1.42 లక్షల సైనికులు ఉన్నారు. ఈ త్రివిధ దళాలకు తోడుగా బలమైన పారామిలటరీ బలగాలు కూడా ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. భారత అమ్ముల పొదిలో 5000 కిమీ రేంజ్ కలిగిన ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మెయిల్స్, సబ్-మెరైన్ బాలిస్టిక్ మెసైల్స్, ఏయిర్-లాంచ్ క్రూజ్ మెసైల్స్, అత్యంత బలమైన అగ్ని-5 మిసైల్స్ లాంటివి మన దేశ రక్షణ బలాన్ని ఇనుమడింప చేస్తున్నాయి. క్షిపణి వ్యవస్థలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మిసైల్స్, 5వ తరం అస్త్రా ఏయిర్-టు-ఏయిర్ మిసైల్స్, మీడియం రేంజ్ సర్ఫేస్-టు-ఏయిర్ ఆకాష్ మెయిల్స్ లాంటివి భారత రక్షణ శక్తిని మరింత పెంచుతున్నాయి. మన వైమానిక దళంలో ఏయిర్-టు-ఏయిర్/ఏయిర్-టు-సర్ఫేస్ సుఖోయ్ ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, 300 కిమీ రేంజ్ కలిగిన రఫేల్ ఫైటర్ జెట్లు మన వైమానిక భద్రతకు రక్షణ కల్పిస్తున్నాయి.

భారత నావికా దళంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్, ఐఎన్ఎస్ కోల్‌కతా డిస్ట్రాయర్, అత్యాధునిక హెవీ వెయిట్ వరుణాస్త్ర టార్పెడో లాంటివి నావికాదళం చేతుల్లో ఉన్నాయి. మన భూతల యుద్ధ క్షేత్రంలో అర్జున్ బ్యాటిల్ ట్యాంకులు, పినాకా రాకెట్ లాంచర్లు, ధనుష్ ఆర్టిలరీ హెవిడ్జర్, అడ్వాన్స్‌డ్ టోవుడ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్స్, నాగ్ మెసైల్ క్యారియర్, పి-8ఐ నెప్ట్యూన్, టి-90ఎస్ భీష్మా, ఫాల్కన్ ఎవాక్స్ హెచ్చరిక వ్యవస్థ, ఐఎన్ఎస్ చక్రా లాంటివి మన త్రివిధ దళాల శక్తిని మరింతగా పెంచుతున్నాయి. వీటికి తోడుగా సర్ఫేస్-టు-ఏయిర్ లాంగ్ రేంజ్ ఏయిర్ డిఫెన్స్ వ్యవస్థ అయిన ప్రతిష్టాత్మక ఎస్-400 రక్షణ వ్యవస్థ మనకు బలీయమైన రక్షణగా నిలుస్తున్నది. భారత ఆర్మీ జవానుల చేతుల్లో అత్యాధునిక 9ఎంఎం ఆటో పిస్టల్, ఏకె-203, విధ్వాంసక్ రైఫిల్, 12 బోర్ గన్స్, ఇన్‌సాస్ రైఫిల్, 7.62ఎంఎం మెషిన్ గన్స్ లాంటివి కూడా మన జవానుల బలానికి తోడుగా నిలవడం జరుగుతోంది.

ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఏయిర్ ఫోర్స్, ఇండియన్ నావల్ సర్వీసులు శక్తిమంతమైన ఆయుధాలను, డిఫెన్స్ వ్యవస్థలను కలిగి సైనిక సంఖ్యలో అత్యధిక శక్తివంతమైన దేశంగా నేడు భారత్ ప్రపంచ దేశాల ముందు సగర్వంగా, ఆయుధాలు చేత పట్టుకొని, తలెతుకొని, విజయ దరహాసంతో ధైర్యంగా నిలబడుతున్నది. ఆపరేషన్ సిందూర్ 2.0 తర్వాత పూర్తి స్థాయి యుద్ధమే జరిగితే కొన్ని గంటలు లేదా ఒకటి రెండు రోజుల్లో పాకిస్తాన్ నేలమట్టం కావడం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి మనం స్వాధీనం చేసుకోవడం ఖాయమని మన త్రివిధ దళాల బలాలు రుజువు చేస్తున్నాయి.

ఆయుధ సంపత్తి విషయంలో పాకిస్తాన్‌కూ, భారత్‌కూ హస్తిమశకాంతరం. కానీ పాకిస్తాన్ ఇస్లామిక్ ఉగ్రవాదమే ఆయుధంతో భారత్‌ను ఇరకాటంలో పడవేస్తున్నది. దీని వెనుక కొన్నేళ్ల క్రితం వరకు ప్రపంచ రాజకీయాలు, సమీకరణాలు ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో పాకిస్తాన్ ఒంటరి అయింది. అయినా ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని పట్టుకుని వేలాడుతూనే ఉంది. భారతదేశాన్ని ఏలిన ఉదారవాద, సెక్యులర్ పార్టీ అండతో ఇది వీరంగం వేస్తూనే ఉంది. నిజానికి పాక్‌ను ఏకాకిని చేయడం అంటే, అది పెంచి పోషిస్తున్న ముస్లిం ఉగ్రవాదం ఇస్లాంకే ఎంత చేటు చేస్తున్నదో చెప్పడం. ఆ విషయంలో భారత్ విజయం సాధించింది. కానీ పాకిస్తాన్ పరిస్థితి పులి మీద స్వారీలా ఉన్నది. అది ఉగ్రవాదం అనే ఆ పులిని దిగలేదు. పాకిస్తాన్‌ను పాలించదలచిన ఏ నాయకుడైనా కశ్మీర్ కేంద్ర బిందువుగా ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని బలపరచవల సిందే. కాబట్టి పాక్‌కు బుద్ధి చెబితే ఇస్లామిక్ ఉగ్రవాదం చతికిలపడుతుంది.

ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచాన్ని కుదిపేస్తున్నది. అకారణ చట్టవ్యతిరేక హింసాత్మక, ప్రమాదకర, విధ్వంసక ఘటనలకు పాల్పడి ప్రజల్లో భయాం దోళనలా కల్పించడాన్ని ఉగ్రవాదం అని పిలుస్తాం. అగ్రరాజ్యం అమెరికా నుంచి నిరుపేద దేశాల వరకు



# కితభావమే భారత్ బలం

అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మానవీయతను మట్టుపెట్టడమే ఉగ్రవాదుల లక్ష్యం. అశాంతి రేపడమే వారి అభిమతం. ఉగ్రవాదం అంటేనే విధ్వంసం, వినాశనమని ఉగ్ర మూర్ఖులు తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడుల కారణంగా 2023లో 21,596 మంది, 2022లో 21,957 మంది, 2021లో 23,712 మంది, 2020లో 29,326 మంది, 2019లో 26,273 మంది, 2018లో 32,864 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తం అయ్యిందని గత హింసాత్మక చరిత్ర రుజువు చేస్తున్నది. అన్ని దేశాలు ఉగ్ర కోరల్లో చిక్కి విలవిల్లాడడం చూస్తున్నాం. గత శతాబ్ద కాలంలో జరిగిన పలు ముఖ్య ఉగ్ర దాడుల వివరాలను చూస్తే ఉగ్ర విషకోరలు ఎంత ప్రమాద కరమో అవగతం అవుతుంది. 1920లో న్యూయార్క్ వాల్ స్ట్రీట్ ఉగ్రదాడుల్లో 40 మంది, 1946లో జెరూసలెం బాంబు దాడుల్లో 91 మంది, 1961లో పార్శియన్ గల్ఫ్‌లో 238 మంది, 1978లో ఇరాన్ సినిమా రెక్స్ ఫైర్‌ఫాక్స్ 470 మంది, 1983లో బీరూట్ లెబనాన్‌లో 307 మంది, 1988లో స్కాట్‌లాండ్‌లో 270 మంది, 1992లో అర్జంటీ నాలో 242 మంది మరణించారు. 1993లో అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూల్చివేతలో ఆరుగురు మరణించగా 1,042 మంది గాయపడ్డారు, 1994లో రువాండాలో 1,139 మంది, 1997లో అల్జీరియాలో జరిగిన వివిధ దాడుల్లో 1200లకు పైగా ప్రాణాలు కోల్పోయారు. 1998లో టాంజానియాలో 224 మంది, 1999లో రష్యాలో 307 మంది అమాయకులు ఉగ్రవాదుల దాడుల్లో కన్ను మూశారు. 2001లో ఆంగోలాలో 252 మంది, 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన అల్ కాయిదా దాడుల్లో 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. 2002లో ఇండోనేషియాలో 204 మంది, 2007లో ఇరాక్‌లో 796 మంది 2014లో ఇరాక్‌లో 1,700 మంది, 2014లో ఇరాక్‌లో 953 మంది, 2017లో అఫ్ఘానిస్తాన్ కారు బాంబు దాడుల్లో 150 మంది, 2019లో శ్రీలంకలో 259 మంది, 2020లో ఇథియోపియా 766 మంది, 2022లో నైజీరియాలో 200 మంది, 2023లో పాకిస్థాన్‌లో 101 మంది, 2023లో ఇజ్రాయిల్‌లో 1,207 మంది, 2024లో ఇరాన్‌లో 105 మంది, 2025లో అమెరికాలో 15 మంది, 2025లో భారత్‌లో 26 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు ఇస్లామిక్ ఉగ్రవాదుల చేతుల్లో నిండు ప్రాణాలు కోల్పోయారు.

ఇస్లామిక్ ఉగ్రవాదానికి గురై తీవ్రంగా నష్టపోయిన దేశం భారత్. మన దేశ చరిత్రలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు సర్వసాధారణం అయ్యాయి. భారత్‌లో 2007 నుంచి 2017 వరకు ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన 12,002 దాడుల్లో 19,866 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు మరణించగా, 30,544 మంది గాయపడ్డారు. భారత్‌లో ఉగ్రవాదులు జరిపిన ముఖ్యమైన దాడుల్లో 1993లో జరిగిన ముంబాయి దాడుల్లో 257 మంది, 2001లో పార్లమెంట్‌పై దాడిలో ఐదుగురు, 2006లో జరిగిన ముంబాయి రైలు దాడుల్లో 209 మంది, 2008 ముంబాయి బాంబు దాడుల్లో 166 మంది, 2016 జమ్ముకశ్మీర్ ఊరి దాడుల్లో 19 మంది సైనికులు, 2019 పుల్వామా దాడుల ఘటనలో 40 మంది సైనికులు, 22 ఏప్రిల్ 2025 పెహల్గావ్ దాడుల్లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పెహల్గావ్ దుర్ఘటన తర్వాత ఇక ఏ చిన్న ఉగ్రదాడులూ భారత్‌లో జరిగినా, దానిని యుద్ధంగా భావిస్తామని భారత్ పేర్కొనడం సముచితం. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించా ల్సిందే. ఉగ్రవాదుల్ని నిర్దయగా అంతం చేయాల్సిందే.

అభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తున్న ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఉగ్రవాదుల కదలికలను కట్టడి చేస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలతో దౌత్య సంబంధాలను తుంచుకొని కఠిన చర్యలు తీసుకోవలసిందే.

భారత 6వ ప్రధాని రాజీవ్ గాంధీని 21 మే 1991న తమిళనాడు, శ్రీపెరంబుదూర్ నగరంలో ఉగ్ర దళాల బెల్ట్ బాంబులు దాడుల్లో మరణించడం మనకు తెలుసు. ఈ దుర్ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 21 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఉగ్రవాద వ్యతిరేకదినం" లేదా "నేషనల్ ఆంటీ–టెర్రరిజమ్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. ఉగ్రవాద దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతకు శాంతియుత సన్మార్గం చూపడం, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించడం, ఉగ్రవాదంపై సదస్సులు/చర్చలు/విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రపంచ శాంతి/ఐక్యత/మతసామ రస్యాలను నెలకొల్పడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 2025 జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ఉగ్రవాదం వద్దు, శాంతి సహజీవనమే ముద్దు" అనే నినాదాన్ని తీసుకోవడం జరిగింది.

నేటి యువత దృష్టిని ఉగ్రవాదం నుంచి దూరం చేయడం, వారిలో దేశభక్తిని రగల్చడం, జాతీయ సమైక్యత ప్రయోజనాలను వివరించడం, ప్రేమ పునాదిగా పౌర సమాజం ముందుకు సాగడం, ఉగ్ర దాడుల్లో గాయపడిన వారికి ఆపన్నహస్తం అందించడం, శాంతియుత సహజీవనానికి రాచబాటలు వేయడం ప్రస్తుత కర్తవ్యంగా భావించాలి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టి, మానవీయతను ఆలింగనం చేసుకుందాం.

**"సే నో టు టెర్రరిజం : సే ఎస్ టు పీస్"**




**కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

**ఎన్‌సిసి కంపెనీ కమాండర్ (రి)**

**994970003**

# ఎక్కడ పాకిస్తానీలు ఉంటే అక్కడ అశాంతే



'పాకిస్తాన్‌లో ఉన్న హిందువుల ఉద్దేశం అక్కడ సమస్యలను సృష్టించడం కాదు. కానీ పాకిస్తాన్ నుంచి భారత్ వచ్చిన ఆ దేశస్థులు సమస్యలు సృష్టించడానికి వస్తున్నారు.' భారత్‌లో ఇథియోపియా రాయబారి ఫెష్షా షావెల్ గెబ్రె అన్న మాటలివి. పెహల్గావ్‌లో జరిగిన మొత్తం మారణకాండకు పాకిస్తాన్ కారణమని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 22న జరిగిన ఆ దుర్ఘటనను ఖండించారు. ఆ రక్తపాతం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే చేశారని వ్యాఖ్యానించారు. తరువాత భారతదేశం ప్రతిస్పందన, ప్రవర్తించిన తీరు ఎంతో బాధ్యతాయుతంగా ఉన్నాయని ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదంపై జరుగుతున్న పోరాటంలో భారత్, ఇథియోపియాల వైఖరిలో సారూప్యతలు ఉన్నాయని చెప్పారు. ఉగ్రవాదులు మతాన్ని బట్టి మనుషులను ఎంపిక చేసుకున్నారు. ఇది భయానకం. ఆమోదయోగ్యం కానిది అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. భారత్ వలెనే తూర్పు ఆఫ్రికాలో ఇథియోపియా కూడా ఉగ్రవాదంతో పోరాడుతున్నదని వెల్లడించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి తాము అండగా ఉన్నామని గెబ్రె అన్నారు. ఢిల్లీలోని ఇథియోపియా రాయబార కార్యాలయంలో జరిగిన హరిత్ యోగా కార్యక్రమం సందర్భంగా కూడా ఆయన

# అఫ్ఘానిస్తాన్ జల దిగ్బంధనం



పాకిస్తాన్‌కు నీరు వెళ్లకుండా ఆపే ఉద్దేశంతో అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం డ్యామ్‌లు నిర్మించే యోచనలో ఉంది. ఈ మేరకు బలోచ్ కార్యకర్త ఒకరు విడుదల చేసిన పోస్టు బాగా వైరల్ అవుతున్నది. ఇది పాకిస్తాన్ అంతానికి ఆరంభం. భారతదేశం నిర్ణయం తరువాత ఇప్పుడు అఫ్ఘానిస్తాన్ కూడా తమ దేశంలోని నదుల మీద డ్యామ్‌లు నిర్మించి, తద్వారా పాకిస్తాన్‌కు నీరు వెళ్లకుండా చేసే ప్రయత్నంలో ఉంది అని మీర్ యాబ్ అనే బలోచ్ రచయిత తన ఎక్స్ వేదికగా ఈ పోస్ట్ పెట్టారు. ఈ పోస్టను అఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్ రెండు దేశాలు కూడా ఖండించకున్నప్పటికీ ఈ ప్రాంతంలో తలెత్తబోయే నీటి సంక్షోభాన్ని ఈ పోస్ట్ చర్చకు తెచ్చిందని అంటున్నారు. తాలిబన్ సైనికాధికారి జనరల్ ముబిన్ కునార్ (తూర్పు అఫ్ఘానిస్తాన్) నదీ తీరాన్ని సందర్శించి, డ్యామ్ నిర్మాణానికి అనువైన ప్రదేశం గురించి చర్చించారని ఆ పోస్ట్‌లో వెల్లడించారు. పాకిస్తాన్‌కు నీరు వెళ్లకుండా డ్యామ్‌లు నిర్మించవలసి ఉంటుందని ఆ సైనికాధికారి అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వానికి పిలుపునిచ్చాడని కూడా ఆ పోస్టు వెల్లడించింది. ఈ నదులలో నీరు అంటే అది మా రక్తమే. మా రక్తం పాకిస్తాన్‌లో ప్రవహించడానికి మేం అంగీకరించలేం అని మొబిన్ పేర్కొన్నారని మీర్ యాబ్ రాశాడు. కునార్ అఫ్ఘానిస్తాన్ నుంచి పాకిస్తాన్‌కు ప్రవహిస్తుంది. దిగువ పాకిస్తాన్‌కు ఈ నది చాలా ఉపయోగకరమైనది.

# కేరళలో

కేరళలోని కొల్లాం జిల్లాలో కున్నత్తూర్ అనే ఊరు ఉంది. ఆ పంచాయతీలో సీపీఎం అధికారంలో ఉంది. ఆ గ్రామంలో ఒక కూడలి పేరు పాకిస్తాన్ ముక్కు. అంటే పాకిస్తాన్ కూడలి. పెహల్గావ్, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని మే 21వ తేదీన ఆ కూడలి పేరు మార్చాలని పంచాయతీ పాలక మండలి నిర్ణయించింది. ఇప్పటి నుంచి ఆ కూడలిని ఇవారుకుల అని పిలుస్తారు. నిజానికి పాకిస్తాన్‌తో ముడి పడి ఉన్న పేర్లు ఏమీ మార్చ కూడదన్నదే సీపీఎం విధానమట. అయినా ప్రజల మనోభావాలను మన్నించి పంచాయతీ ఈ నిర్ణయం తీసుకుందని పంచాయతీ ఉపాధ్యక్షుడు బినేశ్ కదంబనాడ్

# మత్తులో తూగుతున్న సినిమా సెట్స్

చలనచిత్ర పరిశ్రమలో వింతలూ, విశేషాలూ అంటే మామూలుగా ఉంటాయా మరి! సెట్స్‌లో అంటే, చిత్రీకరణ సమయంలో మత్తుమందులు సేవించడానికి ప్రత్యేకమైన స్థలాలు కేటాయిస్తారట. ఇందుకోసం సినిమాకు పెట్టే పెట్టుబడిలో బడ్జెట్‌కూడా కేటాయిస్తారట. ఈ మాట అన్నది సాక్షాత్తు మలయాళ సినిమా నిర్మాత, నటి శాండ్రా థామస్. మలయాళీ చిత్ర పరిశ్రమ అసలు దృశ్యం ఏమిటో ఈమె కుండబద్దలు కొట్టి చెప్పేసింది. అంతేకాదు, సెట్స్‌లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసునని కూడా ఆమె ఆన్‌మనోరమకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహమాటం లేకుండా చెప్పేశారు. ఇవన్నీ అందరికీ తెలిసినా ఎవరూ నోరెత్తరట. ఎందుకంటే రేపు నిర్మించే సినిమాలలో మళ్లీ వీళ్లతోనే కదా చేయాల్సింది అని మిన్నకుంటారట. అసలు మత్తుమందులు తీసుకునే వాళ్ల మీద నిర్మాతలకి కూడా చాలా సానుభూతి ఉన్నట్టే కనిపిస్తున్నది. ఎందుకంటే మత్తుమందులు తీసుకుని సెట్స్‌కి ఎందుకు వచ్చావు? అని ఏ నటుడినో గట్టిగా అడిగితే అది కాస్తా ప్రచారమయిపోతుందట. దానితో ఆ నటుడి భవిష్యత్తు పోతుందట. అందుకు ఎవరూ బయటపెట్టరట. నిజమే, ఎంత చెత్తగా ప్రవర్తించినా, ఆఖరికి దేశ వ్యతిరేకంగా మాట్లాడినా, కొందరు సినిమావాళ్లు భారత సైన్యం గురించి నీచంగా మాట్లాడినా గాని, వాళ్ల మీద ఈగ వాలనివ్వని ముఠాలు దేశంలో చాలానే ఉన్నాయి. వీళ్ల వాదన ఏమిటంటే, ఎవరో ఒకరిద్దరు తారలు ఉన్నంత మాత్రాన ఆ మత్తు నింద యావత్తు పరిశ్రమ మీద వేయడం ఏమిటి అంటున్నారు. అయినా అది వాళ్ల వ్యక్తిగత జీవితం కదా అని కూడా దబాయించే గడుసు అభిమానులు కూడా తక్కువేమీ కాదు. ఈ మత్తు తతంగమంతా లిస్టిన్ వంటి వాళ్లకి ఇదంతా తెలియదా? సెట్స్ నిండా మత్తుమందులేనన్న సంగతి వాళ్లకి తెలియదా? అయినా ఎందుకు చర్యలు

ప్రసంగించారు. యోగాభ్యాసం గురించి కొన్ని విషయాలు చెప్పారు. ఇథియోపియాలో హిందువులు లేరు. క్రైస్తవులు, ముస్లింలు సమ సంఖ్యలో ఉన్నారు. కానీ అంతా యోగాభ్యాసం చేస్తారు అని గెబ్రె వెల్లడించారు. దేశంలో ఏ మూలకు వెళ్లినా ధ్యానం చేసే వారు కూడా కనిపిస్తారని చెప్పారు. నిజానికి ప్రపంచంలో ఎక్కడికి వెళ్లి మాట్లాడినా యోగా గురించి సులభంగానే గ్రహిస్తారని ఆయన చెప్పారు. భారత్ ప్రపంచానికి యోగాను ఇస్తే, ఇథియోపియా కాఫీ ఇచ్చిందని అన్నారాయన. అందుకే తాము యోగా, కాఫీలకు సమ ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. భారత్ అంటేనే మనుషులకి, జంతువులకి, పక్షులకి, చెట్లకి అన్నిటికి కూడా మంచి ప్రదేశమని, ఇక్కడ నుంచి తాము నేర్చుకోవలసినది ఎంతో ఉందని గెబ్రె అన్నారు.

# సైన్యం ఓడింది... సైన్యాధ్యక్షుడు నెగ్గాడు



పాకిస్తాన్ మీద గతంలో ఒక జోక్ ఉండేది. అదే– పాకిస్తాన్ సైన్యం ఏ యుద్ధంలోను నెగ్గలేదు. ఏ ఎన్నికలలోను ఓడిపోలేదు. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కొత్త జోక్ పుట్టుకొచ్చింది. ఇది– పాకిస్తాన్ యుద్ధంలో ఓడిపోయినా, దాని సైన్యాధ్యక్షుడు మాత్రం గెలుపును సొంతం చేసుకున్నాడు. పాకిస్తాన్ ఇంతటి దుస్థితికి కారకుడని అందరూ ఛీత్కరిస్తున్న సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ పదోన్నతి కల్పించింది. ఆ దేశంలో అత్యంత అరుదైన ఈ పదవిని మే 20న మునీర్‌కు ఇచ్చింది. ఇది ఐదు నక్షత్రాల పదోన్నతి. ఆ దేశ చరిత్రలో ఈ పరిణామం కేవలం రెండోసారి. పెహల్గావ్ హత్యాకాండ, తదనంతర ఆపరేషన్ సిందూర్, ఆపై కాల్పులు ఆపమంటూ ఒక పక్క పాకిస్తాన్ భారత్‌ను వేడుకున్న తరుణంలో, మరొక పక్క ఆ దేశ సైన్యాధ్యక్షుడిని పదవితో సత్కరించడం సామాజిక మాధ్యమాలలో పండుగ వాతావరణం వచ్చేసింది. చాలామంది మునీర్ ఫీల్డ్ మార్షల్ కాదు, ఫెయిల్డ్ మార్షల్ అంటూ ప్రాసతో కూడిన వెక్కిరింతను పోస్టు చేశారు. భారత్ బ్రహ్మోస్ క్షిపణులు ప్రయోగించే సరికి, పొరుగు దేశాన్ని తొక్కేస్తాం, నేల రాసేస్తాం అంటూ బీరాలు పలికిన మునీర్ ఆలస్యం చేయకుండా బంకర్లలోకి దూరాడని కథనాలు వచ్చాయి.

గతంలో పాకిస్తాన్‌లో ఫీల్డ్ మార్షల్ జనరల్ ఆయూబ్ ఖాన్. అయితే ఇతడు మునీర్ కంటే ఘనాతిఘనుడు. ఎందుకంటే ఆయూబ్ ఫీల్డ్ మార్షల్ పదోన్నతిని(1959) తనకు తానే ఇచ్చేసుకున్నాడు. మునీర్ అలాక్కాదు. ప్రజా ప్రభుత్వం ఇస్తే స్వీకరించాడు. అయితే ఫీల్డ్ మార్షల్ పదవిలో ఉన్న వాళ్లు ప్రజా ప్రభుత్వాలను కూలదోయడం పాకిస్తాన్‌లో రివాజు సుమా అని పలువురు గుర్తు చేసుకుంటున్నారు. ఒక సంవత్సరం లోపున పాకిస్తాన్‌లో ఇంక ఏమైనా జరగొచ్చు. ఎందుకంటే ఆయూబ్ తనను తాను ఫీల్డ్ మార్షల్‌గా ప్రకటించుకున్న సంవత్సరానికి ప్రభుత్వాన్ని కూల్చాడు. మునీర్ అదే ఒరవడిని అనుసరిస్తాడో లేదో. లేదా ఇంకా తొందరగానే స్పందిస్తాడో చూడాలి. కానీ పాకిస్తాన్‌లో వినిపిస్తున్న వాదన వేరు. సైన్యంలో బాగా అపఖ్యాతి పాలైన మునీర్ మళ్లీ మొనగాడిని అనిపించుకోవడానికి ప్రభుత్వం చేత ఈ పదవి ఇప్పించుకున్నాడని అనుకుంటున్నారు. ఎందుకంటే, భారత్ క్షిపణుల దాడులలో పాకిస్తాన్ ఎయిర్ బేస్‌లు సర్వనాశనం అయినాయి. ఇందుకు ప్రతిగా పాకిస్తాన్ భారత్‌లో ఏమీ చేయలేకపోయింది. ఇంత విఫల సైన్యాధ్యక్షుడు ఉంటాడా అన్నదే ఇప్పుడు ఆ దేశవాసులను వేధిస్తున్న ప్రశ్న. అయినా పదోన్నతి కొట్టేశాడు.తాము ఆపరేషన్ సిందూర్‌ను తిప్పి కొట్టేశామని క్షిపణులు కూల్చేశామని మరిన్ని కోతలు కోసి తన ప్రతిభతోనే తనకు ఈ పదవి దక్కిందని చెబుతున్నాడు మునీర్. పాకిస్తాన్ చరిత్రలోనే అపురూపమైన ఈ పురస్కారం దక్కినందుకు మునీర్ కృతజ్ఞతలు చెప్పినది అల్లాకు కాదట. భారత ప్రధాని నరేంద్ర మోదీకేనట.

# కాస్త మార్పు




తెలియచేశారు. నిజానికి ఇదే గ్రామంలో పూతనం పాలెం ఈస్ట్ వార్డు నుంచి గెలుపొందిన బీజేపీ సభ్యుడు కెజీ అనిస్య ఇటీవలి ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ కూడలి పేరు మార్చాలని పంచాయతీని కోరారు. తమ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంచాయతీ పంపించిందని కార్యదర్శి వినోద్ కుమార్ తెలియచేశారు.

తీసుకోరు అని శాంద్రా నిలదీశారు. ఇప్పుడు పురుషులు, వారితో పోటీ పడుతూ స్త్రీలు కూడా సెట్స్‌లో మత్తుమందులు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. నిజమే నమ్మక తప్పదు. లేకపోతే, పాకిస్తాన్‌ను మనం ఉగ్రవాద దేశంగా చూస్తే, పాకిస్తానీలు భారత్‌ను ఉగ్రవాద దేశంగా చూడరా ఏమిటి? అని సన్నాయి నొక్కులు ఎందుకు వినిపిస్తాయి? సెట్స్ నుంచి బయటకొచ్చినా, మత్తు నుంచి బయటకు వచ్చినా భారతదేశాన్ని ఉగ్రవాద దేశంగా చూడడమన్న మాట ఎంత ఛండాలమైనదో అర్థమవుతుంది. మలయాళ సినిమా రంగంలో మత్తు మందుల వాడకానికి వ్యతిరేకంగా శాంద్రా ఇదివరకు కూడా ఒకసారి గళమెత్తారు. మళ్లీ ఇప్పుడు నోరెత్తడానికి ఒక కారణమే ఉంది. సూత్రవాక్యమ్ అనే సినిమా ఆ భాషలో నిర్మిస్తున్నారు. ఇందులో నటిస్తున్న మలయాళ నటుడు టామ్ చాకో పక్కన నటిస్తున్న విన్సీ అలోషియాస్ అతడి మీద మత్తుమందులు వాడాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తరువాత అపర్ణాజాన్ అనే ఆమె కూడా ఈ చాకో మీద ఫిర్యాదు చేసింది. ఇంత గబ్బు సెట్స్ నుంచి వస్తుంటే, దానిని ప్రేక్షకులు భక్తిప్రపత్తులతో ఆస్వాదిస్తున్నారు. వీళ్లని దేవుళ్లుగా చూస్తున్నారు. భారతీయమైన విలువలకు వీళ్లు ఎంతగా హాని చేస్తున్నా, అభిమాన సంఘాలు అంటూ వాళ్లని భుజాలకెత్తుకుని మోస్తున్నారు. ఇది ఎప్పటికి మారుతుందో!



# మరొక ఉగ్రవాదిని ఆసుపత్రికి పంపిన గుర్తు తెలియని సాయుధులు



ఉగ్రవాదులకీ, పాకిస్తాన్ అధికారిక నిఘా వ్యవస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్‌కి అవినాభావ సంబంధమే ఉంది. అలాగే పోలీసులకీ, సైన్యానికీ కూడా ఉగ్రవాదులతో సన్నిహిత బాంధవ్యమే ఉంది. ఇందుకు తాజా ఉదాహరణ: లష్కర్ ఏ తాయిబా వ్యవస్థాపకులలో ఒకడు అమీర్ హమ్జా. ఇతడిని మే 21న మిలటరీ ఆసుపత్రిలో చేర్చారు. ఇతడికి సర్వ సౌకర్యాలు అందిస్తూ, గట్టి భద్రత ఏర్పాటు చేసినది మాత్రం ఐఎస్ఐ. ఇంతకీ ఇతడు సొంత ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో తీవ్రంగా గాయపడ్డాడు. లష్కర్ మరొక సీనియర్ నాయకుడు అబూ సైఫుల్లాను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపిన నాలుగు రోజులకే ఇతడు ఇలా తీవ్రంగా గాయపడడంతో ఐఎస్ఐ కంగు తిన్నది. ఇతడు పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలోని గుజ్రన్‌వాలా నివాసి. 2012లో ఇతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 2000 సంవత్సరంలో భారత్‌లో జరిగిన ఉగ్రవాద దాడులలో ఇతడికీ భాగస్వామ్యం ఉంది. అంటే బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ మీద జరిగిన దాడి యత్నంలో ఇతడూ ఉన్నాడు. లష్కర్‌ను 2018లో పాకిస్తాన్ తూతూమంత్రంగా నిషేధించింది. అదే సంస్థ వెంటనే జమాత్ ఉద్ దువా అని పేరు మార్చుకుని యథావిధిగా ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే ఉంది. అయితే అదే సమయంలో మరొక సంస్థ స్థాపించమని హాఫీజ్ సయీద్ హమ్జాకు సూచించాడు. దానితో జైష్ ఏ మన్కాఫా అనే ఉగ్రవాద సంస్థ ఏర్పడింది.




# ఇక మైసూరుశ్రీ అని పిలవాలి

రాజస్తాన్‌లోని జైపూర్‌లో త్యోహార్ మిఠాయి దుకాణం చాలా ప్రసిద్ధి చెందినది. ఇక్కడ లభించే కొన్ని మిఠాయిల పేర్లను మార్చేస్తున్నామని ఇకపై ఆ పేర్లతోనే పిలవాలని ఆ దుకాణం యజమాని అంజలీ జైన్ కోరారు. ఏ మిఠాయి పేరులో అయినా పాక్ అని ఉంటే దానిని తొలగించారు ఆ దుకాణంలో. కాబట్టి మైసూరు పాక్‌ను ఇక మైసూర్‌శ్రీ అని పిలవాలి. జాతీయ గౌరవం కోసం పాక్ అన్న పదాన్ని తొలగించామని అంజలి చెప్పారు. ఇంకా మోతీ పాక్ అనే మిఠాయి మోతీశ్రీగా అవతరించింది. ఆమ్ పాక్ కూడా అంతే. ఆమ్‌శ్రీ అయింది. దేశభక్తి అంటే కేవలం సైనికులకు చెందినదని అనుకుంటే పొరపాటని, అది అందరిలోను ఉండాలని ఆమె అన్నారు. నిజానికి పెహల్గావ్ ఉదంతం తరువాత చాలామందికి పాకిస్తాన్ పేరు వినాలంటేనే చీదరగా ఉంటున్నదని, వారు ఆ పేరు పలకడానికి కూడా నిరాకరిస్తున్నారని, ఆ నేపథ్యంలో

# ఢిల్లీ వర్సిటీలో రాహుల్ చొరబాటు



నెహ్రూ–గాంధీ వారసులకి ఈ దేశంలో ఎక్కడైనా చొరబడే, ఎక్కడికైనా దూరిపోయే సర్వహక్కులు ఉంటాయని రాహుల్ గాంధీ నిశ్చితాభిప్రాయంలా ఉంది. ఆయన లోక్‌సభలో ప్రతిపక్ష నేత. కాంగ్రెస్ ప్రముఖుడు. కానీ రాహుల్ ఎలాంటి అనుమతి లేకుండానే ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి ప్రవేశించారని, దీనిని ఖండిస్తున్నామని ఆ విఖ్యాత సంస్థ ఒక ప్రకటనలో పేర్కొన్నది. విశ్వవిద్యాలయం అధికారులకు తెలియకుండానే ఉత్తర ప్రాంత ప్రాంగణంలో ప్రవేశించారని తెలియచేసింది. దీనితో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని కూడా తెలియచేసింది. విశ్వవిద్యాలయం యంత్రాంగానికి తెలియకుండా, అనుమతి కూడా లేకుండా రాహుల్ రావడం ఇది రెండోసారి అని కూడా అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. విద్యా విషయిక సమన్యాయం, సమానత్వం, ప్రాతినిధ్యం అనే అంశం మీద ప్రసంగించడానికి రాహుల్ విశ్వవిద్యాలయానికి వచ్చారు. ఈ సమావేశం ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ విద్యార్థుల కోసంఉద్దేశించినది. ఈ సమావేశం ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం కార్యాలయంలో జరిగింది. ఇలాంటివి పునరావృతం కావని ఆశిస్తున్నామని కూడా వర్సిటీ అధికారులు సున్నితంగా మందలించారు. రాహుల్ ప్రసంగించిన విద్యార్థి సంఘం కార్యాలయాన్ని ఆయన అక్కడ ఉన్న

# 'భారత్ చావగొట్టిన మాట నిజం'



ఆపరేషన్ సిందూర్ నష్టాల గురించి పాకిస్తాన్ పాలకులు సరైన సమాచారం ఇవ్వడం లేదు. పైగా వాళ్లదే గెలుపన్నట్టు సంబరాలు కూడా చేయించారు. సైన్యాధ్యక్షుడు ఒక మాట, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక మాట చెప్పారు. భారత్ మమ్మల్ని చావగొట్టిన మాట నిజం అంటున్నారు పంజాబ్ చీఫ్ మినిస్టర్ మర్యమ్ నవాజ్ షరీఫ్. ఆపరేషన్ సిందూర్ కారణంగా నష్టం తీవ్రంగానే జరిగిందని కూడా ఆమె అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆమె మే 9, 2023న తెహ్రీక్ ఈ ఇన్సాఫ్ మద్దతుదారులు చేసిన దాడులతో పోల్చారు. సర్గోధా విశ్వవిద్యాలయంలో విద్యార్థి వేతనాలు, లాప్‌టాప్‌లు పంచిపెట్టే కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గతంలో తెహ్రీక్ సభ్యులు పాకిస్తాన్ సైనిక స్థావరాల మీద దాడులకు దిగారు. రావల్పిండిలోని సైన్యాధ్యక్షుడి ప్రధాన కార్యాలయం మీద కూడా అప్పుడు దాడి జరిగింది. ఆ ఘటనను పాకిస్తాన్ చరిత్రలోనే బ్లాక్ డే గా చెబుతారు.

తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలియచేశారు. పాక్ అన్నది కన్నడ పదం. దీని అర్థం జోడించడం. హిందీలో పాగ్ అన్నా ఇదే అర్థం. వీటికి మూలం సంస్కృత పదం పాకం. కానీ పాక్ (దేశం), పాకానికి (వంటకం) చాలా తేడా ఉంది కదా అని కొందరు శంకలు లేవదీశారు. కొందరు అనుకూలంగా, కొందరు హేళనగా పోస్టులు పెట్టారు. ఏమైనా అంజలీ జైన్ ఒక నిర్ణయం తీసుకున్నారు. దానిని అమలు చేశారు. నిత్యశంకితులు అర్థం చేసుకోవాల్సిన వాస్తవం ప్రస్తుతం దేశంలో పాకిస్తాన్ అన్న మాటను ప్రజలు అసహ్యించు కుంటున్నారు.

గంట సేపు భద్రతా సిబ్బంది తన అధీనంలోకి తీసుకుని ఎవరినీ అనుమతించలేదు. దీనితో ఇతర విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు విద్యార్థులు విద్యార్థి సంఘం కార్యాలయంలోనే కార్యదర్శి గదిలో పెట్టి బంధించారు. కొందరు విద్యార్థులతో రాహుల్ సమావేశం నిర్వహించిన ఎన్ఎస్‌యుఐ (కాంగ్రెస్ విద్యార్థి విభాగం) దురుసుగా ప్రవర్తించారు. విద్యాల యంలో ఈ కార్యక్రమం నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని కూడా అధికార యంత్రాంగం ప్రకటిం చింది. అయితే ఎన్ఎస్‌యుఐ ప్రముఖుడు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు రోణక్ ఖత్రీ మాత్రం ఏ అతిథిని అయినా పిలవడానికైనా అధికార యంత్రాంగం అనుమతి తీసుకో వలసిన అవసరం లేదని, విద్యార్థి సంఘం అధ్యక్షునిగా తనకు సర్వహక్కులు ఉన్నాయని తేల్చి పారేశాడు (కొంపదీసి కాంగ్రెస్‌కి పెట్టుబడులు పెట్టే జార్జ్ సోరోస్‌ని కూడా పిలుస్తాడా!). యూనివర్సిటీ అధికార యంత్రాంగం ఇలాంటి ప్రకటనజారీ చేయడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని కూడా ఖత్రీ అన్నాడు. కాగా విద్యార్థి సంఘం కార్యదర్శి మిత్రవింద కరన్‌వాల్ మాత్రం తనను తన బృందాన్ని విద్యార్థి సంఘ కార్యాలయంలో ప్రవేశించకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఆమె ఏబీవీపీ కార్యకర్త.

## తుక్కు డీలర్ కూడా పాకిస్తాన్ గూఢచారే



చూడబోతే వీధికో పాకిస్తాన్ గూఢచారి తిష్ట వేశాడేమోనని పిస్తున్నది. ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్టు చేసిన మహమ్మద్ హరూన్ తుక్కు, చెత్తాచెదారం వ్యాపారం చేస్తాడు. ఇతడి స్వస్థలం ఢిల్లీ. పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయంలో పనిచేసే ముజమ్మల్ హుస్సేన్‌కీ హరూన్‌కీ బాగా పరిచయం ఉంది. వీళ్లిద్దరూ కలసి పాకిస్తాన్ వీసాలు ఇప్పించడానికి బాగా డబ్బులు గుంజే వారు. ఈ హరూన్‌కి పాకిస్తాన్‌లో బంధువులు కూడా ఉన్నారు. దీనితో తరుచు అక్కడికి కూడా వెళ్లివచ్చేవాడు. అలా వెళ్లినప్పుడే ఇతడికి హుస్సేన్ తగిలాడు. ఈ హుస్సేన్‌కే దేశంలో రక్షణ రంగంతో సంబంధం ఉన్న ప్రదేశాల గురించి హరూన్ సమాచారం అందించేవాడు. హుస్సేన్‌కి కొన్ని బ్యాంక్ ఖాతాలు ఇక్కడ ఏర్పాటుచేశాడు హరూన్. హుస్సేన్ ద్వారా పాక్ వీసాలు పొందాలనుకునేవారు ఈ ఖాతాలలోనే డబ్బు జమ చేసేవారు. ఇందులో తన కమిషన్ తాను తీసుకుని మిగతా డబ్బును హుస్సేన్ చెప్పిన వ్యక్తులకు హరూన్ పంపుతూ ఉండేవాడు. నిజానికి ఆ డబ్బంతా ఉగ్రవాద కార్యకలాపాల కోసమే వినియోగపడేది. ఈ హుస్సేన్‌ను భారత ప్రభుత్వం ఇటీవలనే దేశం నుంచి బహిష్కరించింది. ఇంతకు ముందు వారణాసికి చెందిన తైపుల్, మొరాదాబాద్ నుంచి మరొకడిని కూడా ఏటీఎస్ అరెస్టు చేసింది.

## రామకథలో 'సిందూరం'



వచ్చే నవరాత్రుల సందర్భంగా తాము ప్రదర్శించే రామలీల నాటకానికి ముందు ఆపరేషన్ సిందూర్ గురించి ప్రజలకు తెలియచేసే ఒక అదనపు ప్రదర్శన కూడా చేర్చాలని రామ్‌లీల కమిటీలు నిర్ణయించాయి. ఢిల్లీ వ్యాప్తంగా ఉన్న 850 కమిటీలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. భారత భద్రతాదళాల సాహసానికి, దేశభక్తికి గుర్తుగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. సిందూర్ ఇతివృత్తంగా చిన్న వీడియో ప్రదర్శన లేదా రంగస్థల ప్రదర్శన వారి రామ్‌లీల ప్రదర్శనకు ముందు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రదర్శన 20 నిమిషాలు ఉంటుంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, జల్ బోర్డ్, విద్యుత్ అధికారుల సమన్వయ సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. ఈ సంవత్సరం జరిగే రామ్‌లీలా మైదాన ప్రదర్శనలో సిందూర్ ఇతివృత్తంగా అలంకరించిన ఒక ప్రత్యేక వాహనాన్ని కూడా ఉంచుతామని చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలియచేశారు. అలాగే ఢిల్లీలో రామాయణం మీద విస్తృత స్థాయిలో ఒక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.





# అభిషేక్ బెనర్జీని అభినందిద్దాం!

పెహల్గావ్, అనంతర పరిణామాల గురించి ప్రపంచానికి తెలియచేయడానికి ఏడు బృందాలు బయలుదేరిన సంగతి తెలిసిందే. ఇవి 32 దేశాలలో పర్యటిస్తాయి. అలా జపాన్‌కు వెళ్లిన బృందంలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఉన్నారు. ఈయన జపాన్‌లో ప్రశంసనీయమైన పనిచేశారు. అక్కడ ఉన్న తామా శ్మశాన వాటికకు వెళ్లారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో సాయుధ పంథాలో ప్రయాణించిన మహనీయుడు రాస్ బిహారీ బోస్ సమాధి అక్కడే ఉంది. విదేశీ గడ్డ మీద ఉంటూ భారత స్వాతంత్ర్యం కోసం తపించి, ఉద్యమించిన త్యాగపురుషులలో రాస్ బిహారీ ఒకరు. ఆ సమాధిని సందర్శించి, నివాళి ఘటించారు అభిషేక్. ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మాణంలో నేతాజీకి రాస్ బిహారీ అందించిన సాయం మరువలేనిది. కీలకమైనది కూడా. నిజానికి ఆజాద్ హింద్ ఫౌజ్ పునాదులకు కారణం రాస్ బిహారీ అని కూడా చెబుతారు.

ఆయన మార్చి 28, 29–1942న జపాన్ రాజధాని టోక్యోలో ఒక సమావేశం నిర్వహించారు. ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ అనే సంస్థను స్థాపించాలన్న నిర్ణయం ఆ సమావేశంలోనే జరిగింది. జూన్ 22,1942న రాస్ బిహారీ బ్యాంకాక్‌లో మరొక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే నేతాజీ వచ్చి లీగ్‌కు సారథ్యం వహించాలని ఒక తీర్మానం ఆమోదించారు. ఈ పరిణామమే తరువాత ఫౌజ్ ఏర్పాటుకు దారి తీసింది. జపాన్‌లోనే రాధావినోద్ పాల్ స్మారక మందిరాన్ని కూడా అభిషేక్ సందర్శించారు. అటు జపాన్‌లోను, ఇటు బెంగాల్‌లోను ఎంతో ఖ్యాతి ఉన్న ఆ ఇద్దరు మహనీయులకు అభిషేక్ పుష్పాంజలి ఘటించారు. తన పార్టీ ఎంపీ పఠాన్ స్థానంలో అభిషేక్‌ను మమతా బెనర్జీ పంపించిన సంగతి తెలిసిందే. ఒకటి నిజం. ఆ రాజకీయాలు ఎలా ఉన్నా, బెంగాల్ మహోన్నతుల గడ్డ అన్న సంగతి ఇంకా ఎక్కడో వారికి గుర్తున్నందుకు కొద్దిగా సంతోషించవచ్చు.

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి 20,000 మంది భారతీయుల బలి




ఉగ్రవాదుల దాడుల కారణంగా గడచిన నాలుగు దశాబ్దాలలో 20,000 మంది భారతీయులు దుర్మరణం పాలయ్యారని ఐక్య రాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని ఆరోపించారు. పాకిస్తాన్‌కు భారత్ సింధు జలాలను నిలిపివేయడం గురించి ఆ దేశం తప్పుడు సమాచారం ఇస్తున్నదని ఆయన సమితికి వివరించారు. జమ్ముకశ్మీర్‌లోని పెహల్గావ్‌లో దారుణ మారణ కాండ తరువాత మాత్రమే భారత్ జలాల నిలిపివేత నిర్ణయం తీసుకున్నదని ఆయన వెల్లడించారు. 65 సంవత్సరాల క్రితం నాటి సింధు నదీ జలాల ఒప్పందం తిరిగి అమలుకావాలంటే పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని నిలిపివేయాలని ఆయన అన్నారు. సమితిలో పాకిస్తాన్ ప్రతినిధి సింధుజలాల అంశం లేవనెత్తినప్పుడు హరీశ్ ఈ విషయాలు వెల్లడించారు. నీరంటే జీవనాధారం తప్పితే, యుద్ధంలో ఆయుధంకాదంటూ పాక్ ప్రతినిధి వీరంగం వేశాడు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం భారతదేశంలో పౌరులను బంధిచడం, మత సామరస్యాన్ని చెడగొట్టడం, ఆర్థిక ఎదుగుదలకు అడ్డం పడడం వంటి చర్యలకు పాల్పడుతున్నదని హరీశ్ ఆరోపించారు.

# ఎస్‌టీ జాబితాలో నక్కల కులస్థులు

నక్కల కులస్థులను షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్‌టీ) జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తొగుట మండలం, చిన్న ముత్యంపేట గ్రామంలో నివాసం ఉంటున్న ఈ కులస్థులకు ఎస్‌టీ సర్టిఫికెట్లు జారీ చేశారు. త్వరలోనే గ్రామంలోని మిగిలిన కుటుంబాలకు అందజేస్తామన్నారు. రెవిన్యూ అధికారులు, తాసిల్దార్ శ్రీకాంత్ గ్రామాన్ని సందర్శించి, ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సర్టిఫికెట్లను సద్వినియోగం చేసుకొని, సంక్షేమ ఫలాలు పొందాలన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ముత్యంపేటలోని సుమారు 80 కుటుంబాలకు న్యాయం జరగనుంది. నక్కల కులస్థులను ఎస్‌టీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. వేదిక ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లు పోరాడి, చివరికి విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కలెక్టర్ చౌదరి, రెవిన్యూ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కచ్ఛప రూపా...! కరుణా 'సాగరా'!!



**శ్రీమహావిష్ణువు సుప్రసిద్ధ దశావతరాలలో కూర్మావతారం అ'ద్వితీయం'. క్షీరసాగర మథనం క్రతువు ఫలించేందుకే స్వామి ఈ అవతరాన్ని ధరించాడు. ఈ అవతారానికి విశ్వానికి ఆధారభూతుడు, సకల సృష్టికర్త అనే అర్థాలూ ఉన్నాయి. సృష్టికి ముందు శ్రీ మహావిష్ణువు విధాతకు ఆదికూర్మ రూపంలోనే దర్శనమిచ్చాడని పురాణవాక్కు. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశినాడు శ్రీకూర్ముడు ఆవిర్భవించాడు. అష్టాదశ పురాణాల్లో ఒకటైన కూర్మ పురాణాన్ని శ్రీమహావిష్ణువు పృష్ఠ (వీపు)భాగంగా చెబుతారు. ఈ అవతారం గురించి వింటే సకల పాపాలు హరిస్తాయని (కూర్మావతారం చ సంశ్రుతం పాపనాశనమ్) అని అగ్నిపురాణం వివరిస్తోంది.**

దుర్వాస ముని శాపకారణంగా ఇంద్రుని సర్వసంపదలు, నిజప్రతాపాలు మటుమాయ మయ్యాయి. ఫలితంగా దనుజుల చేతిలో ఓటమి పాలు కాసాగారు. తమకు విజయసిద్ధి, మృత్యుభయ నివారణ కోసం దేవతలు శ్రీహరిని శరణు వేడారు. అమృతపానంతో పరిస్థితి చక్కబడుతుందని, అందుకు క్షీరసాగరాన్ని మథించాలని హితవు చెప్పాడు దేవ దేవుడు. మందరగిరిని కవ్వంగా, వాసుకుని తాడుగా అమర్చుకున్నారు దేవతలు. శ్రీహరి సలహాపై పాలకడలిని చిలికే ప్రక్రియకు దేవతలు,దానవులు సహకారాన్నీ తీసుకున్నారు. అయితే సాగర మథన సందర్భంలో మందర (కవ్వం)అడుగున ఏ ఆధారం లేకపోవడంలో అది నీట మునిగిది. అవసరమైనప్పుడు తనను తాను సృష్టించుకుంటాననే వాక్కును అనుసరించి శ్రీహరి సుందర కూర్మరూపుడుగా అవతరించి మందరాన్ని వీపున మోసి మథన ప్రక్రియను పరిపూర్ణం చేశాడు.'జలధి గడవ సేయ శైలంబు గవ్వంబు.. సిరియు, సుధయు బడయు శ్రీవల్లభుడు దక్క నొరుడు శక్తిమంతుడొకడు గలడె? (సముద్రాన్ని కడవగా, పర్వతాన్ని కవ్వంగా చేసి చిలకడానికి, లక్ష్మిని, అమృతాన్ని సంపాదించడానికి శ్రీహరియే శక్తిమంతుడు) అన్నారు పోతన కవీంద్రుడు. శ్రీహరి మళ్లీ మోహిని రూపంలో వచ్చి అమృతాన్ని దేవతలకు పంచి, వారిని బలోపేతులను చేశాడు. దానవ వినాశనానికి కారకుడయ్యాడు.



డా॥ అరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

సూక్ష్మంగా పరిశీలిస్తే, పాలసంద్ర మథన ఘట్టంలో ఆధ్యాత్మిక, వేదాంత అంశాలు అవగత మవుతాయి. 'ప్రతివారిలోని మంచిచెడులు దేవ దానవులు. బుద్ధి అనే మందర పర్వతాన్ని కవ్వంగా, అహం అనే వాసుకుని తాడుగా చేసుకుని మనసు అనే సాగరాన్ని చిలికితే జ్ఞానామృతం వెలువడుతుంది' అని కైవల్యోపనిషత్ పేర్కొంటోంది. వేదాంత సాగర మథనంతో మోక్షమనే అమృతం సిద్ధిస్తుందని శంకరభగవత్పాదులు వ్యాఖ్యానించారు. కూర్మం సర్వాధిష్ఠాన భగవత్ స్వరూపంగా, స్థితప్రజ్ఞతకు, దృఢచిత్తానికి సంకేతంగా, కాలానికి ప్రతీకగా చెబుతారు పండితులు. కూర్మం (తాబేలు) సంకల్ప రహితంగా ఉన్నప్పుడు నీటిలో స్తంభించి ఉంటుంది. అది తన అవయవాలను లోనికి ముడుచు కొని స్థిరంగా ఉన్నట్లే, మానవులు, లౌకిక విషయాల నుంచి సర్వేంద్రియాలను మరల్చినప్పుడు, జీవనయానంలో మందరమంతటి భారాన్ని కూడా సులువుగా భరించగలడనే సందేశాన్ని ఇస్తోంది. పట్టుదలతో ప్రయత్నిస్తే, తప్పక ఫలితం సిద్ధిస్తుందనేందుకు క్షీర సాగర మథనం ఘట్టం ఒక నిదర్శనంగా చెబుతారు. ఈ విషయంలో తొలుత దేవతలు సందేహించారట. ప్రయత్నమంటూ మొదలు పెడితే, అవసరమైతే దైవం సహకరిస్తుందనేందుకు కూర్మనాథుడు ఆవిర్భావమే ఉదాహరణ.

కూర్మం వెన్నులో మేష, వృషభ రాశులు, తలలో మిథున, కర్కాటకాలు, శరీరం ఆగ్నేయంలో సింహరాశి, దక్షిణ ఉదర భాగంలో కన్య, తుల రాశు లు, ఎడమవైపు కుంభరాశి నైరుతిలో వృశ్చికం, తోకపై ధనుస్సు, వాయవ్యంలో మకర, ఈశాన్యంలో మీన రాశి ఆక్రమించి ఉంటాయని చెబుతారు.

ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి నదుల మధ్య కూర్మనాథుడు వెలశాడు. ఈ ఆదికూర్మ క్షేత్రం నెలవైన శాలిహుండం కొండను 'కూర్మాద్రి' అనీ వ్యవహరిస్తారు. పద్మ, బ్రహ్మ పురాణా లలో దీని గురించి విపులంగా వర్ణిత మైంది. ఈ క్షేత్రం వైష్ణవ, శైవ సంప్రదాయాల సమ్మేళనం. ఇది వైష్ణవ ఆలయమైనా దాని చుట్టూ ఐదు శివాలయాలు (సుందరేశ్వర, కర్పూరేశ్వర, కోటేశ్వర, హాటకేశ్వర, పాతాళసిద్దేశ్వర) ఉన్నందున ఈ ప్రదేశాన్ని పంచ లింగాత్మక క్షేత్రమనీ వ్యవహరిస్తారు. ఇక్కడి పుష్కరి ణిని చక్రతీర్థం, కూర్మగుండం, శ్వేతగుండం అంటారు. అందులో అవతరించిన మహాలక్ష్మి 'శ్రీకూర్మనాయిక'గా పూజలందుకుంటున్నారు. ఈ పుష్కరిణిని 'మోక్ష స్థానం'గా వ్యవహరిస్తారు. నదీతీరాలలో మాదిరిగా ఈ పుష్కరిణిలో అస్థి నిమజ్జనం చేస్తారు. అవి సాలగ్రామాలవుతాయని ప్రతీతి. ఈ కోనేరులో మాఘ శుక్ల చవితి నాడు గంగాగమన యాత్ర జరుగుతుంది. కూర్మనాథుడు శనీశ్వరునికి అధిదేవత కనుక ఈ ఆలయం దర్శనంతో శని దోష నివారణ అవుతుందని చెబుతారు. త్రేత, ద్వాపరయుగాలలో లవకుశులు, బలరాముడు, ఈ యుగంలో శంకరభగవత్పాదులు, భగవద్రామానుజులు, చైతన్య మహాప్రభువు సహా ఎందరో మహనీయులు ఈ క్షేత్రాన్ని సందర్శించారని పురాణేతిహాసాలు పేర్కొంటున్నాయి.

ఆదిశంకరులు తమ ఆరాధనలో నుంచి ప్రసాదించిన సుదర్శన సాలగ్రామమూర్తిని మూల వరుల వాల భాగంలో నేటికీ దర్శించుకోవచ్చని శ్రీభాష్యం వారు తెలిపారు. అసోంలోని గువాహిటి లోనూ కూర్మనాథ ఆలయం ఉంది.

**'బ్రహ్మాండకోటి పరిపూర్ణ మహోదరాయ**
**క్షీరాబ్ధి నిర్మథన మందర ధారకాయ**
**విశ్వాత్మనే సకల లోకసముద్ధరాయ**
**కూర్మావతార సతతం భజతే నమోస్తు'** ★

## కథ

ఎప్పుడూ లేని విధంగా ఆరోజు ఎందుకో వాతావరణంలో ఏదో తెలియని మార్పులు కనిపిస్తున్నాయి. ఊరు అంతా నిశ్శబ్దంగా వుంది. దూరంలో కుక్కలు వింతగా రాగాలు తీస్తున్నాయి. అప్పటికి ఆరుబయట ఉండడంతో, ఏదో తెలియని భయంతో పక్కనున్న దుప్పటి ముఖం పైకి లాగి పడుకున్నాను. నిద్ర రాను అని మొరాయిస్తుంది... ఇంతలో ఎవరో వెళ్తున్నట్లు అనిపించింది. గాలికి వైర్లు కదిలి వీధి దీపాలు వెలుగుతూ ఆరుతున్నాయి. ఒక్కసారిగా లేచి, 'ఎవరది' అని అరిచాను. ఏ అలికిడి లేదు.. దొంగ ఎవడైనా వచ్చాడా అనుకోని, పక్కనే ఉన్న దుడ్డు తీసుకొని బయలుదేరాను. రెండు అడుగులు వేసేసరికి ఎవరో వ్యక్తి అటు వైపు వెళ్తున్నట్టు కనిపించింది. మెల్లగా శబ్దం చేయకుండా అతన్ని అనుసరించాను.. అలా ఊరి పొలిమేరల్లోకి వెళ్లేసరికి అతను ఒక్కసారిగా ఆగాడు.

అప్పటివరకు ధైర్యంతో ఉన్న నా గుండె ఒక్కసారిగా వేగం పెరిగింది. నన్ను చూసాడా?.. ఏదో పెద్ద వీరుడిలావచ్చేసాను. ఏమి చేస్తాడో ఏమిటో అని కంగారు పెరిగింది. వాడు వెనక్కి తిరగకుండానే ఆ పక్కనే వున్న పొదల్లో దాక్కున్నాను.. హమ్మయ్య, వాడు వెళ్లిపోయిన తర్వాత మెల్లగా వెళ్లిపోవాలి అనుకున్నాను. కానీ ఇంతలో నేనున్న స్థలం కంపించడం మొదలు అయ్యింది. కంగారు పెరిగింది.. భూకంపం ఏమైనా వచ్చిందా అని అనుకుంటున్నాను. ఒక్కసారిగా చుట్టూ వెలుతురు, చూడలేక కళ్లకు చెయ్యి అడ్డుపెట్టుకున్నాను. మళ్లీ కొంత సమయానికి కళ్లు తెరిచే సరికి చుట్టూ లైట్లతో వెలుగుతున్న ఏవో పరికరాలు ఉన్నాయి. అదంతా నాకేమీ అర్థం కావడం లేదు. నేను ఎక్కడున్నానో తెలియడం లేదు.

ఇంతలో "నేనెవరో కనిపెడదామని వచ్చావా?" అని వినిపించింది...



ఠక్కున గుర్తుకు వచ్చింది. ఇందాక నేను అనుసరించిన వ్యక్తి అయివుంటాడు, నేను అనుసరిస్తున్నాను అని తెలిసి నన్ను ఈ విధంగా ఎత్తుకు పోతుంటాడు అని అనుకుంటూ.."నన్ను వదిలేయు... నేను మా ఇంటికి వెళ్లిపోతాను." అని భయంతో అరిచాను.

"నువ్వు నా వెనుక వచ్చాను అని అనుకుంటున్నావు, కానీ నేనే నిన్ను ఇక్కడకు వచ్చేలా చేశాను." అని అతను అనడంతో, ఒక్కసారిగా కంగారు పడ్డాను.

"నాకు నువ్వు మాట్లాడలేవు అని తెలుసు, కానీ నీ మనసులో ఏమి అనుకున్నా నాకు అర్థం

అవుతుంది.”అని ఆ వ్యక్తి అన్నాడు. ఆశ్చర్యం వేసింది.. “ఎందుకు నేనేమి అన్యాయం చేసాను... నన్ను విడిచి పెట్టు. అసలు నువ్వెవరు?” అని అన్నాను.

“నాది ఈ లోకం కాదు వేరే లోకం.” అని సమాధానం ఇచ్చాడు అతను.

ఈ మధ్యలో ఏవో వేరే గ్రహం ప్రాణులు భూమి మీద తిరుగుతున్నాయి అని మొన్న టీవీలో చూపించాడు. ఇప్పుడు నాతో మాట్లాడుతుంది అదేనా అని నాలో కంగారు పెరిగింది.

“కంగారు పడాల్సిన అవసరం లేదు. నువ్వేమి భయపడకు నేనేమి చెయ్యను. నిన్ను కొన్ని ప్రశ్నలు అడుగుతాను సమాధానం చెప్తావా?” అని అడిగాడు అతను.

కాసేపు ఆగి.. “సరే చెప్తాను.. కానీ నన్ను మళ్లీ మా ఇంటి దగ్గర దింపేయాలి” అని నేను షరతు పెట్టాను. సరే అని ఒప్పుకున్నాడు.. ప్రశ్నలు అడగడం ప్రారంభించాడు, “నువ్వు ఇంతవరకు ఒక మొక్కైనా నాటావా?”అని అడిగాడు అతను.

“అబ్బే లేదు.. అయినా మొక్కలు నాటాల్సిన అవసరం ఏమిటి. మా పెరట్లో బోలెడు మొక్కలు

నా ఆకలి మొత్తం తీరిపోయింది. ఆశ్చర్యంగా ఉంది... అనుకున్నాను.

“ఇంత ఆకలి నీకు వేసింది కదా. మరి భూమి మీద ఆహార కొరత ఉంది కదా, దాని గురించి ఎప్పుడైనా ఆలోచించావా?. ఆహారం కల్తీ కాకుండా ఏమైనా జాగ్రత్తలు తీసుకున్నావా?’ అని అడిగాడు అతను.

“నేను మార్కెట్లో బియ్యం బస్తా కొంటాను, అన్నీ మార్కెట్లోనే ఖరీదు చేస్తాను.”అని అర్థం లేని సమాధానం ఏదో ఇచ్చాను. ఇంతకు మునుపటి కంటే

# ఆఖరి మజిలీ

## మళ్ల కారుణ్యకుమార్



ఉన్నాయి.” అని సమాధానం ఇచ్చాను. నా సమాధానానికి ఒక్కసారిగా నవ్వి “మరి పేరుకు పోతున్న ఎలక్ట్రిక్ చెత్త గురించి ఎప్పుడైనా ఆలోచించావా?..” అని మరో ప్రశ్న సంధించాడు అతను.

“ఎలక్ట్రిక్ చెత్త!.. దాని గురించి నేనెందుకు ఆలోచించాలి.”

అని అన్నాను.

“మరి నీటి సంరక్షణ గురించి ఎప్పుడైనా ఆలోచించావా?.”

“ఏమి అవసరం ఉంది! ఇబ్బంది అవుతుంది అని బోరు వేయించుకున్నాను. నీటికి ఏమి సమస్య లేదు.” ఒక్కసారిగా నవ్వాడు అతను...

“మరి పర్యావరణం పరిరక్షణ కోసం తోటి వారితో చర్చించావా?..” అని మరో ప్రశ్న సంధించాడు..

“పర్యావరణం గురించా?..” అని సందిగ్ధంలో పడి మౌనంగా ఉండి పోయాను.

ఎందుకు ఈ ప్రశ్నలు అడుగుతున్నాడో, ఎందుకు నవ్వుతున్నాడో నాకు అర్థం కావడం లేదు.

ఇంతలో ఎప్పుడూ లేనంతగా ఆకలి మొదలైంది!. భరించలేక “మహాప్రభో ఆకలిగా ఉంది. ఏదైనా తినడానికి పెట్టండి.” అని అడిగాను. బదులుగా ఏదో నీటి చుక్క తేలుతూ నా ముందుకు వచ్చింది..

“ఆ నీటి చుక్కను స్వీకరించు.” అని అతను చెప్పాడు. ఒక్కసారిగా నవ్వాను.. “ఈ నీటి చుక్క నాకేమి సరిపోతుంది.” అని అన్నాను. ఒకసారి దాన్ని సేవించు అప్పుడు నీకే తెలుస్తుంది అని అన్నాడు. అతను చెప్పినట్టుగానే దాన్ని సేవించాను. ఒక్కసారిగా ఇంకా గట్టిగా నవ్వాడు అతను.

“సరే నిన్ను భూమి మీద విడిచి పెడతాను” అని అన్నాడు అతను. “హమ్మయ్య, మీకు రుణపడి వుంటాను. ఆ పని వేగంగా చేయండి .”అని అన్నాను.

చివరి కోరికగా అతన్ని ఒకసారి చూడాలి అనుకున్నాను. నా అంతరంగాన్ని గ్రహించిన అతను ఒక్కసారిగా నా ముందుకు వచ్చాడు.

అతన్ని చూసిన నేను ఆశ్చర్యపోయాను!.. ఒక రాజులా అతను ఉన్నాడు.. టీవీలో చూపించినట్టు లోతైన కళ్లు, వింతైనచేతులు, తెల్లటి పొగలాంటి ఆకారం లా ఏమి లేదు, అతనిలో ఆకర్షణ కలిగించే తేజస్సు కనిపిస్తుంది. ఏదో అడగబోయాను...నా మాట వినకుండా.. “నీకు అవసరం వచ్చినప్పుడు నన్ను పిలువు. ఇప్పుడు నువ్వు వెళ్లే సమయం ఆసన్నమైంది. నువ్వు ఇక్కడకు వచ్చి చాలా సంవత్సరాలు గడిచాయి.” అని చెప్పాడు.

“అదేంటి నేను ఇప్పుడే వచ్చాను కదా?.”అని సందిగ్ధంతో అడిగాను.

“త్వరలోనే నీకు అర్థం అవుతుంది.”అని చెప్పాడు

“మీరు ఎవరు?...” అని కుతూహలంతో అడిగాను.

“నీకే అర్థం అవుతుంది.” అని చిరునవ్వుతో అన్నాడు.

ఒక్కసారిగా మొత్తం చీకటిగా అయిపోయింది. కొన్ని క్షణాల తర్వాత నేనొక ప్రదేశంలోకి వచ్చాను..

హమ్మయ్య నేను మళ్లీ భూమి మీదకు వచ్చేసాను అని సంబర పడ్డాను.

కానీ చుట్టూ నిర్మానుష్యంగా కనిపిస్తుంది.

“కొంపతీసి నేను ఎడారి ప్రాంతంలో వచ్చి పడలేదు కదా?.”అని ముందుకు చూసాను..

ఆశ్చర్యం నేల అంతా బీటలు పడివుంది... ముందుకు కదిలాను ఎముకలు దర్శనం ఇచ్చాయి. చూస్తుంటే అన్ని జీవుల కళేబరాలు దర్శనం ఇస్తున్నాయి. ఇదేమిటి భూమి మీద ఏదైనా విపత్తు సంభవించిందా అని అనుకుంటూ ఉండగా, ఒక్కసారిగా శరీరం అంతా మంట పుట్టడం ప్రారంభ మైంది. చూసే సరికి శరీరం ఎర్రగా మారిపోయింది. ఒక్కడుగు ముందుకు వేసాను. ఒక్కసారిగా భూమి కంపించింది.. కింద పడిపోయాను. క్షణాల్లో పగుళ్ల పెద్దవి అయి ఎదురుగా వున్న కళేబరాలు అన్నీ లోపలికి వెళ్లిపోయాయి. నేను ఉన్న జాగా మాత్రం అలానే ఉంది.. అప్పుడు అర్థం అయ్యింది అతను చెప్పిన మాటలకు అర్థం... అవును నేను ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ భూమి మీదకు వచ్చాను.. ఏ సంవత్సరంలో ఉన్నానో తెలియదు. తెలుసుకుందాము అంటే ఏదీ మిగల లేదు.

ఆశ్చర్యం నేల అంతా బీటలు పడివుంది... ముందుకు కదిలాను ఎముకలు దర్శనం ఇచ్చాయి. చూస్తుంటే అన్ని జీవుల కళేబరాలు దర్శనం ఇస్తున్నాయి. ఇదేమిటి భూమి మీద ఏదైనా విపత్తు సంభవించిందా అని అనుకుంటూ ఉండగా, ఒక్కసారిగా శరీరం అంతా మంట పుట్టడం ప్రారంభ మైంది. చూసే సరికి శరీరం ఎర్రగా మారిపోయింది. ఒక్కడుగు ముందుకు వేసాను. ఒక్కసారిగా భూమి కంపించింది.. కింద పడిపోయాను.



నేను ఉన్న కాలంలో భూమి అంతా పచ్చదనంతో కళకళలాడుతూ ఉండేది.. ఇదంతా అప్పుడు పర్యావరణ శాస్త్రవేత్తలు, హితులు చెప్పిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఏర్పడిన పరిస్థితులు, అప్పుడే మేల్కొని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా!.. అనుకుంటూ ముందుకు నడిచాను. కొంత దూరం వెళ్లేసరికి ముక్కలు ముక్కలుగా పడి ఉన్న భవనాలు తాలూక శిథిలాలు కనిపించాయి. ఎన్నో ఎలక్ట్రిక్ వ్యర్థాలు తివాచీ పరిచినట్టుగా దర్శనం ఇచ్చాయి. మళ్లీ భూకంపం రావడం మొదలు అయ్యింది. ఒక్కసారిగా అన్ని శిథిలాలు లోపలికి వెళ్లిపోయాయి.... చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఏమిటి అనే సామెత గుర్తుకు తెచ్చుకుంటూ ముందు వెళ్తున్నాను..

ఇంతలో ఒక్కసారిగా చిన్న రాళ్ల వాన కురిసింది!. చల్లటి వర్షం కురవాల్సిన ఈ భూమి మీద రాళ్లవాన కురవడమా ఏమిటి ఈ విపరీతం అని పరుగు తీసాను.. రాళ్లు తగలడం వల్ల అక్కడక్కడ గాయాలు అయ్యాయి. కానీ నడవగలుగుతున్నాను. ఒక్కసారిగా ఆ రాళ్ల వాన ఆగిపోయింది.. ఎక్కడ నుండి ఈ రాళ్లు వచ్చాయి అని ఆలోచనలో పడ్డాను?. అప్పుడు అర్థం అయ్యింది.. మొత్తం వాతావరణం అంతా నాశనం అయిన కారణంగా మీసో ఆవరణం కూడా మొరాయించింది.. అవును మీసో ఆవరణం లోపలికి ఏదైనా హాని చేసే వస్తువు వస్తే అది మాడిమసై పోతుంది. ఆ విధంగా మీసో ఆవరణం మనల్ని కాపాడుతుంది నాకు నేనే పాఠం చెప్పుకుంటూ ముందుకు కదిలాను.

ఎదురుగా ఎవరో వ్యక్తులు రావడం కనిపించారు. చాలా సంతోషం వేసింది. పరుగుతీసాను. వాళ్ల దగ్గరికి వెళ్లి ఆశ్చర్యపోయాను.

ఎముకల గూడుతో నిసత్తువుతో ఉన్నారు......

‘దాహం... దాహం’ అంటూ అరుస్తూ ఒక్కొక్కరుగా పడిపోతున్నారు.. ఒక్కసారిగా భయం వేసింది. ‘ఒకప్పుడు కళగా ఉండే మనుషులు ఇలా అయిపోయారు ఏమిటి’ అని కంగారు పడ్డాను. అధిక ధార్మికత కారణంగా పోయిన ఆరోగ్యాలు అని అర్థం అయ్యింది.. వాళ్ల కోసం ఏదో ఒకటి చేయాలి అనుకున్నాను. కానీ కనుచూపు మేరలో నీటి చుక్క కూడా కనిపించడం లేదు. రెండు అడుగులు ముందుకు వేశాను.

ఇంతలో నాలో కూడా ఏదో నిస్సత్తువ కలుగుతుంది. ఒక్కసారిగా విపరీతమైన దాహం వేయడం మొదలు అయ్యింది.. అప్పుడు నాకు అర్థం అయ్యింది ఈ ప్రభావం నా మీద కూడా పడింది అని. ఒక్కసారిగా కింద పడిపోయాను. అతను చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి అవసరం అయితే తనని పిలవమని అతను చెప్పాడు కదా అని ఆనందించాను. కానీ అతని పేరేమిటో నాకు తెలియదు. అతన్ని ఏమని పిలవాలి అని అనుకుంటు న్నాను. ఇంతలోనే నా కళ్లు మెల్లగా మూతపడటం ప్రారంభం అయ్యాయి. ఎదురుగా అతను కనిపించాడు ఆనందం కలిగింది. ఏదో చెప్పాలి అని ప్రయత్నం చేస్తున్నాను..

‘‘చివరిసారిగా నీకు సహాయం చేయాలి అనుకుంటున్నాను.” అని అతను అన్నాడు.

“వీలైతే మళ్లీ సృష్టిని వెనక్కి తీసుకువెళ్లి, ఈ భూమిని మునుపటిలా సుభిక్షం చేయండి...” అని అన్నాను....

చిరునవ్వు చిందించాడు.

ఇప్పుడు బోధ పడింది అతనెవరో కాదు ప్రకృతి పురుషుడు అని, ఎప్పటికప్పుడు మనకు హెచ్చరికలు జారీ చేసేవాడు అని, కానీ మనమే పట్టించుకోలేదు అని అర్థం అయ్యింది. దానికి పర్యవసానంగా ఈ విపత్తు అని అర్థం అయ్యింది.. నాలో ప్రాణాన్ని ఎవరో లాగేస్తున్నట్టు అనిపిస్తుంది. జరిగిందంతా మళ్లీ ఒక్కసారి గుర్తుతెచ్చుకున్నాను. అంతా చీకటిగా మారిపోయింది....

**'కార్టూన్ పోటీ-2025'లో సాధారణ ప్రచురణకు ఎంపికైనది**




వచ్చేవారం కథ..



**అల**

– యమున

భారత బల్లెంవీరుడు నీరజ్ చోప్రా తన చిరకాల స్వప్నాన్ని ఎట్టకేలకు సాకారం చేసుకోగలిగాడు. డైమండ్ లీగ్ దోహా అంచె పోటీలలో 90 మీటర్ల లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా తన జాతీయరికార్డును తానే అధిగమించాడు.




# నీరజ్ 'కల' నిజమాయెగా...!

బల్లెం విసురుడులో భారత బాహుబలి సరికొత్త చరిత్ర సృష్టించాడు. 2025 సీజన్‌ను కళ్లు చెదిరే రికార్డుతో ప్రారంభించాడు. ఇప్పటికే ప్రపంచ, ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ బంగారు పతకాలు సాధించిన 27 ఏళ్ల అథ్లెట్ ఎట్టకేలకు 90 మీటర్ల లక్ష్యాన్ని చేరుకోగలిగాడు.

ఖతర్ రాజధాని దోహా వేదికగా ముగిసిన 2025 సీజన్ డైమండ్ లీగ్ తొలి అంచెపోటీలలో 90.23 మీటర్ల రికార్డుతో రజత పతకం సాధించాడు. పురుషుల జావెలిన్ త్రోలో ఇప్పటి వరకూ ఏ భారత అథ్లెట్ సాధించని ఘనతను నీరజ్ సొంతం చేసుకోగలిగాడు.

### ప్రపంచ, ఒలింపిక్స్ పతకాల తర్వాతే

గత కొద్ది సంవత్సరాలుగా నీరజ్ 90 మీటర్ల రికార్డును చేరకుండానే టోక్యో ఒలింపిక్స్, బుడాపెస్ట్ ప్రపంచ, డైమండ్ లీగ్ పోటీల్లో బంగారు పతకాలు కైవసం చేసుకొన్నాడు. 2022 స్టాక్ హోం పోటీలలో నీరజ్ సాధించిన 89.94 మీటర్ల అత్యుత్తమ కెరియర్ రికార్డుతోనే ఇంతకాలమూ నెట్టుకు వచ్చాడు. 90 మీటర్ల రికార్డు సాధించడమే తన లక్ష్యమంటూ గతంలోనే ప్రకటించినా.. 2025 సీజన్ వరకూ వేచిచూడాల్సి వచ్చింది.

డైమండ్ లీగ్ తొలి అంచెపోరులో జర్మన్ స్టార్ జూలియన్ వెబర్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న నీరజ్ తన మూడో ప్రయత్నంలో 90.23 మీటర్ల లక్ష్యం సాధించినా రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వెబర్ మాత్రం తన ఆఖరి ప్రయత్నంలో 91.06 మీటర్ల రికార్డుతో బంగారు పతకం అందుకొన్నాడు.

భారత ఒలింపిక్స్ చరిత్రలో రెండు వేర్వేరు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన రెజ్లర్ సుశీల్ కుమార్, బ్యాడ్మింటన్ క్వీన్ పీవీ సింధుల సరసన బల్లెం వీరుడు నిలువగలిగాడు. 2028 ఒలింపిక్స్‌లో సైతం భారత్‌కు బంగారు పతకం అందించాలన్న పట్టుదలతో నీరజ్ సన్నాహాలు ప్రారంభించాడు.

### 2016 నుంచి 2025 వరకూ

2016లో దక్షిణాసియా క్రీడల పోటీల్లో బంగారు పతకంతో బోణీ కొట్టిన నీరజ్ చోప్రా ఆ తర్వాత మరి వెనుదిరిగి చూసింది లేదు. 2017లో ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ స్వర్ణపతకాన్ని, 2018లో కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణం, 2020లో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణం, 2022లో ప్రపంచ పోటీల్లో రజతం, డైమండ్ లీగ్‌లో బంగారు పతకం సాధించిన అతడు..2023 ప్రపంచ మీట్‌లో సైతం స్వర్ణ పతకాన్ని అందుకో గలిగాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం, బుడాపెస్ట్ ప్రపంచ పోటీల్లో స్వర్ణం చోప్రాకు చిక్కాయి. అతిచిన్న వయసులోనే జావలిన్ త్రోలో ఉన్న అంతర్జాతీయ టైటిల్స్, బంగారు పతకాలు అన్నీ సాధించిన నీరజ్ 90 మీటర్ల లక్ష్యాన్ని సైతం చేరుకోవడం ద్వారా బల్లెంవీరుడిగా తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకొన్నాడు.

### అరడజనుకు పైగా అరుదైన రికార్డులు

ప్రపంచ స్థాయిలో భారత్‌కు కచ్చితంగా ఏదో ఒక పతకం సాధించే సత్తా ఉన్న ఏకైక అథ్లెట్‌గా గుర్తింపు పొందిన నీరజ్ ఇప్పటికే అరడజనుకు పైగా అరుదైన రికార్డులు నెలకొల్పాడు.

ఒలింపిక్స్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు స్వర్ణపతకం అందించిన రెండో అథ్లెట్‌గా రికార్డుల్లో చేరాడు. 2018లో గోల్డ్ కోస్ట్ వేదికగా ముగిసిన కామన్వెల్త్ గేమ్స్ జావలిన్ త్రో విభాగంలో స్వర్ణ పతకం సాధించడం ద్వారా ఈ ఘనత సాధించిన భారత తొలి అథ్లెట్‌గా రికార్డులకు ఎక్కాడు.

అంతేకాదు 2022 ఆసియా క్రీడల్లో 88.88 మీటర్ల రికార్డుతో బంగారు పతకం సాధించిన భారత తొలి అథ్లెట్‌గా నిలిచాడు. 2023లో బుడాపెస్ట్ వేదికగా జరిగిన ప్రపంచ ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలలో స్వర్ణపతకం సాధించాడు. 2022 డైమండ్ లీగ్ టైటిల్‌తో పాటు 2017 ఆసియా చాంపియన్ షిప్ బంగారు పతకం సైతం సాధించిన నీరజ్‌ను పలు రకాల అవార్డులు సైతం వరించాయి. అతడు ఓవైపు పతకాల మోత మోగిస్తూనే మరోవైపు అవార్డులు, రివార్డుల సునామీ సృష్టించాడు. 2018లో అర్జున అవార్డు, 2021లో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న పురస్కారం, 2022లో పద్మశ్రీ అవార్డుతో పాటు భారత సైనికదళాలు ప్రదానం చేసే విశిష్టసేవా పతకం(2020), పరమ విశిష్ట సేవాపతకం(2022) సాధించాడు.

### బల్లెం వీరుడికి ప్రధాని ప్రశంసలు

నీరజ్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలతో ముంచెత్తారు. సంవత్సరాల తరబడి దేశానికి పతకాలు, రికార్డులు అందిస్తున్న చోప్రా 90 మీటర్ల లక్ష్యాన్ని అధిగమించడం దేశానికే గర్వకారణమని, అతడు సాధించిన ఈ రికార్డును చూసి దేశంలోని కోట్లాదిమంది యువత ప్రేరణ పొందాలని ప్రధాని తమ అభినందన సందేశంలో కోరారు.

27వ పుట్టినరోజు నాటికే ప్రపంచ మేటి ఘనతలన్నీ సాధించిన నీరజ్ వచ్చే ప్రపంచ, ఒలింపిక్స్ పోటీలలో సైతం బంగారు పతకాలు సాధించడం ద్వారా దేశానికే గర్వకారణంగా నిలిచి పోతాడనడంలో ఏమాత్రం సందేహం లేదు. ★



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# మహిళా శక్తిని పెంపొందించడమే సమితి ఉద్దేశ్యం




**రాజమండ్రి :** హైందవ కుటుంబ జీవన విధానం అత్యంత ప్రశస్తమైనదని, దానిని సంరక్షించే సామర్థ్యం మహిళలకే ఉన్నదని, వారి సమర్థతను పెంపొందించి, ప్రేరణ కలిగించే కార్యాన్ని, సంకల్పిత మాతృశక్తిని పెంపొందించడమే రాష్ట్ర సేవికా సమితి ఉద్దేశ్యమని ప్రముఖ సంచాలిక శాంతకుమారి అన్నారు. మే 18న జరిగిన రాష్ట్ర సేవికా సమితి ప్రవేశ్ – ప్రబోధ్ శిక్షావర్గ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.

శాంతకుమారి ప్రసంగిస్తూ నేడు భారతీయ స్త్రీలు శారీరక ప్రశిక్షణతో స్వీయ సంరక్షణే గాక స్వరాష్ట్రం, స్వధర్మం, స్వసంస్కృతి, స్వచింతనలను సంరక్షించేందుకు అవసరమైన బౌద్ధిక ప్రశిక్షణను రాష్ట్ర సేవికా సమితి అందిస్తుందని అన్నారు. మహిళ సహజంగానే శక్తి సమన్వితురాలు ఆమెకు సంస్కారాలు అందిస్తే యావత్ సమాజాన్ని సంస్కారవంతమైనదిగా రూపొందించగలదు. వందనీయ మౌసీజీ ఆ ఉద్దేశ్యంతోనే సంఘటనా కార్యాన్ని చేపట్టారు.

నేడు యువతులు దేశభక్తిని చాటుకునే ప్రయత్నం చేయాలని, మొన్నటి యుద్ధంలో శతృదేశానికి ముచ్చెమటలు పట్టించిన వీరాంగనలు సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్‌లను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్ ను దెబ్బతీయాలనే కుతంత్రాలు చేస్తున్న దుష్టశక్తులు ఇంటా బయటా ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని దేశ భవిష్యత్తును సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డా.బిందు శ్రీదేవి మహిళల వికాసానికి సమితి చేస్తున్న కృషిని అభినందించారు.

రాష్ట్ర సేవికాసమితి, ఆంధ్రప్రదేశ్‌లో పదిహేను రోజుల ప్రవేశ్–ప్రబోధ్ శిక్షావర్గ తూర్పుగోదావరి జిల్లా, దివాన్ చెరువుగ్రామంలో శ్రీప్రకాష్ విద్యానికేతన్ స్కూల్‌లో మే 3 తేదీ ప్రారంభమై 18వ తేది సార్వజనికోత్సవంతో ముగిసింది. రాష్ట్రంలోని 33 ప్రదేశాలనుంచి 88మంది శిక్షార్థులు ఈ వర్గలో శిక్షణ పొందారు. మే 16న శిక్షణ పొందిన శిక్షార్థులతో జరిగిన పథసంచలనం రాజమండ్రి నగర వాసులు పూలవర్షం కురిపించి, ప్రశంసించారు.



వర్గ సర్వాధికారిగా శ్రీదేవి, వర్గ కార్యవాహికగా కమల వ్యవహరించారు.

ఈ ముగింపు కార్యక్రమంలో ప్రాంత సహ కార్యవాహిక ఉజ్వల తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం అవగాహన సదస్సు




**నెల్లూరు :** మే 18న నెల్లూరులో జరిగిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ప్రముఖ జర్నలిస్టు రాకాసుధాకర్. ఈ సదస్సులో ప్రాంత సంయోజక్ డా.అశోక్‌రావు, విభాగ్ సంయోజక్ డా.ఏ.బి.రవికుమార్ పాల్గొన్నారు.



# తప్పుడు కథనాలతో ప్రమాదం

## జాగృతి ఆత్మీయ సమ్మేళనంలో కాచం రమేష్



**కరీంనగర్** :1948లో ప్రారంభమై 77 ఏళ్లుగా వెలువడుతున్న ఏకైక జాతీయవాద తెలుగు వారపత్రిక జాగృతి అని ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ తెలిపారు. సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మే 21న కరీం నగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన జాగృతి పాఠకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు.

తెలుగు పత్రికల చరిత్ర నిస్సందేహంగా ఘనమైనదని, ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమంలో పత్రికలు ప్రముఖపాత్రను పోషించాయని రమేశ్ అన్నారు. ఆ రోజుల్లో ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రభ లాంటి ఎన్నో పత్రికలుండేవని, ఆ తర్వాత ఈనాడు, ఆంధ్రజ్యోతిలాంటి పత్రికలు వచ్చాయన్నారు. నేడు మీడియా రంగం ఎంతో విస్తరించింది. డిజిటల్, సోషల్ మీడియాతో వేగంగా సమాచార వ్యాప్తి జరిగే పరిస్థితులు వచ్చాయి. నేడు వాదాల పేరుతో వాస్తవాలు మరుగున పడుతున్నాయన్నారు. భారతీయత మీద వక్ర భాష్యాల విషపుజల్లులు కురుస్తున్నాయన్నారు. ఏ పత్రికకైనా సదా శయంతోనే ప్రారంభమవుతుందని, అర్థవంతమైన పేరు, ఆదర్శ నీయమైన ప్రయాణం రెండు కన్నులుగా సాగిన పత్రికల జాడ చరిత్రలో ఒకింత తక్కువేనన్నారు. ధర్మరక్షణకోసం ఈ మట్టి పరిమళంతో వేలు వడుతూ, ఎన్నో ఆటుపోట్లనెదుర్కొన్న ఏకైక పత్రిక జాగృతి. ముఖ్యంగా జాగృతి జాతీయ భావాలను వ్యాప్తం చేస్తోందని, సమాజాన్ని జాగృతం చేసే ఎన్నో వ్యాసాలను ప్రచురించిందని రమేశ్ తెలిపారు. గడిచిన ఏడున్నర దశాబ్దాలుగా జాగృతి స్వరాజ్యసమరయోధుల ఆశయాన్ని ఆవిష్కరించ డానికే శ్రమిస్తుందన్నారు. ఇలాంటి పత్రికను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రచార ప్రముఖ్ కట్టా రాజగోపాల్, కరినగర్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి, కరినగర్ జిల్లాసంఘచాలక్ దురిశెట్టి నిరంజనాచారి, జిల్లా సహ సంఘచాలక్ ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ, విభాగ్,జిల్లా,నగర ప్రచారప్రముఖులు తడిగొప్పుల శంకరయ్య, గీకూరుశ్రీనివాస్, కట్టా వేణు, జిల్లా ప్రచారటోలిసభ్యులు పైడిపల్లి శ్రీనివాస్ తదితరులతోపాటు 400మంది పాఠకులు పాల్గొన్నారు.

# శక్తిమంతమైన సమాజంతోనే భారత్ వైభవం



**భాగ్యనగర్** : ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా చాలా సంవత్సరాలుగా ఆర్‌ఎస్‌ఎస్ సమాజంకోసం పని చేస్తోందని, మన మూలాలను,సంస్కృతిని మరింత బలోపేతం చేసుకోవడం ద్వారానే వచ్చే తరానికి మన వారసత్వ సంపదను అందించిన వారమవుతామని రామచంద్ర మిషన్ కన్హాశాంతివనం మేనేజర్ కెప్టెన్ వినీత్ సింగ్ రామావత్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వికాస వర్గ-1 (సామాన్య) సార్వజనికోత్సవం మే 23న అన్నోజిగూడ విద్యావిహార్‌లో జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినీత్‌సింగ్ రామావత్ మాట్లాడుతూ మన భారతీయ మూలాలు సుదృఢంగాఉంటే జాతి అఖండంగా ఉంటుందని వక్కాణించారు.

సాంస్కృతిక పునరుత్థానం కోసం, ఈ దేశనిర్మాణంలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్‌ను డాక్టర్‌జీ స్థాపించారని ముఖ్యవక్తగా పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ అన్నారు. సమాజ సంఘటన కోసం శక్తి నిర్మాణం అవసరమన్నారు. వందేళ్లుగా జరుగుతున్న వ్యక్తి నిర్మాణం ఫలితాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. వివేకానంద ఆశించినట్లు ఈ దేశంలో ఓ గొప్ప సంఘటనను నిర్మాణం చేశామని వివరించారు. ఏ సిద్ధాంతమైనా ఓ కోణంలో మాత్రమే పని చేస్తుందని, కానీ సంఘం మాత్రం అన్ని కోణాలనూ స్పృశిస్తుందని చంద్రశేఖర్ తెలిపారు. మే 4 నుంచి 23 వరకు జరిగిన ఈ వర్గలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి 197 మంది శిక్షార్థులు శిక్షణ పొందారు.



# బాల జాగృతి

## భక్తాగ్రేసరులు — భక్త కవయిత్రి మీరా



మీరా భక్తకవయిత్రి, మధురగాయని. మధురభక్తికి ప్రతీక. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ మేడతి మారాథౌరు వంశానికి చెందిన మీరా, బాల్యం నుంచి కృష్ణ భక్తురాలు. మేరాడ్ రాజ కుమారుడు భోజరాజుతో ఆమెకు 13వ ఏట వివాహం కాగా, మరో ఎనిమిదేళ్లకు ఆయన యుద్ధంలో మరణించాడు. అత్తింట ఎదురైన అనేక వేధింపులు, హత్యాయత్నాలను కృష్ణభక్తితో అధిగమించింది. తంబుర గానంతో భక్తిని సమన్వయ పరచి రససిద్ధి సాధించారు. ఆమె పదాలు (గీతాలు) వివిధ భాషల్లోకి అనువదితమై విశ్వవిఖ్యాతిని గడించాయి. ఆమె రచనలు ఎనిమిది గ్రంథాలుగా ముద్రితమయ్యాయి. తన భజనలతో హిందీ భాషపై, కవితారంగంపై అఖండ ప్రతిభను ముద్రించింది.

## కథ | సమయస్ఫూర్తి



రామాపురం అనే ఊళ్లో గోవిందుడు అనే పిల్లాడు ఉండేవాడు.

ఓ రోజు గోవిందుడిని వాళ్ల నాన్న పిలిచి పక్క ఊరిలో ఉండే తన స్నేహితుడి ఇంటికి వెళ్లమనీ... అతడో చిన్న పెట్టె ఇస్తాడనీ దాన్ని జాగ్రత్తగా తీసుకురావాలనీ చెప్పాడు.

దాంతో గోవిందుడు తండ్రి చెప్పిన గుర్తుల ప్రకారం పక్క ఊళ్లో ఉండే ఆ స్నేహితుడి ఇంటికి వెళ్లాడు.

ఆయన కొన్ని వస్తువులున్న పెట్టెను గోవిందుడి చేతికి ఇస్తూ... 'దార్లో దొంగలు ఉంటారు. ఇంటికి జాగ్రత్తగా తీసుకెళ్లు' అని చెప్పాడు.

ఇంటికి వచ్చే క్రమంలో గోవిందుడికి తన వెనకాల ఎవరో వస్తున్నట్లుగా అడుగుల చప్పుడు వినిపించింది.

ఎవరో దొంగ తనని వెంబడిస్తున్నాడని తెలుసుకున్నాడు. దాంతో భయపడుతూనే కాస్త వేగంగా నడవడం మొదలుపెట్టాడు.

ఆ అడుగుల చప్పుడు వేగం కూడా పెరిగేసరికి... గోవిందుడికి ఏం చేయాలో పాలుపోలేదు.

## పద్యము

**ఉత్తమ గుణములు నీచున**
**కెత్తెరగున గలుగనేర్చు? నెయ్యెడలం దా**
**నెత్తిచ్చి కరగ బోసిన**
**నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ!**

**భావం :** గొప్పవారికి మంచిగుణాలు సహజంగానే అలవడతాయి. అల్పులు ఎంత ప్రయత్నించినా ఆ గుణాలు వారికి అలవడవు. ఎట్లనగా.. ఇత్తడి గొప్పదని భావించి, విలువ ఏర్పడేలా చేయాలనే తలంపుతో దానిని కరగించి అచ్చుగా పోసినా అది బంగారం కాలేదు.

## శ్లోకము

**అవివేకిన మజ్ఞానం**
**అసజ్జనరతిం జనమ్**
**చిరం దూరతరే కృత్వా**
**పూజనీయ హి సాధవాః**

**భావం :** అవివేకులను, అజ్ఞానులను, దుర్మార్గులకు ఆనందం కలిగించే వారిని ఎల్లప్పుడూ దూరంగా ఉంచాలి. సాధు పురుషులను మాత్రమే సేవించాలి.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| థయామిన్ | రేచీకటి |
| రైబోఫ్లేవిన్ | బెరిబెరి |
| ఫైరిడాక్సిన్ | నోటిపూత |
| బయోటిన్ | రక్తహీనత |
| కెరోటిన్ | కండరాల నొప్పులు |

సమాధానాలు : థయామిన్–బెరిబెరి; రైబోఫ్లేవిన్–నోటిపూత; ఫైరిడాక్సిన్–రక్తహీనత; బయోటిన్–కండరాల నొప్పులు; కెరోటిన్–రేచీకటి.

## శాస్త్రవేత్తలు

### విలియం హార్వే (1578-1657)



విలియం హార్వే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వైద్య శాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా ఏళ్ల క్రితమే వివరించారు. ఈయన ప్రయోగాల ద్వారా రాబట్టిన ఫలితాలే నేటికీ రోగ నిర్ధారణ చేయటానికి ఉపయోగపడుతున్నాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించినది ఎవరు?
2. ప్రకాశం బ్యారేజీని ఏ నదిపై నిర్మించారు?
3. నేలపట్టు పక్షి సంరక్షణ కేంద్రం ఏ జిల్లాలో ఉంది?

సమాధానాలు : 1. భగత్ సింగ్; 2. కృష్ణా నది; 3. నెల్లూరు.



కొంతదూరం వెళ్లేసరికి గోవిందుడికి ఓ నది కనిపించింది. దాన్ని చూడగానే అతడికో ఆలోచన వచ్చింది.

వెంటనే నదికి కాస్త పక్కగా ఉన్న పొదల్లోకి తన దగ్గరున్న పెట్టెను విసిరేసి, నది ఒడ్డున నిలబడి... 'నా పెట్టె నీళ్లలో పడిపోయింది..' అంటూ గట్టిగా ఏడవడం మొదలుపెట్టాడు.

గోవిందుడి వెనకాలే వస్తున్న దొంగ ఎలాగైనా ఆ పెట్టెను తీసుకోవాలనే ఉద్దేశంతో తాను తీసిస్తానంటూ నదిలోకి దూకాడు.

అదే అదను అనుకున్న గోవిందుడు... పొదల్లోకి విసిరిన పెట్టెను తీసుకుని అక్కడి నుంచి తప్పించుకున్నాడు. ★

## మెదడుకు మేత

అడవిలో ఆంబోతు
రంకె వేస్తుంది..
ఏమిటది?

జవాబు : గొడ్డలి

## మంచిమాట

మంచివాణ్ణి పొగిడితే మరింత మంచివాడవుతాడు. అదే చెడ్డ వాణ్ణి పొగిడితే ఇంకా చెడ్డవాడిలా తయారవుతాడు



# వారఫలాలు

2-8 జూన్ 2025

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆలోచనలు కుటుంబసభ్యులు, స్నేహితులతో పంచుకుంటారు. దూరప్రాంతాల నుంచి ముఖ్య సమాచారం అందుతుంది. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. వాహనయోగం. వ్యాపారులకు ఊహించని పెట్టుబడులు. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహం. రాజకీయవేత్తలకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, పరిశోధకులకు తగినంత గుర్తింపు. 2,3 తేదీల్లో స్నేహితులతో విభేదాలు. మనశ్శాంతి లోపిస్తుంది. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

మీ మనస్సులోని భావాలను కుటుంబసభ్యులతో పంచుకుంటారు. విద్యార్థులకు అనుకూల ఫలితాలు ఉంటాయి. కోర్టు కేసుల్లో విజయం సాధిస్తారు. పుణ్య క్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు ఒత్తిడుల నుంచి విముక్తి. కళాకారులకు అవకాశాలు ఊహించని విధంగా దక్కుతాయి. 4,5 తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు అధికం. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

దీర్ఘకాలిక రుణాలు కొన్ని తీరతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు సమయానికి పూర్తి కాగలవు. దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు. ఉద్యోగులు కొన్ని మార్పులు జరిగి ఉత్సాహంగా గడుపుతారు. కళాకారుల శ్రమ ఫలిస్తుంది. క్రీడాకారులు, రచయితలకు మరింత ప్రోత్సాహం. 6,7తేదీల్లో స్వల్ప అనారోగ్యం. పరిస్థితులు అనుకూలించవు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

నిర్ణయాలలో కొన్ని మార్పులు చేసుకుంటారు. బంధువులతో విభేదాలు నెలకొంటాయి. స్థిరాస్తి ఒప్పందాలను వాయిదా వేస్తారు. గృహ నిర్మాణాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు. కొత్త కాంట్రాక్టులు చేజారవచ్చు. వ్యాపారులకు స్వల్ప లాభాలు అందుతాయి. ఉద్యోగులు విధుల్లో ఆటంకాలు ఎదుర్కొంటారు. రాజకీయవేత్తలకు చికాకులు తప్పవు. 5,6 తేదీల్లో విందువినోదాలు. కార్యజయం. హనుమాన్ చాలీసా పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పరిస్థితులు మరింత అనుకూలిస్తాయి. విద్యార్థులకు అనుకూల ఫలితాలు రావచ్చు. గృహ నిర్మాణ యత్నాలు కార్యరూపం. వ్యాపారులు పెట్టు బడులు పెంచుకుంటారు. ఉద్యోగులకు సంతోష కరమైన సమాచారం. పారిశ్రామికవేత్తలకు ఒత్తిడులు తొలగుతాయి. కళాకారులు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 7,8 తేదీల్లో వృథా ఖర్చులు. దూర ప్రయాణాలు. విష్ణుధ్యానం చేయండి. పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

నూతనోత్సాహంతో కొన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు తగినంత లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు. పారిశ్రామికవేత్తలకు ఆహ్వానాలు అందుతాయి. కళాకారులు, రచయితలకు నూతన అవకాశాలు దక్కుతాయి. 5.6 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

సమాజసేవలో పాల్గొంటారు. విద్యార్థులు, నిరుద్యోగులు మరింత ఉత్సాహంగా ముందడుగు వేస్తారు. వ్యాపారులు మరింత మెరుగైన లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు పని ఒత్తిడులు కొంత తగ్గవచ్చు. రాజకీయవేత్తలకు అన్నింటా విజయమే. కళాకారులు, క్రీడాకారులు మరిన్ని అవకాశాలు . 6,7 తేదీల్లో ఖర్చులు, ఆప్తులతో తగాదాలు. శివపంచాక్షరి పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ప్రత్యర్థులు సహాయపడడం విశేషం. నిరుద్యోగులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు పెట్టుబడులు సకాలంలో అందుతాయి. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళాకారులకు నూతనోత్సాహం. రచయితలు, పరిశోధకులకు పురస్కారాలు అందుతాయి. 5,6 తేదీల్లో మానసిక అశాంతి. శారీరక రుగ్మతలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయ, వ్యయాలు సమానస్థాయిలో కొనసాగుతాయి. స్నేహితులతో కొన్ని వ్యవహారాలు చర్చిస్తారు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు. కుటుంబ సమస్యలు తీరుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పారిశ్రామికవేత్తలకు అంచనాలు నిజంకాగలవు. కళాకారులు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 4,5 తేదీల్లో దూర ప్రయాణాలు. కాలభైరవాష్టకం పఠించండి.




సింహంభట్ల సుబ్బారావు
6300674054


**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

గృహ నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వాహనసౌఖ్యం. దూరపు బంధువుల నుంచి ఆసక్తికర సమాచారం. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. వ్యాపారులు విస్తరిస్తారు. ఉద్యోగులకు విధులు ప్రశాంతంగా సాగుతాయి. రాజకీయవేత్తలకు ప్రోత్సాహకరమైన కాలం. క్రీడాకారులు, పరిశోధకులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 2,3 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో విభేదాలు. సూర్యారాధన చేయండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. గృహ నిర్మాణాలలో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారులకు భాగస్వాములు సహకరిస్తారు. ఉద్యోగులకు పైస్థాయి వారినుంచి ప్రోత్సాహం. రచ యితలు, క్రీడాకారులు విశేష ఖ్యాతి పొందుతారు. 6,7 తేదీల్లో బంధువులతో విభేదాలు. శారీరక రుగ్మతలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు శుభవార్తలు. భూములు, వాహనాలు కొంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలలో కదలికలు. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు సమకూర్చు కుంటారు. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. క్రీడాకారులు, సాంకేతిక నిపుణులకు ప్రోత్సాహకరం. 4,5 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. శ్రీరామరక్షాస్తోత్రం పఠించండి.

# పదరసం - 516

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | ■ | 3 | 4 | | ■ | 5 | 6 |
| 7 | | ■ | 8 | | | ■ | 9 | | |
| | ■ | 10 | ■ | | ■ | 11 | | ■ | |
| 12 | 13 | | | ■ | 14 | | | 15 | ■ |
| ■ | 16 | | ■ | 17 | | | ■ | 18 | 19 |
| 20 | | ■ | 21 | | | ■ | 22 | | |
| | ■ | ■ | 23 | | ■ | 24 | | ■ | ■ |
| ■ | 25 | 26 | | ■ | 27 | ■ | | ■ | 28 |
| 29 | ■ | | ■ | 30 | | | ■ | 31 | |
| 32 | | | | ■ | | ■ | 33 | | ■ |

## ఆధారాలు

**అడ్డం**

1. అయోధ్యకు నెలవైన నది (3)
3. భర్త (3)
5. ఇది ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలట (2)
7. మజాను తిరగేస్తే ఓ ఫలం (2)
8. డొనేషన్ తెలుగులో (3)
9. దుష్యంతుడి అత్తగారు (3)
11. ఇందులో పుట్టి పుబ్బలో పోతాయట (2)
12 తెర, పరదా (4)
14. అందమైన తీగ (4)
16. లాభానికి వ్యతిరేకం (2)
17. మగశిశువు (3)
18. దీనికి తుప్పు పడుతుందా?(2)
20. పెరుగు (2)
21. కాలం కాని కాలం (3)
22. భవిష్యత్తే (3)
23. జంతువులను పట్టేందుకు వేసేది (2)
24. యంత్రం (2)
25. సేతువు....(3)
30. బదులు, సమాధానం (3)
31. పెద్ద కాదు (2)
32. ముజ్జగాలు (4)
33. సంపద, సొమ్ము (2)

**నిలువు**

1. ఒకే తెగకు చెందిన (3)
2. లక్ష్మి (2)
3. హంస (3)
4. గరళంలో కంఠం (2)
5. దయనీయ (2)
6. బురదలో పుట్టినది (3)
9. వడ్డాణం (3)
10. ఇష్టం లేకపోవడం (3)
11. రతీపతి (3)
13. సముద్రం (3)
14. స్థిరత్వం లేకపోవడం (3)
15. తృప్తి (3)
17. కాకతీయులు నిర్మించిన పెద్ద చెరువు (3)
19. ఒప్పు కాదు...కింద నుంచి (2)
20. సమీపం...దగ్గర (2)
21. హద్దు....పరిమితి (3)
22. రెండవ నక్షత్రం (3)
26. చేదు శాకం..తలకిందులైంది (3)
27. కిటికి (3)
28. వదిన భర్త (2)
29. సహవాసం (2)
31. మనసు, మది (2)

## పదరసం - 515 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వి[1] | శ్వం | ■ | మృ[2] | గ | తృ[3] | ష్ణ | ■ | సిం[4] | దూర్ |
| శ్వ | ■ | మి[5] | త్తి | ■ | ప్తి | ■ | గు[6] | హ | ■ |
| నా[7] | నా[8] | ■ | క[9] | లి | ■ | న[10] | ■ | పు[11] | ట్ట |
| ధ[12] | నా | శ్రీ | ■ | ■ | చె[13] | ల్లి | ■ | రి | ■ |
| ■ | టి | ■ | ఆ[14] | క | లి | ■ | త్యా[15] | ■ | భో[16] |
| కా[17] | కి | ■ | నం | ■ | మి | ■ | గి[18] | రి | జ |
| ళ్ల | ■ | నా[19] | దం | ■ | ■ | వ[20] | ■ | ■ | రా |
| కూ | ■ | గు | ■ | బా[21] | ■ | రా[22] | మ | రా[23] | జు |
| రి[24] | పు[25] | లు | ■ | స[26] | ల[27] | హ | ■ | కా | ■ |
| ■ | రం | ■ | ద్వా[28] | ర | క | ■ | నా[29] | సి | క |

సి ని మా



సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతి వస్తున్నాం' సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆ సినిమా ఏకంగా రూ.300 కోట్ల గ్రాస్‌ను వసులూ చేసింది. అయితే ఆ తర్వాత గడిచిన నాలుగు నెలల్లో మరే తెలుగు సినిమా ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. చిన్న సినిమాలు వారానికి సగటున నాలుగైదు విడుదల అవుతున్నప్పటికీ వాటిలోనూ మూడు నాలుగు సినిమాలే బ్రేక్ ఈవెన్‌కు వచ్చాయి. దాంతో ఎగ్జిబిటర్స్‌కు ఏం చేయాలో పాలుపోక థియేటర్లను బంద్ చేస్తామని ప్రకటించారు. అయితే. వారి ప్రకటన ఇప్పుడు చిత్రసీమలోని వివిధ విభాగాలను కలవరపెడుతోంది. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ బంద్ నిర్ణయాన్ని చాలా తీవ్రస్థాయిలో మనసులోకి తీసుకోవడం కొసమెరుపు.

# బంద్ బెదిరింపును బొంద పెట్టారు..!

గడిచిన ఐదు నెలల్లో డబ్బింగ్ సినిమాలతో కలిసి 130కి పైగా సినిమాలు విడుదలయ్యాయి. అయితే అందులో స్టార్ హీరోస్ నటించిన సినిమాలు చేతి వేళ్ల మీద లెక్కించొచ్చు. మీడియం, లో-బడ్జెట్ చిత్రాలే అత్యధికంగా విడుదల అవుతుండటంతో థియేటర్లకు జనాలు రావడం బాగా తగ్గిపోయింది. దాంతో పది, ఇరవై మందితో సినిమాను ప్రదర్శించడం భారంగా మారి, అర్థాంతరంగా సినిమాల ప్రదర్శనను ఆపేస్తున్నారు. సినిమా థియేటర్‌కు వెళ్ళి టిక్కెట్ కొన్న తర్వాత కూడా షో పడుతుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. థియేటర్‌కు వచ్చిన పది, పదిహేను మంది కోసం షో వేస్తే... కరెంట్ ఖర్చులు సైతం గిట్టుబాటు కావన్నది థియేటర్ల అధినేతలు చెబుతున్న మాట. శుక్రవారం విడుదలయ్యే చిన్న సినిమాలకు ఒక్కోసారి ప్రేక్షకుల నుంచి మార్నింగ్ షోకు కూడా సరైన స్పందనలేని కారణంగా అవి ప్రదర్శనకు నోచుకోవడంలేదు. గతంలో దీనికి ప్రధాన కారణం టిక్కెట్ రేట్లు అనేవారు. అయితే ఇప్పుడు చాలా చోట్ల సినిమా టిక్కెట్లకు తక్కువ రేటుకే విక్రయిస్తున్నారు. అయితే సింగిల్ థియేటర్లలోనూ, మల్టిప్లెక్స్ థియేటర్లలోనూ అమ్మే తినుబండారాల రేట్లపై నియంత్రణ లేకపోవడం వల్ల వాటిని చాలా అత్యధిక ధరకు అమ్ముతున్నారనే విమర్శలు బాగా ఉన్నాయి. దీనితో పాటు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా చాలా సినిమాలను కేవలం మూడు, నాలుగు వారాల వ్యవధిలో ఓటీటీలో స్ట్రీమింగ్ చేసేస్తున్నారు. ఆ రకంగా థియేట్రికల్ రిలీజ్ అనేది నిర్మాతలకు సెకండ్ ఛాయిస్‌గా మారిపోయింది. దాంతో ప్రధానంగా సింగిల్ థియేటర్ యాజమాన్యం రెంట్ మీద కాకుండా తాము పర్సెంటేజ్ సిస్టమ్‌లోనే సినిమాలను ప్రదర్శిస్తామని తెగేసి చెప్పాయి. అందుకు అంగీకరించకపోతే థియేటర్లను బంద్ చేస్తామని అల్టిమేటమ్ ఇచ్చాయి. దీంతో సినిమా రంగంలోని నిర్మాతలు, పంపిణీ దారులు సమావేశం జరిపారు కానీ పర్సంటేజ్ విధానం వల్ల తమకు పెద్దంత లాభం ఉండదని భావించి, అందుకు అంగీకరించలేదు.

అయితే ఈలోగా మంచు మనోజ్ నటించిన 'భైరవం' సినిమా, జూన్ 5న కమల్ హాసన్ 'థగ్ లైఫ్' మూవీ, 12న పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' విడుదల కావాల్సి ఉన్నాయి. ఇదే నెలలో ధనుష్, నాగార్జున 'కుబేర', మంచు మోహన్ బాబు, విష్ణు 'కన్నప్ప' సినిమాలు రావాల్సి ఉంది. ఇన్ని పెద్ద సినిమాలు ఉండగా హఠాత్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని, దీని పర్యవసనాలను గురించి చర్చించడానికి ఓ కమిటీని వేసి ఆ పైన నిర్ణయం తీసుకుంటామని మే 24న తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరి కె.ఎల్. దామోదర ప్రసాద్ తెలిపారు. మే నెలాఖరులో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్‌లో నిర్మాతలు, పంపిణీదారులు, ప్రదర్శన దారులతో ఓ కమిటీని వేసి కష్టనష్టాలపై చర్చ జరుపుతామని హామీ ఇచ్చారు. అయితే వీరి ప్రకటనకు ఓ రోజు ముందు ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఓ అడుగు ముందుకేశారు. అసలు థియేటర్ల బంద్ నిర్ణయం ఎవరు తీసుకున్నారు? వారి వెనుక ఎవరు ఉండి వీరిని ఆడిస్తున్నారనేది తెలుసుకోవాల్సిందిగా హోమ్ శాఖను కోరారు. దాంతో థియేటర్ల బంద్ వ్యవహారం సరికొత్త మలుపు తీసుకుంది.

**బూమరాంగ్ అయిన బంద్ బెదిరింపు!**

ఏపీలోని గత ప్రభుత్వం సినిమా రంగం మీద కక్షకట్టినట్టుగా ప్రవర్తించింది. సినిమా టిక్కెట్ రేట్లను దారుణంగా తగ్గించేసింది. ఇదేమిటని అడిగిన సినిమా రంగానికి చెందిన వారిని కించపరుస్తూ మాట్లాడింది. చివరకు టిక్కెట్ రేట్లను నిర్ణయించేందుకు ఓ కమిటీని వేసి, టిక్కెట్ రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. అయితే పవన్ కళ్యాణ్ 'బ్రో' సినిమా విడుదలయ్యే వరకూ ఆ జీవోను కూడా తొక్కిపెట్టింది. దాంతో తమ ప్రభుత్వం వస్తే ఇండస్ట్రీ ఫ్రెండ్లీగా ఉంటుందని కూటమి నాయకులు చెప్పారు. ఆ విధంగానే కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి సినిమా రంగానికి ఇతోధికమైన సాయం చేస్తోంది. నోరు తెరిచి ఎవరు తమ సినిమాల టిక్కెట్ రేట్లు పెంచమని కోరినా అందుకు పవన్ కళ్యాణ్ అంగీకరిస్తూ వచ్చారు. అయితే తన సినిమా విడుదలకు ముందే ఇప్పుడు బంద్ పేరుతో చికాకు పెట్టించడాన్ని పవన్ కళ్యాణ్ సహించలేకపోయినట్టుగా తెలుస్తోంది. మే 24న ఆయన కార్యాలయం నుండి సినిమా రంగానికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావిస్తూ సుదీర్ఘమైన లేఖను విడుదల చేశారు. ఏపీలో ఉన్న థియేటర్లు ఎన్ని, సింగిల్ థియేటర్లకు వస్తున్న ఆదాయం ఎంత? అందులో ఎంతమంది లీజుకు ఇచ్చారు? ఎంతమంది సొంతంగా థియేటర్లను నిర్వహిస్తున్నారు? వారు పెంచిన టిక్కెట్ రేట్లకు తగ్గట్టుగా ప్రభుత్వానికి పన్నులు కడుతున్నారా లేదా? థియేటర్లలో ప్రేక్షకులకు అందించాల్సిన సదుపాయాల మాట ఏమిటీ? అక్కడ తినుబండారాల క్వాలిటీ ఎలా ఉంది? ఇలా మొత్తం థియేటర్ల వ్యవస్థపై పవన్ దృష్టి పెట్టారు.

సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ అభిమతమని, అలానే సినిమా రంగంలో నైపుణ్యతను పెంచడానికి కృషి చేస్తామని చెబుతూనే దానిని దారిలోకి తీసుకు రావడానికి ఆయన తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించారు. పనిలో పనిగా సినిమా రంగం టేక్ ఫర్ గ్రాంటెడ్‌గా తమ మంచితనాన్ని చేతకాని తనంగా అర్థం చేసుకోవద్దనే హెచ్చరికలు చేశారు. ఇక మీద నిర్మాతలు వ్యక్తిగతంగా కాకుండా సంబంధిత సంస్థల ద్వారానే ఏ విషయాన్ని అయినా ప్రభుత్వాన్ని కోరాలని తెలిపారు. మొత్తం మీద థియేటర్ల బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ చేసిన హెచ్చరిక ఇప్పుడు బూమరాంగ్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

**అరుణ,** సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.200/-



వెల : ₹.499/-



వెల : ₹.200/-



వెల : ₹.120/-


వెల : ₹.300/-



వెల : ₹.525/-



వెల : ₹.499/-



వెల: PB ₹.549/-



వెల :₹.450/-



వెల : ₹.399/-



వెల : ₹.125/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 32

# G.PULLA REDDY ENGINEERING COLLEGE

(AUTONOMOUS)

**(SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST - HYDERABAD)**

G. Pulla Reddy Nagar, Nandyal Road, KURNOOL – 518007, Ph: 08518-270957,
Fax: 08518-270957, E-mail: principal@gprec.ac.in Website: www.gprec.ac.in

Estd: 1985




gprec
G. PULLA REDDY ENGINEERING COLLEGE (Autonomous)

**Inspiring Education for Aspiring Engineers**

**EAPCET CODE : GPRE**






## COURSES OFFERED

### B.Tech Programmes

1. Civil Engineering (CIV)
2. Computer Science & Engineeriqn (CSE)
3. CSE-Artificial Intelligence & Machine Learning (CSM)
4. Electronics & Communication Engineering (ECE)
5. Electrical and Electronics Engineering (EEE)
6. Mechanical Engineering (MEC)

### M. Tech Programmes

1. Computer Science & Engineering
2. Structural Engineering
3. VLSI & Embedded Systems
4. Automation and Robotics
5. Advanced Manufacturing Technology

**PLACEMENTS:**

GPREC is proud its Alumni, who are well placed in over 200 national and multi-national organizations in Countries like United States, Canada, U.K., Australia, Germany, France, Japan, Singapore, Malaysia, Ireland, Belgium etc., apart from India.

**SCHOLARSHIPS:**

- Complete Tuition Fee Waiver for students joining the college with less than 2000 rank in EAPCET.
- 50% Tuition Fee Waiver for students joining the college with less than 3000 rank in EAPCET.















**Late Sri G. Pulla Reddy garu**
(1920– 2007)

**HOSTEL Available for Girls/ Boys**

**ACCREDITED BY NBA OF AICTE and NAAC (Grade A) of UGC**

Founded by late Sri G. Pulla Reddy garu, the college has become one of the Premier Institutes of the state. His munificent grants have helped the college grow into an Institute of Excellence. The EAPCET ranks of the students joining our college bear ample testimony to the reputation of our college in the state.

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01